

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

బుధవారం 6-8-2025 పేజీలు: 25

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


## విశాఖలో విష సంస్కృతి!

- ఈవెంట్స్ పేరుతో పెరుగుతున్న రేవ్ పార్టీల నృత్యాలు..
- విశాఖను నాశనం చేస్తున్న ఈవెంట్ మేనేజర్లు
- పార్టీల పేరిట అసాంఘిక కార్యకలాపాలు
- అసభ్యకర నృత్యాలు
- భారీగా డ్రగ్స్,అక్రమ మద్యం వినియోగం..!
- విశాఖ బ్రాండ్ ను చెడగొడుతున్న అసాంఘిక కార్యకలాపాలు
- పార్టీలకు అడ్డుగోలుగా అనుమతులు
- పోలీసుల తీరుపై మండిపడుతున్న ప్రజలు
- అనుమతుల ఇచ్చి యువతను తప్పుదోవ పట్టిస్తున్న అధికారులు..!!



2వ పేజీలో

### కేజీహెచ్ దుస్థితిపై
## సీఎం చంద్రబాబుకు బొత్స లేఖ





**విశాఖపట్నం, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** విశాఖ కేజిహెచ్ ఆసుపత్రి దయనీయ పరిస్థితులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ లేఖ రాశారు. విశాఖపట్నంలోని కెజిహెచ్ ఆసుపత్రిలో నెలకొన్న అత్యంత దయనీయమైన పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురావడాని ఈ లేక రాస్తున్నట్టు బొత్స తెలియజేశారు. ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందలేని సాధారణ ప్రజలకు కేజీహెచ్ ప్రీమియం ఆసుపత్రి అని ,ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రజలతో పాటు, పొరుగున ఉన్న ఒడిస్సా , ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల ప్రజలు కూడా కెజిహెచ్‌లో వైద్యం చేయించుకోవడానికి వస్తున్నారని ఆయన చెప్పారు. అయితే గత ఐదు నెలలుగా ఆసుపత్రిలో ఉన్న పరిస్థితికి సంబంధించి వివిధ మీడియాలో ప్రతికూల వార్తలు వస్తున్న విషయం చంద్రబాబు గమనించే ఉంటారని బొత్స అభిప్రాయపడ్డారు. కార్డియాలజీ విభాగానికి చెందిన సీనియర్ వైద్యుల ప్రకారం, నివేదికల ప్రకారం, గుండె శస్త్రచికిత్సలకు అవసరమైన వైద్య పరికరాలు అందుబాటులో లేకపోవడం లేదా పనిచేయకపోవడం ప్రధాన కారణం అని, (తరువాయి 2వ పేజీలో)



## కూటమికే పదికి పది..

- వ్యూహాత్మకంగా తమ అభ్యర్థులను బరిలోకి దింపిన వైసీపీ
- 10 స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులతో నామినేషన్
- నేడు ఉదయం 10 గంటల నుంచి ఎన్నికల ప్రక్రియ షురూ
- సాయంత్రానికి ఫలితాలు వచ్చే అవకాశం



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్(జీవీఎంసీ) స్థాయి సంఘం ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. ఇందులో పదికి పది స్థానాలు కూటమి అభ్యర్థులు సొంతం చేసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. అయితే వైసీపీ మాత్రం వ్యూహాత్మంగా తమ అభ్యర్థులను బరిలోకి దింపింది. ఒకవైపు అదృష్టాన్ని పరిక్షించుకుంటూనే మరోవైపు తమ పార్టీ నుంచి గెలిచి కూటమికి మద్దతు తెలుతున్న వారి బండారాన్ని మరోసారి బయటపెట్టాలని భావిస్తోంది. తద్వారా వారిపై పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం వేటు వేయించేందుకు పట్టుపట్టాలన్న ఆలోచనలో ఉంది. ఏదేమైనా ఈసారి కూడా స్టాండింగ్ కమిటీలో అన్ని స్థానాలను కూటమి, (తరువాయి 2వ పేజీలో)

## 25 నుంచి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

- పౌర సరఫరాల శాఖలో సంస్కరణలు తీసుకొచ్చాం
- రేషన్ మాఫియాపై ఉక్కుపాదం
- మంత్రి నాదెండ్ల మనోహర్

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో)

కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పంపిణీ వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని, ప్రజలు మెచ్చుకునే రీతిలో సేవలను విస్తరించామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ వీసీ హాలులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏడాది కాలంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు అందాల్సిన



రేషన్ బియ్యం పక్కదారి పట్టడాన్ని గుర్తించి కట్టిడి చేశామని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలకు ఉపక్రమించామని పేర్కొన్నారు. చట్టంలో మార్పులు తీసుకొచ్చామని గుర్తు చేశారు. విజిలెన్స్ తనిఖీలను పెంచామని, లీగల్ మెట్రాలజీ (తరువాయి 7వ పేజీలో)

## వీఎంఆర్డీఏ డెక్‌లో యూరప్ విశ్వవిద్యాలయం

**విశాఖపట్నం, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** యూరప్‌లోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయం జార్జియన్ విశ్వవిద్యాలయం ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు వీలుగా ఈ రోజు వీఎంఆర్డీఏకు చెందిన ఐకానిక్ బిల్డింగ్ "ది డెక్" లో 3 వ అంతస్తు నందు కార్యాలయం ప్రారంభించే దిశగా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ (తరువాయి 7వ పేజీలో)



(మొదటి పేజీ తరువాయి)

## కూటమికే పదికి పది..

సభ్యులే సొంతం చేసుకోనున్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు. మరోవైపు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

### బరిలో 20 మంది సభ్యులు

స్థాయి సంఘం ఎన్నికల బరిలో వైసీపీ నుంచి 10 మంది, కూటమి నుంచి 10 మంది సభ్యులు పోటీ పడుతున్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు జీవీఎంసీలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 2 గంటలకు ముగుస్తుంది. ఒక్కో కార్పొరేటర్ 10 ఓట్లు చొప్పున వేయాల్సి ఉంటుంది. అనంతరం ఓట్ల లెక్కింపు ఉంటుంది. సాయంత్రానికి విజేతలెవరో తేలిపోతుంది.

### గెలుపు ధీమాలో కూటమి..

కూటమి అభ్యర్థులు గెలుపు ధీమాతో ఉన్నారు. వైసీపీ మేయర్ ఉన్న సమయంలో కూడా కూటమి కార్పొరేటర్లే స్థాయి సంఘం సభ్యులుగా ఎన్నికయ్యారు. అన్ని స్థానాలను కైవసం చేసుకున్నారు. తాజాగా మేయర్‌తో పాటు డిప్యూటీ మేయర్ సీటు కూడా కూటమి సొంతమైంది. ఇపుడు స్టాండింగ్ కమిటీలో 10 స్థానాలను కూటమి సొంతం చేసుకుంటుందని స్పష్టం చేస్తున్నారు. వాస్తవానికి ఈ స్థాయి సంఘంలో మూడు స్థానాలను జనసేన ఆశించినప్పటికీ.. చివరి నిమిషంలో ఆ పార్టీ నేతలు వెనక్కు తగ్గాల్సి వచ్చింది. అయినప్పటికీ.. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచి జనసేనలో చేరిన మహమ్మద్ షాదిక్ నామినేషన్ వేశారు. అయితే కూటమి పెద్దలు సర్దిచెప్పడంతో చివరి నిమిషంలో నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు.

### వ్యూహాత్మకంగా వైసీపీ

మరోవైపు వైసీపీ కూడా వ్యూహాత్మకంగా తన అభ్యర్థులను పోటీలో నిలిపింది. గతంలో పార్టీని వీడి వెళ్లిపోయిన వారు కూటమిలో కొంత అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. దీంతో మళ్లీ వారు వైసీపీ పెద్దలతో తెరవెనుక సంప్రదింపులు జరుపుతున్నారన్న టాక్ ఉంది. ఈ నేపథ్యంలో అటువంటి వారు వైసీపీ అభ్యర్థులకు ఓటు వేసే అవకాశాలు ఉంటాయని ఆ పార్టీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ప్రధానంగా వైసీపీ నుంచి గెలిచి కూటమిలో చేరిన వారిపై అనర్హత వేటు వేయాలని వైసీపీ గట్టిగా పట్టుబడు తోంది. దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు ఫిర్యాదు చేసింది. అప్పటికీ పట్టించుకోకపోవడంతో వైసీపీ కోర్టును ఆశ్రయించింది. కోర్టు ఆదేశాలతో కలెక్టర్ ఫిరాయింపు కార్పొరేటర్లకు నోటీసులు సైతం జారీ చేశారు. ఈ క్రమంలో మరోసారి వైసీపీకి వ్యతిరేకంగా ఆయా అభ్యర్థులు ఓటు వేస్తే వారి విషయాన్ని మరోసారి కోర్టు దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకునేలా చేయాలని వైసీపీ పెద్దలు ఆలోచన చేస్తున్నారు.

### అభ్యర్థులు వీరే

వైఎస్సార్ సీపీ నుంచి నిక్కల లక్ష్మీ(20వ వార్డు), సాడి పద్మారెడ్డి(24వ వారుడ), పల్లా అప్పలకొండ(28వ వార్డు), బిపిన్‌కుమార్ జైన్(31వ వార్డు), గుండాపు నాగేశ్వరరావు(40వ వార్డు), కోడిగుడ్ల పూర్ణిమ(41వ వార్డు), రెయ్యి వెంకటరమణ(51వ వార్డు), కేవీఎన్ శశికళ(55వ వార్డు), మహ్మద్ ఇమ్రాన్(66వ వార్డు), ఉరుకూటి రామచంద్రరావు(70వ వార్డు).

కూటమి పార్టీ నుంచి మొల్లి హేమలత(5వ వార్డు), సేనాపతి వసంత (96వ వార్డు), రాపర్తి త్రివేణీ వరప్రసాదరావు(92వ వార్డు), దాడి వెంకట రామేశ్వరరావు(88వ వార్డు), రౌతు శ్రీనివాస్(78వ వార్డు), మొల్లి ముత్యాలు(87వ వార్డు), మాదంశెట్టి చిన్నతల్లి(83వ వార్డు), కొణతాల నీలిమ(79వ వార్డు), గేదెల లావణ్య(17వ వార్డు), గంకల కవిత(47వ వార్డు).

### ఓటింగ్ ఇలా...

కార్పొరేటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకుంటే మొత్తం 96 ఓట్లు పోలవనున్నాయి. ఒకే బ్యాలెట్ పేపర్‌పై వైఎస్సార్ సీపీ, టీడీపీకి చెందిన 20 మంది అభ్యర్థుల పేర్లుంటాయి. వారికి నచ్చిన అభ్యర్థి పేరు ముందు టిక్ పెట్టి ఓటు వేయాలి. ఒక కార్పొరేటర్ ఒక అభ్యర్థికి ఒక ఓటు చొప్పున 10 మందికి 10 ఓట్లు వేయాల్సి ఉంటుంది. 11 ఓట్లు వేస్తే చెల్లని ఓటుగా పరిగణిస్తారు. 48 ఓట్లు వస్తే విజేతగా ప్రకటిస్తారు.

## సీఎం చంద్రబాబుకు బొత్స లేఖ

సాధారణంగా నెలకు 30-40 గుండె శస్త్రచికిత్సలు ఆసుపత్రిలో జరుగుతాయి. కాని విభాగం పనిచేయకపోవడం వల్ల కలిగే ప్రతికూల ప్రభావం ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందలేని రోగులకు తీవ్రమైన సమస్య గా మారిందని ఆయన పేర్కొన్నారు. నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ, పరికరాలు అందుబాటులో లేకపోవడం వల్ల శస్త్రచికిత్సలు జరగడం లేదు. పరిస్థితి తీవ్రంగా ఉంది. ప్రజా ప్రయోజనం దృష్ట్యా తక్షణ శ్రద్ధ, దిద్దుబాటు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది అని, అందువల్ల ఈ అత్యవసర సమస్యపై ముఖ్యమంత్రి వ్యక్తిగత శ్రద్ధను అందించాలని, పరిస్థితిని వీలైనంత త్వరగా సాధారణ స్థితికి తీసుకురావడానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవడానికి సంబంధిత వారందరికీ అవసరమైన సూచనలు ఇవ్వాలని బొత్స సత్యనారాయణ చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు.

# విశాఖలో విష సంస్కృతి!



(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

గ్లోబలైజేషన్ పుణ్యమా అని విశాఖ సిటీ కల్చర్‌లో ఊహించని మార్పుల చోటు చేసుకుంటున్నాయి. ఉపాధి అవకాశాలు పెరిగాయి. సంపాదన మార్గాలు క్రియేట్ అయ్యాయి. దీంతో సిటీ లైఫ్ స్టైల్ మారిపోయింది. నగరంలో పార్టీ కల్చర్ కామన్ అయిపోంది. పబ్ క్లబ్ కల్చర్ తో పాటు రేవ్ పార్టీలు కామన్‌గా మారాయి. అందుకే వీకెండ్ వచ్చిందంటే చాలు, పబ్బులు, క్లబ్బులు జనంతో కిటకిటలాడు తున్నాయి. ఒకప్పుడు పార్టీ అంటే ఏ విస్కీయో, బ్రాందీయో తాగేవారు.కానీ ఇప్పుడు మాత్రం మత్తులో జోగు తున్నారు కుర్రకారు. నషా నిషాలో తూగు తున్నారు. దీనికి తోడు కొత్త రుచులు చూడాలన్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. దీంతో డ్రగ్స్, మద్యం తర్వాత ఇక తర్వాత పీక్ స్టేజ్‌కు చేరుతున్నాయి పార్టీలు. అందమైన అమ్మాయిల్ని బుక్ చేసుకొని, పార్టీల్లో వారి చేత అర్ధనగ్నంగా, నగ్నంగా డ్యాన్సులు చేయిస్తూ మత్తులో జోగుతున్నారు.

### రేవ్ పార్టీల పేరిట అసాంఘిక కార్యకలాపాలు..?

ఇటీవల భీమిలి పరిధిలో ఒక రేవ్ పార్టీకి పోలీసులు అనుమతి ఇచ్చేశారు..? ఆ పార్టీకి సంబంధించి నిర్వాహకులు అసభ్యకరంగా ఉండే ఒక పోస్టర్ బొమ్మను కూడా సోషల్ మీడియాలో విడుదల చేశారు.ఆ పోస్టర్ చూస్తే అసభ్యకరంగా ఉంది. పోస్టర్ ఇలా ఉంటే, ఇక ఆ పార్టీ ఎలా జరిగి ఉంటుందో ఊహించుకోవచ్చు. నియోజకవర్గం ఎమ్మెల్యే సార్ చెప్పారని స్థానిక సీఐ ఈ పార్టీకి అనుమతులు ఇచ్చినట్లు తీవ్ర ఆరోపణలు ఇప్పుడు వెల్లువెత్తుతున్నాయి. అసలు ఇలాంటి అనుమతులు ఇస్తున్న పోలీసులు సమాజానికి ఏమి మెసేజ్ ఇస్తున్నారో అర్థం కావడం లేదని బహిరంగంగా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విశాఖ పోలీసులపై గత ఏడాది గా అనేక విమర్శలు వస్తున్న చంద్రబాబు సర్కారు పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో పోలీసులు కూడా రాజకీయ ఒత్తిళ్ల మేరకు ఈవెంట్ నిర్వాహకులకు ఇష్టానుసారంగా అనుమతులు ఇచ్చేస్తున్నారు. అనుమతుల పేరిట నిర్వాహకుల వద్ద నుంచి భారీగా లంచాలు తీసుకుంటున్నారు అనే ఆరోపణలు కూడా ఉన్నాయి.విశాఖలో రేవ్ పార్టీల పేరిట డ్రగ్స్ సంస్కృతి జడలు విప్పుతోంది!!ఒకప్పుడు చాలా డీసెంట్ సిటీగా ఉన్న విశాఖ అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డాగా మారుతుంది. ఒకప్పుడు హైదరాబాద్, ముంబై వంటి నగరాలకే పరిమితమైన కల్చర్ ఇప్పుడు సాగర తీరాన కూడా ప్రబలుతోంది .వీకెండ్ పార్టీల పేరుతో యువత ప్రమాదకరమైన డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారు. . బొంబాయి,హైదరాబాద్ లాంటి నగరాలకు పరిమితం అయిన రేవ్ పార్టీ కల్చర్ కూడా ఇప్పుడు విశాఖ తీరాన్ని తాకింది అనే చెప్పవచ్చు!!

### ఎలా జరుగుతుందంటే ?..

పార్టీ సందర్భంగా మ్యూజిక్ నడుస్తుంది. ఆ మ్యూజిక్ కిరాకు పుట్టించే సౌండ్ తో భారీగా సాగుతుంది. కళ్లు చెదిరేలా అందమైన అమ్మాయిలు మ్యూజిక్‌కు తగినట్లుగా అసభ్యకరంగా నృత్యాలు చేస్తూ అక్కడికి వచ్చే వారిని రెచ్చగొడుతూ ఉంటారు. చాలావరకు రేవ్ పార్టీలో అమ్మాయిలు అర్ధ నగ్నంగా డాన్సులు చేస్తుంటారు. దీంతో వారిని చూసి పార్టీకి వచ్చినవారంతా ఎంజాయ్ చేస్తుంటారు. కాస్త హుషారుగాళ్లు అయితే అమ్మాయిలపై కరెన్సీ నోట్లను విసురుతూ సంతోషిస్తుంటారు..? అదే సమయంలో ఆ పార్టీలో మద్యం కూడా విచ్చలవిడిగా ఏరులై పారుతుంది. అంతటితో రేవ్ పార్టీ ఆగదు అదే మత్తులో ఇదే ఊపులో జరగాల్సిన మిగిలిన కార్యక్రమాలు సైతం గుట్టుగా ఓవైపు జరిగిపోతుంటాయి.

### కిక్కెక్కించే రేవ్ పార్టీలు..?

పోలీసులు డ్రగ్స్ మాఫియా పనిపడతా మంటూ బీరాలు పోతున్నారు. మరోవైపు వెనుకా ముందూ ఆలోచించకుండా రేవ్ పార్టీలకు అడ్డ గోలు అనుమతులు ఇచ్చేస్తున్నారు. బయటకు పేరు ఒకటి కానీ పార్టీలో జరిగేది మరొకటి. ఆ పార్టీలలో జరిగే అసాంఘిక కార్యకలాపాల కోసం పోలీసులకు ముందుగా తెలిసినప్పటికీ కూడా అటువంటి వాటికి అనుమతులు ఇవ్వడం విమర్శలకు తావిస్తూ ఉంది.

పోలీసుల తీరు మారకపోవడంతో పలువురు విశాఖ పోలీసులపై మండి పడుతున్నారు. సాధారణంగా మెట్రో నగరాల్లో నూ కాస్మో సిటీస్ నగర శివారుల్లో ఎక్కువగా రేవ్ పార్టీలను నిర్వహిస్తుంటారు. మొదట ముజ్రాగా మొదలైన ఈ పార్టీలు తర్వాత రేవ్ పార్టీలుగా మారాయి. ఇందులో ఒక అడుగు ముందుకేసి డ్రగ్స్ ను వినియోగించటం షురూ చేశారు. ఒకవైపు అమ్మాయ్ మరోవైపు మందు మరింత కిక్ కావాలంటే డ్రగ్స్ అన్నట్లుగా సాగుతుంది రేవ్ పార్టీ.

### ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ..!!

ఈ మధ్య విశాఖలో రేవ్ పార్టీ కల్చర్ విపరీతంగా పెరిగిపోయింది. నగరాల్లో వీక్ ఎండ్ వస్తే చాలు కుర్రకారు ఎక్కడో అక్కడ రేవ్ పార్టీల్లో ఎంజాయ్ మెంట్ చేస్తూ పోలీసులకు అడ్డంగా బుక్ అవుతున్నారు. పాశ్చత్య సంస్కృతి అయిన ఈ రేవ్ కల్చర్ మన భారత దేశంలో యువతను పెడద్రోవ పట్టిస్తుంది. గతంలో చాలాసార్లు విశాఖ శివారుల్లో రేవ్ పార్టీలు జరిగాయి. వాటిపై పోలీసులు కూడా నిఘా పెంచారు. చాలామందిని అరెస్టులు కూడా చేశారు. రేవ్ పార్టీలో అసభ్యకర నృత్యాలే కాదు డ్రగ్స్ వినియోగం జోరుగా సాగుతున్నట్టు గుర్తించారు. కోడ్ లాంగ్వేజ్‌లో డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు. ఆన్‌లైన్‌లోనూ డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్టు తెలుస్తుంది. డ్రగ్స్ సరఫరా కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌లు కూడా ఉన్నట్టు ఇటీవల పోలీసులు గుర్తించడం జరిగింది.

### విష సంస్కృతికి పరాకాష్ట..!

భారత సంస్కృతికి సవాల్ విసురుతున్న పాశ్చాత్య విష సంస్కృతి: రాజకీయాల అండతో విలయం సృష్టిస్తు విస్తరిస్తున్న డ్రగ్ విషవలయం. గతంలో రాజులు తమ కుమారులను విద్యాభ్యాసం కోసం ఆశ్రమాలకు పంపేవారు.ఇతర విద్యార్థులతో పాటు వారూ కలిసి మెలిసి చదువు కునేవారు. సాధ్యమైనంత వరకు రాచబిడ్డల మని, రాచరిక ప్రభావం వారి మీద పడకుండా జాగ్రత పడేవారు. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందాం. విద్యా విధానంలో కూడా సమగ్ర మైన మార్పులు వచ్చా యి. అత్యంత ప్రతిభావంతులు ప్రభావంతులైన యువకులు అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషిచేసి దేశవిదేశాల్లో గుర్తింపు తెస్తున్నారు అందులో మరోవాదనకు తావులేదు. కానీ పాశ్చాత్య మోజులో పడి మన సంస్కృతి, సంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు. పరిస్థితులను గమనిస్తే రానురాను భారతీయ సంస్కృతి అదృశ్యమై పోతుందేమో? ననే కలవరం కలగక తప్పదు. సమయం సందర్భం లేకుండా అర్ధరాత్రి రోడ్లపైకి వచ్చి వెర్రిగంతులు వేయడం, కొన్ని క్లబ్‌లలో నృత్యాల పేరుతో చేసే వెకిలి చేష్టలు, వెర్రితలలు వేస్తున్న విష సంస్కృతికి పరాకాష్ట.

### దృష్టి సారించాలి..

గతంలో ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ హాస్టల్స్‌లో మత్తుపదార్థాల వినియోగంపై పెద్ద దుమారమే లేచింది . విశాఖ నగరంలో యువత డ్రగ్స్ కు బానిసలు గా మారుతున్నారన్నది నమ్మలేని నిజం.రేవ్ పార్టీలను ,డ్రగ్స్ సంస్కృతిని అరికట్టకుంటే విశాఖ యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారతారని నగర వాసులు ఆవేదన చెందుతున్నారు. పోలీసులు , అధికారులు దీనిపై దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు.




## కూటమి ప్రభుత్వానికి కాకినాడ మీద ఉన్న ప్రేమ, నక్కపల్లి ప్రాంతం మీద ఎందుకు లేదు?




**నక్కపల్లి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వానికి కాకినాడ మీద ఉన్న ప్రేమ, నక్కపల్లి ప్రాంతం మీద ఎందుకు లేదుఅభ్యంతరాలు పరిగణనలోకి తీసుకోకుండా బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కొరకు ప్రజాభిప్రాయ ఎంటాని సిపియం జిల్లా కార్య వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు అన్నారు.ఈ సందర్భ%శీ%గా అప్పలరాజు మాట్లాడుతు గతంలో కాకినాడ ప్రాంతం తొండంగి ప్రాంతంలో దివిస్, బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయ రాదని , కేంద్ర ప్రభుత్వానికి అనుమతులు ఇస్తే ఆ అనుమతులు రద్దు చేయాలని, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు కేంద్ర ప్రభుత్వానికి, దివిస్, బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాయడం జరిగింద న్నారు.అటువంటిది పాయకరావుపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఎందుకు ఇక్కడ బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు కాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, కేంద్ర ప్రభుత్వానికి లేఖ లు వ్రాయలేదని ప్రశ్నించారు.కాకినాడ ప్రాంతానికి ఒక న్యాయం, నక్కపల్లి ప్రాంతానికి ఒక న్యాయమా ఈ ప్రాంతంలో పర్యావరణం పాడైపోయి,ప్రజలు అనారోగ్యాల భారిన పడినా,ఈ ప్రాంతం డంపింగ్ యార్డ్ గా మార్చాలని చూస్తున్నార ని,ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం కోసం రూపొందించిన సామాజిక,పర్యావరణ ప్రభావిత నివేదిక అంతా తప్పులు తడకగా ఉందని వాస్తవాలు దాసి పెట్టి ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారని పర్యావరణ వేత్తలు, మేధావులు అభ్యంతరాలు తెలిపిన అవేమీ పరిగణనలోకి తీసుకోకుండా ఏక పక్షంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నారని తెలిపారు.

## ఆధునీకరించిన ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని ప్రారంభించిన కలెక్టర్ విజయ క్రిష్ణన్



**పరవాడ, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** తన సామాజిక కార్యక్రమాల నిర్వహణలో భాగంగా ఫార్మా గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సి ఎస్ ఆర్ నిధులు క్రింద 15 లక్షల తో పరవాడలో అత్యాధునిక సౌకర్యాలతో ఆధునీకరించిన ప్రభుత్వ వెనుక బడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని మంగళవారం ఉదయం గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి తో కలిసి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ప్రారంభించారు. కార్యక్రమానికి ముందుగా హాస్టల్ భవనాన్ని మరియు వంట గదులను క్లాస్ రూములను, తలుపులు, కిటికీలను సీలింగ్ ఫ్యాన్లు, వసతి గృహం నందు వేసిన పెయింటింగ్, సి సి టి వి కెమెరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని బాగచదువుకోని తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల కు మంచి పేరు తీసుకురావాలన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లల విద్యా వసతులను మెరుగుపరచడం పట్ల కంపెనీ ప్రతినిధులను అభినదించారు. అనకాపల్లి మరియు విశాఖపట్నం జిల్లాలకు చెందిన పలు గ్రామాలలోని పేద వెనుకబడిన తరగతులకు చెందిన 100 మందికి పైగా విద్యార్థులకు ఈ కార్యక్రమం ప్రయోజనం చేకూరుతుందన్నారు,తమ విద్యను కొనసాగించడానికి వారికి అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తుందన్నారు. వసతి గృహంలో నివసిస్తున్న 9 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు, ఇప్పుడు వారి అభ్యాస ప్రయాణానికి మద్దతు ఇచ్చే రీతిలో శుభ్రమైన, సురక్షితమైన, గౌరవప్రదమైన నివాస ప్రాంగణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా, లక్ష్య కేంద్రీకృత విద్యా అనుభవాన్ని పెంపొందించటానికి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు , పుస్తకాలతో కూడిన కిట్‌లను కలెక్టర్ పంపిణీ చేశారు.

## విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే సుందరపు



**అచ్చుతాపురం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** విజయవాడ లో కనకదుర్గ అమ్మవారి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు ఎలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ను ఆలయ కమిటీ వారు ఆహ్వానించి. అమ్మవారిని దర్శించుకుని వేద పండితులతో ఆశీర్వాదం స్వీకరించిన అర్చకులుచే ప్రత్యేక పూజలు నిర్వహించారు..ప్రసాదాన్ని స్వీకరించారు.

## జిల్లా కలెక్టర్కు జ్యోతిరావు పూలే చిత్రపటం అందజేత



**పరవాడ, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** స్థానికంగా ఆధునీకరించిన బాలుర ప్రభుత్వ వసతగృహాన్ని ప్రారంభించడానికి మంగళవారం ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని రియా ఫౌండేషన్ చైర్మన్ ఎండి రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండలం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెసిడెంట్ నార పిన్ని గణేష్, ఎస్.జి. టాక్స్ తెలుగు యూట్యూబ్ ఛానల్ చైర్మన్ పైలా శ్రీను, స్థానిక పత్రిక విలేకరులు సురేష్ కుమార్, రాధాకృష్ణ, నందవరపు రాము, జె. ప్రేమ్ కుమార్,రియా ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### తప్పిపోయిన చిన్నారి కోమలిని

## భద్రంగా చేర్చిన అచ్చుతాపురం పోలీసులు



**అచ్చుతాపురం, ఆగస్టు 5 ,మేజర్‌న్యూస్:** షాపింగ్ కోసం అచ్చుతాపురానికి వచ్చిన సమయంలో అత్తమామల నుంచి తప్పిపోయిన చిన్నారి కోమలిని, పోలీసులు అప్రమత్తతతో సురక్షితంగా కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. వివరాల్లోకి వెళితే చిన్నారి కోమలి తన అత్తమామలతో కలిసి ఎస్‌బీఐ రోడ్డుకు సమీపంలోని షాపింగ్ ప్రాంతానికి వచ్చింది. ఈ క్రమంలో వారు షాపింగ్‌లో మునిగిపోతుండగా, పాప ఒంటరిగా అక్కడినుంచి రోడ్డుపైకి వచ్చింది. ఆ చిన్నారి భయంతో ఏడుస్తూ ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.వెంటనే స్పందించిన పోలీసులు చిన్నారిని స్టేషన్‌కు తీసుకెళ్లి, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంక్వైరీ జరిపి ఆమె కుటుంబ సభ్యులను గుర్తించారు. అనంతరం కోమలిని భద్రంగా వారి వద్దకు అప్పగించారు.ఈ ఘటనలో పోలీసులు చూపిన వేగవంతమైన చర్య పట్ల స్థానికులు అభినందనలు తెలిపారు. చిన్నారి రక్షణలో వారు చూపిన చొరవను ప్రశంసిస్తున్నారు.

## రైతులకు సాగునీరు అందించే గ్రోయిన్లకు నిధులు మంజూరు చేయిస్తా

### మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి ప్రతినిధి ,ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో ఉన్న అన్ని సాగునీటి వనరుల గ్రోయిన్ లకు నిధులు మంజూరు చేయిస్తానని అవి పూర్తయ్యే విధంగా చూడాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ. అనకాపల్లి మండలం తుమ్మపాల గ్రామంలో ఉన్న ఎల్లయ్య, తగరంపూడి, డి బ్బపాలెం గ్రామంలో ఉన్న తుమ్మపాల గ్రోయిన్, చాకీపల్లి వద్ద ఉన్న తగరంపూడి గ్రోయిన్, తగరంపూడి వద్ద ఉన్న సీతానగరం గ్రోయిన్లను ఇరిగేషన్ అధికారులు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఇరిగేషన్ అధికారులు ను ఇష్టమేషన్లు తయారుచేసి. ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తామని అన్నారు. ఇరిగేషన్ ఎన్‌ఆర్‌ఈజీఎస్ అధికారులు సమన్వయ పరిచి అనకాపల్లి మండలం కసింకోట మండలాల్లో ఉన్న సాగునీటి కాలువలు అన్నిటినీ ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఉపాధి శ్రామికుల ద్వారా పూడికలకు తీయించడం వలన సాగునీరు పారుతుంది అని అన్నారు. తుమ్మపాల ఎల్లయ్య, సీతానగరం తగరంపూడి నీటి సంఘాల చైర్మన్లు,కొణతాల రామకృష్ణ కి 15,20 సంవత్సరాలుగా ఈ గ్రోయిన్లకు నిధులు కేటాయించకపోవడం వలన రైతులకు సాగునీరు అందించే గ్రోయింన్ లు గేట్లు పూర్తిగా శిథిలావస్థకు వచ్చాయని తెలిపారు.మొన్న మీరు కేటాయించిన సుమారు రెండు కోట్ల 35 లక్షల రూపాయలు, జీవీఎంసీ పరిధిలో ఉన్న కాలువలకు సుమారుగా 50 లక్షల రూపాయలు నిధులతో అన్ని కాలువలను పూడిక తీయించడం అయిందని ఇప్పుడు రైతులందరికీ దమ్ములు చేసుకోవడానికి నీరు పుష్కలంగా పారి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల చైర్మన్లు, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## ఏపీయూడబ్ల్యూజే నాయకులు






**విజయనగరం టౌన్, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీయూడబ్ల్యూజే విజయనగరం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర పిలుపు మేరకు డిమాండ్స్ డే లో భాగంగా విజయనగరం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్న నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నాయకులు శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం పాతఅక్రిడిటేషన్ కార్డులను పొడిగించకుండా కొత్తకార్డులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలలో జర్నలిస్టు యూనియన్‌లకు ప్రాతినిథ్యం కల్పించాలని కోరారు. సీనియర్ పాత్రికేయులు ఎలిశెట్టి సురేష్ కుమార్ మాట్లాడుతూ, వర్కింగ్ జర్నలిస్టులకు హెల్త్‌స్కీమ్ మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రమాధభీమా పథకం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు మహపాత్రో మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని అమలు చేయాలని, విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పాత్రికేయుల పించన్లను మనరాష్ట్రంలో ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు పంచాది అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని, జిల్లాలో యాంటీ అటాక్ కమిటీలు పునరుద్ధరించాలని, రైల్వేపాస్‌లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. బి.ఆర్ అంబేద్కర్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా చిన్న మధ్యతరహా పత్రికల అధ్యక్షులు కె జే శర్మ కలెక్టర్ అంబేద్కర్ కు జర్నలిస్టులు సమస్యలను వివరించి జర్నలిస్ట్ ల హెల్త్ ఇన్సూరెన్స్ కి సీఎస్ఆర్ ఫండ్స్ నుంచి సహాయం చేయాలని కోరారు. దానికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఆర్థిక సహాయం చేయడానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూనియన్ నాయకులు విజయనగరం ఎమ్మెల్యే అతిథి విజయలక్ష్మి గజపతి రాజు ను కలిసి వినతిపత్రం అందజేశారు, ఆమె కూడా జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించారు, అతి త్వరలో ఇళ్ళ స్థలాలు మంజూరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతరం జిల్లా పరిషత్ అతిథి గృహంలో జరిగిన చిన్న మధ్యతరహా పత్రికల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పత్రికలు వాటి మనుగడ తదితర అంశాలపై సీనియర్ పాత్రికేయులు మాట్లాడారు. ప్రస్తుతం సమాజంలో చిన్న మరియు మధ్యతరహా పత్రికల మనుగడ సవాళ్లతో కూడుకుని ఉందన్నారు. చిన్న పత్రికలు స్థానిక సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు ఎంతగానో కృషి చేస్తున్నాయని చెప్పారు. అటువంటి చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందనీ, చిన్న మధ్య తరహా పత్రికలు స్థానిక సమాచారానికి, ప్రజాస్వామ్యానికి చాలా అవసరమని సమాజంలో చైతన్యం తీసుకొస్తాయని స్థానిక సమాచారం, అభిప్రాయాలు మరియు విశ్లేషణలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయాని అటువంటి చిన్న పత్రికలమీద ప్రభుత్వం చిన్న చూపు చూడకుండా ప్రభుత్వాలు ఆర్థికసహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ ఎన్ రాజు, వి ఎం కె. లక్ష్మణ రావు, జరజాపు శేషగిరి, మంత్రి ప్రగడ రవి, వైఎస్ పంతులు, లింగాల నర్సింగరావు, ఆరిపాక రాము, హరీష్ కుమార్, బట్టు దేవిడ్ రాజు, కొల్లూరు తిరుమల, రాజాం శ్రీనివాస్, ఆర్ ఎస్ పాత్రో , బి జె ఆర్ పాత్రో , ప్రతాప్, ఆచారి, రామ్మోహన్, శీరాపు శ్రీనివాసరావు, భరత్, గొట్టాపు త్రినాథ్, అల్లు యుగంధర్, పి. శ్రీనివాసరావు, గోవింద రావు, బంకురు శంకరరావు, గంగుల శివప్రసాద్, గణేష్ పట్నాయక్, రాజేష్ పట్నాయక్, నరేష్, బాబూరావు, టివి ఆర్ మూర్తి , హెచ్ శంకర్ రావు, యం. ఆనంద్, పి. సురేష్ , సిహెచ్.మూర్తి, రమణమూర్తి, సుబ్రహ్మణ్యం, సన్నిబాబు, రామకృష్ణ, మణికంఠ శ్రీనివాస్, దేవి , సీమా, రాజేష్, మూర్తి , రాజేశ్వరరావు, రాజాం, ఎస్ కోట, చీపురుపల్లి, విజయనగరం, నెల్లిమర్ల , గజపతినగరం నుండి తదితరులు పాల్గొన్నారు.




# సర్దుబాటు ఛార్జీల పేరిట ప్రజలపై రూ.15,485 కోట్ల భారం




**నెల్లిమర్ల, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సర్దుబాటు ఛార్జీల పేరిట రూ.15,485 కోట్లు ప్రజలపై భారం మోపిందని వామపక్షాల నాయకులు తెలిపారు. స్మార్ట్ మీటర్లు వద్దు సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని కోరుతూ నెల్లిమర్ల విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆందోళన కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు మొయిద పాపారావు, కిల్లంపల్లి రామారావు, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కాళ్ల అప్పలసూరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కనకల పద్మనాభం పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహాలకు స్మార్ట్ మీటర్లను బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత నాలుగు సార్లు విద్యుత్ ఛార్జీల భారం మోపిందని తెలిపారు. స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణం విరమించుకోవాలని, బిగించిన స్మార్ట్ మీటర్లను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. యూనిట్ కి 6 పైసలు నుంచి రూ.1 విద్యుత్ సుంకాన్ని తగ్గించాలని చెప్పారు. గత ఏడాది వినియోగదారుల నుంచి అదనంగా వసూలు చేసిన రూ.2787 కోట్లను వెంటనే తిరిగి చెల్లించాలని కోరారు.

# 9న జిల్లాస్థాయి చదరంగం పోటీలు

**విజయనగరం టౌన్, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** శ్రీ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 9న విజయనగరం గుంటూరు సుజాత కాలేజ్ లో రాపిడ్ , బ్రిడ్జ్ చదరంగం జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా ప్రెసిడెంట్ బి ఎ రావు తెలిపారు . ఈ పోటీలలో ప్రతిభ చూపించిన విద్యార్థులకు రాపిడ్ పోటీల్లో ఇద్దరు కి, బ్రిడ్జ లో ఇద్దరు కి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నామని తెలిపారు. దీనికోసం www.apchess.org వెబ్సైట్లో పేర్లు నమోదు చేసుకోవాలనీ, వివరాల కొరకు 8520886564 నెంబర్ కు సంప్రదించాలన్నారు.

# రైతులు విధిగా పంటల బీమా చేసుకోవాలి




**నెల్లిమర్ల, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** రైతులు పంటల బీమా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి శ్రీలక్ష్మి సూచించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి జరజాపుపేటలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆగస్టు 15లోగా ఎకరా వరికి రూ.200 బీమా చేసుకోవాలని చెప్పారు. అలాగే మొక్కజొన్న పంటకు ఆగస్టు 14లోగా ఎకరాకు రూ.165 చెల్లించాలని సూచించారు. అర్హులైన రైతులందరికీ అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ రైతుల ఖాతాలలో జమవుతున్నాయని చెప్పారు. ఈ ప్రక్రియ వారం రోజుల పాటు కొనసాగుతుందని రైతులు ఆందోళన చెందొద్దని చెప్పారు. అలాగే రైతులు తమ పంటల వివరాలను రైతు సేవా కేంద్రాలకు వెళ్లి ఈక్రాప్ చేసుకోవాలని సూచించారు.

# బాడంగి గ్రంథాలయానికి విలువైన పుస్తకాలు వితరణ



**బాడంగి, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** బాడంగి మండల అభివృద్ధి అధికారి శంబంగి రామకృష్ణ మంగళవారం బాడంగి గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయంలోని పుస్తకాల నిల్వ, నిర్వహణ, పాఠకుల సంఖ్య, మరియు ఉపయోగిస్తున్న సౌకర్యాలను సమీక్షించారు. ప్రత్యేకంగా ఉద్యోగ సాధనలో నిమగ్నమై ఉన్న యువతతో మాట్లాడుతూ, వారు లక్ష్యాలు చేరుకునే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై విలువైన సూచనలు, మెళుకువలతో పంచుకున్నారు. అనంతరం, ఎంపిడిఓ గారు గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్‌కి పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను విరాళంగా అందజేశారు. అంతేకాక, స్వయంగా తయారు చేసిన పోటీ పరీక్షలకు ఉపయోగపడే అతి విలువైన మెటీరియల్స్‌ను కూడా వితరణగా ఇచ్చారు. గ్రంథాలయం మొత్తం పరిశీలించిన తర్వాత, అక్కడి వాతావరణం, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను ప్రశంసించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ, "గ్రంథాలయంలో పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ అనుకూలంగా పఠనవాతావరణం కల్పించబడుతోంది. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం అంతర్జాల సదుపాయం కూడా అందుబాటులో ఉంది," అని తెలిపారు. తద్వారా ఎంపిడిఓ రామకృష్ణ గారు అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. చివరగా, ఎంపిడిఓ గారు మాట్లాడుతూ, "ఇన్ని సౌకర్యాలు ఉన్న గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరూ పూర్తిగా వినియోగించుకోవాలి," అని పిలుపునిచ్చారు.

# సివిల్ కానిస్టేబుల్ టాపర్‌గా ఎస్‌విఎస్‌ఆర్ కళాశాల విద్యార్థి



**పూసపాటి రేగ, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** పూసపాటిరేగ ఎస్ వి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాలలో చదివిన విద్యార్థి వి సన్యాసనాయుడుకు ఇటీవల జరిగిన సివిల్ కానిస్టేబుల్ ఎంపికలో శ్రీకాకుళం జిల్లాలోని జిల్లా టాపర్గా 3వ స్థానంలో నిలిచాడు. శ్రీకాకుళం జిల్లా వల్లభ రావు పేట గ్రామానికి చెందిన సన్యాసినాయుడు తల్లిదండ్రులు అప్పారావు, సన్యాసమ్మ వ్యవసాయ కూలీలు అయినప్పటికీ పూసపాటిరేగ ఎస్వీఎస్ ఆర్ కళాశాలలో చదువుకుంటూ సివిల్ కానిస్టేబుల్ పరీక్షలు రాశాడు. రేయం బవళ్ళు చదువుతోపాటు కానిస్టేబుల్ రాత పరీక్ష కూడా పట్టుదలతో చదవడంతో పాటు శారీరక దారుణ్యంతో కూడిన సాధనాలు చేస్తూ వచ్చాడు. తాజాగా విడుదలైన ఫలితాల్లో సన్యాసినాయుడు కు మూడు వ స్థానంలో నిలవడం పట్ల ఎస్ వి ఎస్ ఆర్ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ పైడిరాజు, కళాశాల అధ్యాపక సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# మొయిద పీఏసీఎస్‌కు బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు



**నెల్లిమర్ల, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** మండలంలోని మొయిద విజయరాంపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు లభించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రైతులకు ఉత్తమ సేవలు అందించినందుకు సొసైటీ నిర్వాహకులు ఈ అవార్డు అందుకున్నారు. విజయవాడలో సోమవారం జరిగిన ఆప్కాబ్ 62వ వార్షికోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు అవార్డు అందజేశారు. అవార్డు అందుకున్న వారిలో డీసీసీబీ సీఈఓ ఉమామహేశ్వరరావు, పీఏసీఎస్ సీఈవో ఒలిరెడ్డి గిరిబాబు ఉన్నారు.




## ప్రజలపై విద్యుత్ భారం మోపొద్దు...

**– ప్రజా వేదిక ప్రతినిధులు..**



**నరసన్నపేట, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్ల బిగింపును, ట్రూ అప్ ఛార్జీల పేరుతో వినియోగదారులపై వేస్తున్న అదనపు భారాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ప్రజావేదిక జిల్లా నాయకులు జి. సింహాచలం డిమాండ్ చేసారు.నరసన్నపేట విద్యుత్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపుతో అదనపు భారాలు వేయటానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ముందుగా కేవలం విద్యుత్ వాడకం మోతాదు, సమయం తెలుసుకోవటానికే యీ స్మార్ట్ మీటర్లు వ్యవసాయ కనెక్షన్లకు బిగిస్తున్నామని చెప్పి పైలట్ ప్రాజెక్ట్ గా పోలాకి మండలంలోనే గత ప్రభుత్వ హయాంలో బిగించారు. ప్రస్తుత ప్రభుత్వం గృహ వినియోగదారుల నుంచి వ్యతిరేకత రావటంతో ముందుగా వాణిజ్య వ్యాపార కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నది. వీటితో అధిక బిల్లులు వస్తున్నాయని రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపారులు ఆందోళన వ్యక్త పరస్తున్నారు. భవిష్యత్తులో విద్యుత్ వినియోగ డిమాండ్ సమయాలను బట్టి ఛార్జీలు వసూలు చేసేందుకే స్మార్ట్ మీటర్లను బలవంతాన బిగిస్తున్నారని తెలిపారు. విద్యుత్ కావాలంటే మొబైల్ ఫోనుకి రీఛార్జ్ చేసినట్లే రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. రీఛార్జ్ డబ్బులు అయిపోయిన క్షణంలో విద్యుత్ కనెక్షన్ కట్ అవుతుందని తెలిపారు. ఆదానీ కంపెనీతో గత ప్రభుత్వం కుదుర్చుకున్న సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో ఆదానీ పాలకులకు ముడుపులు ఇచ్చి ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేసేలా ప్రభావితం చేశారని అమెరికన్ కోర్టులో వ్యాజ్యం నడుస్తున్న సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు. ఈ ఒప్పందాన్ని రద్దు చేయకపోతే భవిష్యత్తులో మరింత భారం ఛార్జీల రూపంలో వినియోగదారులపై పడుతుందని తెలిపారు. ఎన్నికలకు ముందు యీ స్మార్ట్ మీటర్లు బద్దలు కొట్టమని చెప్పిన లోకేష్ ప్రస్తుతం మంత్రి హోదాలో స్మార్ట్ మీటర్ల బిగింపును అడ్డుకున్న ప్రజల వీపులు బద్దలు కొట్టిస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన తప్పుడు ఒప్పందాలు రద్దు చేస్తామన్న చంద్రబాబు మోదీ మిత్రుడు ఆదానీ పట్ల మెతక వైఖరి వహించటం రాష్ట్ర ప్రజలకు ద్రోహం చేయటమేనని విమర్శించారు. సంస్కరణల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచితే గతంలో ప్రజాగ్రహం వల్ల పది సంవత్సరాలు అధికారం కోల్పోయిన సందర్భం పునరావృతం అవుతుందని హెచ్చరించారు. నరసన్నపేట నియోజకవర్గ ప్రజావేదిక ప్రతినిధులు ఆర్. సురేష్ బాబు, కాల నర్సింహులు, తలసముద్రం రాజారావు, తోట రాజన్న, ఎమ్. నీలరాజు, టి. మోహనరావుల నాయాకత్వంలో ఈ కార్యక్రమంలో నరసన్నపేట, పోలాకి మండలాల నుంచి వివిధ ప్రజా సంఘాల నాయకులు, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



**పలాస, ఆగస్టు 5, మేజర్‌న్యూ:** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పలాస మండల జర్నలిస్టుల సంఘ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిమాండ్స్ డేలో భాగంగా మంగళవారం పలాస ఆర్డిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం దాటిన జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాత ఎక్రిడేషన్ కార్డుల కాలవ్యవధి పొడిగించకుండా వాటి స్థానంలో కొత్త అక్రిడేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు.రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడేషన్ కమిటీలలో జర్నలిస్టు యూనియన్ లకు ప్రాతినిధ్యం కల్పించాలని,జర్నలిస్టులకు హెల్త్ స్కీమ్ మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలన్నారు.ప్రమాద భీమా పథకం తక్షణమే అమలు చేయాలని,జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్న కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయాలని కోరారు.విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత్రికేయుల పింఛన్లను మన రాష్ట్రంలో ప్రారంభించాలని కోరారు. జర్నలిస్టులపై దాడుల నేపథ్యంలో యాంటీ ఎటాక్ కమిటీలు పునరుద్ధరించాలని,గతంలో లాగా రైల్వే పాస్ లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం ఆర్డీవో కార్యాలయం ఏఓ ప్రకాశరావు కు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జర్నలిస్టులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ధనేశ్వర.మహరణ,అంది. రామకృష్ణ,వంకల రాజారావు,దేవ విశ్వేశ్వర రావు (నాని), కొంచాడ.రవిశంకర్,చెరుకుపల్లి. నాగార్జున(నేతాజీ),గుంట.సుభాష్ చంద్ర బోస్,రుక్మాంగ దొర(జగన్), రాజేంద్రప్రసాద్ సురో,శర్వాన.రమేష్ రవి,మోస.కుమార్ స్వామి,పల్లి కృష్ణ,పైల.గణేశ్వరరావు,ఎం కూర్మారావు,బవిరి. వెంకటరమణ, వాసు,పల్లి.కృష్ణమూర్తి, రత్నాల.రమేష్,చిత్రాడ.మేఘన సాయి,సింహాచలం, దినేష్ పండా, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

### భావనపాడు తీరంలో

## ముగ్గురు యువకులు గల్లంతు









**సంతబొమ్మాళి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** మండలంలో భావనపాడు సముద్రం తీరంలో స్నానానికి దిగి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. ఈ సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే వజ్రపుకొత్తూరు మండలం పూడికి జగన్నాధపురం కు చెందిన తిమ్మల జస్వంత్, మడివానిపేటకు చెందిన దున్న దుర్యోధన(18), పలాస మండలం టెక్కలి పట్నంకు చెందిన రాయల రాజేష్ స్నేహితులు. వీరు కలిసి సరదాగా గడిపేందుకు భావనపాడు తీరానికి వెళ్లారు. మధ్యాహ్నం విందు చేసుకున్నారు. అనంతరం సముద్రంలోకి దిగారు. అలల తాకిడికి జస్వంత్, దుర్యోధన, రాజేష్,గల్లంతయ్యారు. వెంటనే ఒడ్డునున్న మత్స్యకారులు బంధువులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో భావనపాడు మెరిన్ పోలీసులు స్థానిక మత్స్యకారులు సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. అయినా గల్లంతైన వారి అచూకీ లభ్యం కాలేదు. భవనపాడు తీరానికి గల్లంతయిన యువకులు తల్లిదండ్రులు చేరుకొని గుండెలు పగిలేలా కన్నీరు మున్నీరై రోదిస్తున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం గాలికి!

**- వినతిపత్రాలతో ఆవేదన**

**- ఏపీయూడబ్ల్యూజే పిలుపుతో**

**- 17 మండలాలలో ఆందోళన**



**శ్రీకాకుళం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** జర్నలిస్టులకు అక్రిడిటేషన్ పునరుద్ధరణ, కొత్తవారికి మంజూరు, వీటితో ముడిపడిన ఆరోగ్యశ్రీ పథకం అమలులో అవకతవకలు, వయోధిక జర్నలిస్టులకు పింఛను, ప్రమాద భీమా వంటే డిమాండ్లతో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఉదయం జిల్లాలోని వివిధ మండలాల్లో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో ఆందోళన వ్యక్తం చేశారు. తహసీల్దార్లకు, ఇతర అధికారులకు తమ డిమాండ్ల పరిష్కరించడానికి వీలుగా వినతి పత్రాల సమర్పించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కేంద్రాలతో పాటు, మొత్తం 17 మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమం జరిగిందని ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నల్లి ధర్మారావు ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆరేళ్ల నుంచి పాత వారి అక్రిడిటేషన్లు పొడిగిస్తున్నారు తప్ప, అర్హత గల వారికి కొత్తగా ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ఈ కార్డుతో ముడిపడే ఉన్నాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ అమలులోనూ చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఆరోగ్యశ్రీ, హెల్త్ కేర్ ట్రస్ట్, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వయస్సు, అనుభవం ప్రతిపదికన కొన్ని రాష్ట్రాల్లో ఆరు నుంచి 15 వేల రూపాయల వరకు జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పింఛన్లు ఇస్తున్నాయని గుర్తు చేస్తూ, మన రాష్ట్రంలోనూ ఈ విధానం అమలు చేయాలని కోరారు. ప్రమాద బీమా పథకం జర్నలిస్టులకు ఎంతో అవసరం అని, గతంలో రాష్ట్ర ప్రభుత్వమే సగం ప్రీమియం భరించేదని గుర్తు చేశారు. ఈ పథకాన్ని పునరుద్ధరించాలని ధర్మారావు కోరారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రైతు ఇవ్వాలని, కొన్ని జిల్లాల్లో మంత్రులు, కలెక్టర్ల ప్రత్యేక చొరవతో ఈ సదుపాయం అందుబాటులో ఉందని చెప్పారు. అనేక లొసుగులతో, ప్రభుత్వ మార్గదర్శక సూత్రాలకు విరుద్ధంగా ప్రైవేటు విద్యాసంస్థల వ్యవహరిస్తున్నా, కొన్ని జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు జారీ చేస్తున్నా, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఖాతరు చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు, హౌస్ బిల్డింగ్ సొసైటీ లేని ప్రాంతాల్లో అర్హత గల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లభించడం లేదని చెబుతూ, దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కుటుంబాలకు కూడా ఓట్లు ఉంటాయని ప్రజాప్రతినిధులు గమనించాలని ధర్మారావు కోరారు. కేంద్ర ప్రభుత్వం గతంలో రైల్వే టికెట్లలో 50% రాయితీ ఇచ్చేదని, ప్రస్తుత ప్రభుత్వం అది రద్దు చేసిందని, దాన్ని కూడా పునరుద్ధరించాలని కోరారు.

# ఘనంగా మాజీ కౌన్సిలర్ గొలగాని నరేంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

## 50 మంది పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ



**భీమునిపట్నం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** భీమిలి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ , జీవీఎంసీ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు గొలగాని నరేంద్ర కుమార్ జన్మదిన వేడుకలు భీమిలి పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2 వ వార్డు కార్పోరేటర్ శ్రీమతి గాడు చిన్ని కుమారిలక్ష్మీ హాజరయ్యారు. ముందుగా ఆమె నరేంద్ర ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న గొలగాని నరేంద్ర కుమార్ మంచి వ్యక్తి అని, నలుగురుకు సహాయం చేసే గుణం ఉందనీ చెప్పారు. అంతేకాకుండా టీడీపీ పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని అన్నారు. తెలుగు దేశం పార్టీలో ఆయన ఇంకా ఉన్నత శిఖరాలను అందుకోవాలనీ, అతని ఆశయాలు నెరవేరాలనీ చెప్పారు. అంతేకాకుండా ఆయన కష్టపడి పనిచేస్తారనీ ప్రజా సమస్యల ను తీర్చడంలో ఎప్పుడూ ముందుంటారనీ తెలిపారు. నరేంద్ర కుమార్ ఆనందకరమైన జన్మదినోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని, ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొందాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్ధిస్తున్నానని అన్నారు. గొలగాని నరేంద్ర కుమార్ మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా ఇంతమంది ఆశీర్వాదాలు నాకు ఉన్నందుకు చాలా గర్వంగా ఉందనీ చెప్పారు. నా పై అభిమానం ఉండి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు. భీమిలి నియోజకవర్గ శాసనసభ సభ్యులు గంటా శ్రీనివాసరావు నాయకత్వం లో పనిచేయడానికి నేను ఎల్లవేళలా ముందుంటాననీ చెప్పారు. అనంతరం 50 మంది పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సింగపూర్ రాజు, గాడు సన్యాసినాయుడు, కనకల అప్పలనాయుడు, కంచెర్ల కామేష్, గరే సదానంద్, జి. పోలిరాజు, కాసరపు పెద్ద ఎల్లాజీ, చిన్న ఎల్లాజీ, డి. సిద్దార్థ వర్మ, గాడు ఆనంద్, ఏ. గురనాధరావు, సంకురుబోతు కొండబాబు, ఆవాల సూరిబాబు, నకెళ్ళ చిన్న, పుర ప్రజలు కందుకూరి అరవింద్, రేలంగి చిన్నబాబు, అత్తిలి సత్యనారాయణ, మార్గాన అప్పారావు, రేగాని రవి, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణదారులకు భవన నిర్మాణాలపై అవగాహన కల్పించండి



**విశాఖపట్నం, ఆగష్టు 5, మేజర్‌న్యూస్:** భవన నిర్మాణదారులు భవనాలు నిర్మాణ పనులు చేపట్టినప్పుడే వారికి ఇచ్చిన ప్లాన్ ప్రకారం నిర్మాణ పనులు చేపట్టేలా పూర్తి అవగాహన కల్పించినట్లయితే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులే రావని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ 2వ జోన్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ కె.కనకమహాలక్ష్మితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ భవనాలు నిర్మాణ పనులు చేపట్టినప్పుడు నిబంధనల ప్రకారం భవనాల నిర్మాణం చేపట్టేలా భవన నిర్మాణాదారులకు అవగాహన కల్పించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. జీవీఎంసీ స్థలాలను గుర్తించి అవి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు , ప్లానింగ్ కార్యదర్శులు వారు చేపడుతున్న పనులు పై శ్రద్ధ వహించి విధులు నిర్వహించాలన్నారు. ప్రతిరోజు ప్లానింగ్ కార్యదర్శులు వార్డు సచివాలయాల పరిధిలో పర్యటిస్తూ ఆక్రమణలు, అనధికార కట్టడాలను నిరోధించడంతోపాటు ప్లాన్ ప్రకారం నిర్మాణ పనులు చేపడుతున్నది లేనిది పర్యవేక్షించాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ ,ప్రైవేటు స్థలాలను గుర్తించాలని, భవన నిర్మాణదారులు నూతన నిర్మాణాలు చేపట్టినప్పుడు ఆ భవనానికి గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డుపై భవన నిర్మాణ వ్యర్థాలు, మెటీరియల్ వెయ్యకుండా చూడాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.

పారిశుద్ధ్య విభాగం: మెకానికల్ విభాగము నుండి పారిశుద్ధ్య కార్మికుల కు పుష్ కార్డుల పంపిణీ ఏ విధంగా చేస్తున్నారని కమిషనర్ ఆరా తీశారు. పుష్ కార్డులు పూర్తిస్థాయిలో వినియోగపడేలా ఏ విభాగంలో పుష్కార్టులు గుట్టలగా ఉంచకుండా పారిశుధ్య కార్మికులకు చేరాలని, పాత పుష్కార్టులను మరమ్మతులు చేపట్టి వెంటనే అవి వినియోగపడేలా కార్మికులకు అందించాలని ఆదేశించారు. వ్యర్థాలు ఎక్కువగా ఉన్న జివిపి (గార్బేజ్ వల్ల పాయింట్) ప్రదేశాలను గుర్తించి వాటిని తరచుగా మారుస్తూ పూర్తిగా తొలగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జోనల్ పరిధిలో ఎన్ని చికెన్ దుకాణాలు ఉన్నాయని వాటి నుండి వచ్చే వ్యర్థాలపై ఆరా తీస్తూ చికెన్ వ్యర్థాలు కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ కు తరలించాలని తరలించే ఆ వాహనాలకు జిపిఎస్ సిస్టం అమర్చాలని ఆదేశించారు. వర్షాకాలన్నీ దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా స్ప్రేయింగ్, ఫాగింగులతో పాటు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన లను వార్డ్ కార్పొరేటర్ ను భాగస్వామ్యం చేస్తూ పనులు చేపట్టాలన్నారు.

## స్టాండింగ్ కమిటీ ఎన్నికల కు జనసేన కార్పొరేటర్

# పీతల మూర్తి యాదవ్ దూరం

### పత్రిక ప్రకటనలో వెల్లడించిన జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్



**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో జనసేన కార్పొరేటర్లు కు మూడు స్థానాలు ఇవ్వాలని కోరిన అవకాశం దక్కలేదని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆవేదన వ్యక్తంచేశారు.దీనితో బుధవారం జరిగే స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు అతను దూరంగా ఉంటున్నట్లు మంగళవారం ప్రకటన ద్వారా తెలుయజేశారు. చివరకి ఒక్క స్థానమైన ఇవ్వాలి తెలుగుదేశం ప్రభుత్వంను కోరిన అది ఇవ్వలేదని అసహనం వ్యక్తం చేశారు. గత స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూడా జనసేన కి మొండి చెయ్యి ఇచ్చారని, ఇప్పుడు జరిగే ఈ జీవీఎంసీ కౌన్సిల్ కి ఆఖరి స్టాండింగ్ కమిటీ ఎన్నికలు...ఇప్పుడు కూడా ఖాళీ చెయ్యి చూపించారన్నారు. జనసేన కు స్టాండింగ్ కమిటీ లో సముచిత స్థానం ఉంటే కనీస నగర అభివృద్ధి పనులకు,ప్రజా సేవలకు అవకాశం ఉండేదని,ఇప్పుడు ఆ అవకాశం లేకుండా పోయిందిని తెలిపారు. 14 మంది జనసేన కార్పొరేటర్లో ఒక్కరికైనా స్టాండింగ్ కమిటీ లో అవకాశం కల్పిస్తే జనసేన పక్షం కు సముచిత గౌరవం కూటమిలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చి ఉంటే బాగుండేదని అన్నారు. కానీ ఏ విధంగా ప్రాధాన్యత ఇవ్వక పోగా...నామినేషన్ వేసిన వారిని కూడా విత్ డ్రా చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ పరిస్థితి కి చింతిస్తూ ఒక నైతిక కార్పొరేటర్ గా జనసైనికుడి గా రేపటి స్టాండింగ్ కమిటీ ఎన్నికకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నానట్లు కార్పొరేటర్ మూర్తి యాదవ్ పేర్కొన్నారు.ఇదే సమయంలో విశాఖలో జనసేన పార్టీ అభివృద్ధికి విఘాతం కలిగే చర్యలను అధిష్టానం దృష్టిలో పెడతానని తెలిపారు.

## ప్రకృతి వాని పాలములో సీసీ కాలువ నిర్మాణానికి శంకుస్థాపన



**ఆనందపురం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం తర్లువాడ పంచాయతీ పరిధిలోని ప్రకృతివానిపాలెం గ్రామంలో సుమారు రూ.6 లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించనున్న సిమెంట్ కాంక్రీట్ (సీసీ) కాలువ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. గ్రామంలో నీటి పారుదల సమస్యలను పరిష్కరించేందుకు ఈ నిర్మాణం ఎంతో ఉపయోగపడనుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, మాజీ సర్పంచ్ మజ్జి వెంకట్రావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు, బంకు రాజు, వైస్ సర్పంచ్ పిల్లా సూరిబాబు, వార్డు సభ్యుడు అక్రమాని అధినారాయణ, గ్రామస్థులు పల్లె రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక



**భీమునిపట్నం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎస్సి ద్వితీయ సంవత్సరం చదువుతున్న పల్లంటి దుర్గాప్రసాద్ 10 కిలోమీటర్ల రేస్ వాకింగ్ లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ పి. గౌరీ శంకర్ తెలిపారు. ఈ ఎంపిక పోటీలు జిల్లా స్థాయిలో జులై 27, 28వ తేదీలలో ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్ లో జరగగా దుర్గాప్రసాద్ ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనాడు. ఈ విద్యార్థి ఆగస్టు 9,10,11 తేదీలలో బాపట్ల జిల్లా చీరాలలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన నున్నాడు. ఉత్తమ క్రీడా ప్రతిభను కనబరిచిన దుర్గాప్రసాదును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.పి. సురేఖ ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చీడి విష్ణుమూర్తి , ఐ క్యూ ఏసీ కోఆర్డినేటర్ బి. ప్రసాద్ రావు, హెచ్. ఓ.డి.డాక్టర్ కే.విద్యాసాగర్ మరియు ఇతర అధ్యాపకులు అభినందించారు.

# సిబ్బంది ఆరోగ్య భద్రతపై సీపీ ఫోకస్..!






- 2700 మంది పోలీసు సిబ్బందికి అన్ని రకముల వైద్య పరీక్షలకు ఏర్పాట్లు
- కేజీహెచ్ వైద్యులతో సీపీ సమీక్ష

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖ నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి చొరవతో,కేజీహెచ్ ఆసుపత్రి సూపరంటెండెంట్,ఆంధ్ర మెడికల్ కాలేజీ మరియు ఇతర వైద్యుల సహకారంతో యాన్యువల్ హెల్త్ చెకప్-2025వ సంవత్సరానకు గానూ నగర పోలీసు సిబ్బందికి మంగళవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 2700 మంది పోలీసు సిబ్బందికి అన్ని రకముల వైద్య పరీక్షలు ఈనెల ఆఖరులోగా ప్రతి రోజూ 150 మందికి మెడికల్ చెక్ అప్ చేయుటకు తగు ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఉదయం మెడికల్ చెక్ అప్ కోసం సుమారు 150 మంది సిటీ పోలీస్ సిబ్బంది హాజరై వివిధ ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ కేజీహెచ్, విశాఖపట్నం సిటీ పోలీస్ కు వైద్య పరమైన అన్ని సేవలను పూర్తిస్థాయిలో అందిస్తున్నారని, 2024 సంవత్సరంలో వార్షిక మెడికల్ చెక్ అప్ చేయనప్పుడు విశాఖపట్నం సిటీ పోలీస్ వారికే కాకుండా వారి యొక్క కుటుంబ సభ్యులకు కూడా మెడికల్ చెక్ అప్ చేయడానికి పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందించారని, ఈ మెడికల్ టెస్ట్ వల్ల చాలా మంది పోలీస్ సిబ్బందికి వారి యొక్క కుటుంబ సభ్యులకు ముందుగా తెలియని వ్యాధులను మొదటి దశలో గుర్తించి తద్వారా వారి యొక్క ఆరోగ్యము మరింతగా క్షీణించకుండా అరికట్టగలిగామని, సిబ్బంది పూర్తిస్థాయిలో కోలుకోవడానికి మరియు వారి యొక్క కుటుంబము ఆరోగ్య సమస్యలతో ఆర్థికపరమైన ఇబ్బందులు పడకుండా ఉండడం జరిగిందని తెలియజేశారు, ఈ సంవత్సరము కూడా పోలీసు సిబ్బందికి తాను స్వతహాగా వైద్య విద్య అభ్యసించిన వ్యక్తిగా మరికొన్ని అదనపు పరీక్షలు కూడా చేయవలసిందిగా కేజీహెచ్ వారికి సహాయం కోరం.పోలీసు కుటుంబ సభ్యులకు,ఎటువంటి సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన నెంబర్ 7995095799 నెంబరుకు తెలియపరచమని సిపి గారు మరోమారు తెలిపారు.ఈ మెడికల్ పరీక్షలు ప్రతిరోజు ఉదయము 09:00 గంటల నుంచి ఆరోజు పరీక్షలు పూర్తయ్యే వరకు జరుగుతాయని ప్రభుత్వ శెలవు దినాలలో మెడికల్ పరీక్షలు నిర్వహించరని, ముఖ్యముగా సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో ఈ పరీక్షలు పూర్తి చేయడానికి అవసరమైన దానికంటే ఎక్కువ మంది వైద్య సిబ్బందిని, పోలీస్ శాఖ తరవున ఒక ప్రత్యేకమైన టీంను సీపీ చొరవతో ఏర్పాటు చేశారు. కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్) సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి మరియు డాక్టర్ సంధ్యారాణి ప్రిన్సిపల్ ఆంధ్ర మెడికల్ కాలేజ్, డాక్టర్ రాధాకృష్ణ డిప్యూటీ సూపరిండెంట్ కేజీహెచ్, మరియు డాక్టర్ శ్రీహరి సిఎస్సార్ఎంఓ కే.జి.హెచ్, ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మల్కాపురం పోలీసులు పనితీరు భేష్..

## గంటల వ్యవధిలో మిస్సింగ్ కేసును చేదించిన మల్కాపురం పోలీసులు




(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

ఇటీవల కాలం లో మల్కాపురం పోలీసులు తమదైన శైలిలో విధి నిర్వహణలో సత్తా చాటుకుంటున్నారు.వరుస గా బెల్ట్ దుకాణాలు దగ్గర నుండి కేసుల్లో పురోగతి వరకు సాధించారు. తాజాగా మల్కాపురం శ్రీహరిపురం గ్రామానికి చెందిన మహిళ ఇంట్లో తగాదాల కారణంగా ఎవరికీ చెప్పకుండా ఇద్దరు ఆడపిల్లల ను తీసుకొని భార్య అదృశ్య మైంది.దీనితో భర్త మల్కాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మల్కాపురం పోలీసులు టెక్నాలజీ సహాయంతో మిస్సింగ్ కేసులు చేదించి ఆమెను పోలీస్ స్టేషన్ కి తీసుకొవచ్చి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిస్సింగ్ అయిన మహిళను పట్టుకు రావడంతో బాధితులు మల్కాపురం పోలీసుల పనితీరు మరోసారి రుజువు చేశారు.మల్కాపురం పోలీసులు నిబద్ధత పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

## 25 నుంచి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

శాఖ కార్యకలాపాలను విస్తృతం చేశామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అదనంగా ఆర్థిక భారం పడుతున్నప్పటికీ రేషన్ దుకాణాలను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు కోట్ల మందికి రేషన్ సరకులు అందజేస్తున్నామని, దీపం-2 పథకంలో భాగంగా కోటి మందికి లబ్ధి చేకూరుస్తున్నామని పేర్కొన్నారు. నెలలో 15 రోజుల రేషన్ దుకాణాల ద్వారా నాణ్యమైన సరకులు అందిస్తున్నామని, 65 ఏళ్ల దాటిన వృద్ధులకు, వికలాంగులకు నెలాఖరున ఇంటి వద్దకే తీసుకెళ్లి రేషన్ అందజేస్తున్నామని స్పష్టం చేశారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందజేస్తున్నామని, రాయితీ సొమ్ము వెనువెంటనే జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు దేశంలోనే మొదటిగా ఎన్.టి.ఆర్. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా డిజిటల్ వాలెట్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురాబోతున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. దీనిలో భాగంగా గ్యాస్ సిలిండర్ ధరకు తగ్గట్టుగా రూ.851 విలువ గల ప్రత్యేక కూపన్ లు ఇస్తామని, దాని ద్వారా వారు బుకింగ్ చేసుకుంటారని చెప్పారు. ఈ విధానం విజయవంతం అయితే కోటి మందికి డైరెక్టు పేమెంట్ చేసే విధానాన్ని అంతటా అమలు చేస్తామని పేర్కొన్నారు.

కాగా ఉమ్మడి విశాఖపట్నం పరిధిలోని ఏజెన్సీ ప్రాంత క్షేత్రస్థాయి పర్యటనలో అనేక విషయాలు తమ దృష్టికి వచ్చాయని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. పాడేరు, అనంతగిరి పర్యటనలో ప్రజా పంపిణీ వ్యవస్థపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు. అయితే కొండవాలు ప్రాంతాల్లో రేషన్ దుకాణానికి మూడు కిలో మీటర్ల దూరం దాటిన గ్రామాల్లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, వాటిని అధిగమించేందుకు ఇప్పటికే 69 సబ్ డిపోలను అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. జీసీసీ ద్వారా వివిధ గిరిజన ఉత్పత్తులను 29,500 రేషన్ దుకాణాల ద్వారా తక్కువ ధరకు విక్రయిస్తామని చెప్పారు. గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ కల్పిస్తామని మంత్రి ఉద్ఘాటించారు.

ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రజలకు మరింత నాణ్యమైన రీతిలో సేవలను అందించేలా కార్యాచరణ రూపొందించామని, దానిలో భాగంగా ఈనెల 25వ తేదీన పండగ వాతావరణంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే రేషన్ తీసుకుంటున్న అందరితో పాటు కొత్తవారికి కూడా ఈ కార్డులను అందజేస్తామని చెప్పారు. సాంకేతిక సాయంతో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఈ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు. ప్రజలకు మరింత నాణ్యమైన సేవలను అందించేందుకు సమష్టి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## వీఎంఆర్డీఏ డెక్‌లో యూరప్ విశ్వవిద్యాలయం

కమిషనర్ కెఎస్ విశ్వనాథన్‌తో జార్జియా నేషనల్ యూనివర్సిటీ ప్రతినిధులు మంగళవారం సాయంత్రం ఒప్పందం కుదుర్చుకున్నారు. జార్జియాన్ నేషనల్ యూనివర్సిటీ కో- ఇన్వెస్టర్ చిరాగ్ వఘేలా, ఇండియా ఆపరేషన్స్ డైరెక్టర్ వివేకానంద మూర్తి, సలహాదారుడు విన్నీ పాత్రో , వీఎంఆర్డీఏజాయింట్ కమిషనర్ రమేశ్, కార్యదర్శి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ స్థాయి సంఘం ఎన్నికల ఓటింగ్ విధానంపై కార్పొరేటర్లకు అవగాహన






**విశాఖపట్నం, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** వీఎంసీలో ఆగస్టు 6 వ తేదీన అనగా బుధవారం జరుగబోవు 10 మంది స్థాయి సంఘం సభ్యుల ఎన్నికల విధానంపై కార్పొరేటర్లకు అవగాహన కల్పించడం జరిగిందని జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ పేర్కొన్నారు. మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ స్థాయి సంఘం సభ్యుల ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ పై కార్పొరేటర్లకు అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా అదనపు కమిషనర్లు సంయుక్తంగా స్థాయి సంఘం సభ్యులు ఎన్నికల పై ఓటింగ్ వేసే విధానాన్ని కార్పొరేటర్లకు వివరించారు. ఆగస్టు 6 వ తేదీ బుధవారం నిర్వహించే స్థాయి సంఘం ఎన్నికల నియమావళి విధానం ప్రకారం భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలు జరుగుతాయని, ఓటు హక్కుని వినియోగించుకునే కార్పొరేటర్లు తప్పనిసరిగా తమ వెంట ఫోటో ఐడెంటి కార్డు ను తీసుకురావాలని, దానిని పోలింగ్ కేంద్రంలోకి వెళ్లే ముందు పోలింగ్ స్టేషన్ బయట ఉన్న ఓటర్ ఐడెంటిఫికేషన్ అధికారి వద్ద ఐడి కార్డును చూపించిన పిదప ఓటర్ స్లిప్పు తీసుకొని పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించాలన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఎటువంటి పెన్నులు, పెన్సిల్లు, మార్కర్, పిన్నులు, డిజిటల్ వాచీలు, సెల్ ఫోన్లు తో పాటు ఏ ఇతర ఎలక్ట్రికల్ పరికరాలు అనుమతించబడవని, వాటిని ప్రత్యేక కౌంటర్ వద్ద జమ చేయాలన్నారు. బ్యాలెట్ పేపర్లో అభ్యర్థికి ఎదురుగా ఉన్న గడిలో ఓటర్ మార్కును వేయాలని, స్థాయి సంఘం సంఘం 10 మంది సభ్యుల్ని ఎన్నుకోవాల్సి ఉన్నందున ఒక ఓటరు 10 ఓట్లు మాత్రమే వేయాలని , అంతకన్నా ఎక్కువ ఓట్లు వేసిన ఎడల ఆ బ్యాలెట్ చెల్లదన్నారు. స్థాయి సంఘం ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఉదయం 9: 45 నిమిషాలకు బ్యాలెట్ బాక్సులు సీల్ వేసే కార్యక్రమానికి హాజరు కావాలని అలాగే మధ్యాహ్నం 2:00 గంటలకు పోలింగ్ ముగిసిన వెంటనే అనగా 2:05 నిమిషాలకు బ్యాలెట్ బాక్సు సీలు వేసే సమయంలో కూడా అభ్యర్థులు హాజరు కావలసి ఉంటుందన్నారు.

## గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టి పడాలి

**ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**



**సీతంపేట, ఆగస్టు 5, మేజర్ న్యూస్ :** ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఉట్టిపడేలా నిర్వహిస్తామని సీతంపేట, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం ఐటీడీఏ సెక్టోరల్ అధికారులు, పోలీస్ అధికారులతో ప్రపంచ ఆదివాసి దినోత్సవ ముందస్తు ఏర్పాట్లపై సమావేశాన్ని ఎస్.ఆర్ శంకరన్ మీటింగ్ హాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. శోభాయాత్రలో గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడాలని అన్నారు. శోభాయాత్రలో ఆయా గిరిజన జాతులకు చెందిన నృత్యాలను ప్రదర్శించాలని అన్నారు. అడవితల్లి విగ్రహానికి రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దాలని అన్నారు. అన్ని శాఖలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. గిరిజన ప్రజలతో మరియు విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆదివాసి దినోత్సవ సంబరాలకు విచ్చేసిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. త్రాగునీరు సదుపాయం కల్పించాలని అన్నారు. మధ్యాహ్న భోజనంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఉత్సవాల్లో భాగంగా ఎటువంటి ఆటంకాలు జరగకుండా పోలీసు వారు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట, ఐటిడిఏ పరిధిలోని నాలుగు మండలాల గిరిజన ప్రజలతో సీతంపేట ఐటిడిఏలోని ఎన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో ఆగస్టు 9వ తేది ఉదయం 9 గంటలకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. అదే విధంగా శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి సీతంపేట ఐటిడిఏ పరిధిలో ఉన్న 16 మండలాల గిరిజన ప్రజలతో పాతపట్నంలోని మార్కెట్ యార్డు ఆవరణలో ఆగస్ట్ 9వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, ఈఈ కుమార్, ఏవో సునీల్, సిఐ చంద్రమౌళి, ఎస్సై అమ్మనరావు, పీహెచ్ఓ గణేష్, డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, డిప్యూటీ డిఎంహెచ్ వో విజయపార్వతి ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**తహసిల్దార్‌కు వినతి అందించిన ఏజెన్సీప్రెస్ క్లబ్ ప్రతినిధులు.**



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 5,(మేజర్ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. శ్రీనివాసరావు, బేత కుమార్ లు మంగళవారం తాసిల్దార్ ఎన్. శేఖరం కు వినతిని అందజేశారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ...ఆగస్టు 5 న జర్నలిస్టుల కోర్కెల దినం కార్యక్రమం నిర్వహించామన్నారు. పాత అక్రిడిటేషన్ల గడువును పొడిగించకుండా, రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడిటేషన్లు వెంటనే ఇవ్వాలని, రాష్ట్ర, జిల్లా స్థాయి, అక్రిడిటేషన్ కమిటీలలో జర్నలిస్టుల యూనియన్స్ కు ప్రాతినిధ్యం కల్పించాలని, వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలని, స్కీం అమలులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ఒక త్రైపాక్షిక పర్యవేక్షక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని, విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛను పథకాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ప్రేమానంద్, టీవీ9 శ్రీనివాసరావు, పెంటయ్య, నాని, కిషోర్, రాజా, కిరణ్ కుమార్, కే.వెంకట్రావు,ఎన్. శంకర్రావు, రవికుమార్, ఏ ఎస్ ఎం రాజు,పాల్గొన్నారు.




## సీజనల్ వ్యాధుల పట్ల ఆశా కార్యకర్తలకు సూచనలు



**కురుపాం, ఆగస్టు 5, మేజర్ న్యూస్ :** తల్లిపాలు వారోత్సవాలు గురించి, ఈనెల 12వ తారీఖున జరగబోయే డి వార్మింగ్ డే మరియు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు గుర్చి పలు సూచనలు ఆశా కార్యకర్తలకు ఇచ్చారు. ఆశా డే మీటింగ్‌లో పాల్గొని పిల్లలకు పూర్తి రోగ నిరోధక శక్తి ఎలా వస్తుంది, ఇమినేషన్ షెడ్యూల్, మదర్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ కార్డులు వాడకం, ఆర్‌సిహెచ్ పోర్టల్ లో గర్భిణీ స్త్రీల నమోదు, శిశు మరణాల రేట్లు ఎలా తగ్గించాలి అన్నదానిపై ఆశాలకు వివరించారు. అలాగే ఈ ఆశా యాప్ మరియు సర్వీస్ అప్డేట్ పర్యవేక్షణ గురించి ఆశా వర్కర్ లకు వివరించారు. ప్రతి ఒక్క ఆశా వర్కర్ వాళ్ల వాళ్ల ఊర్లో ఫీవర్ సర్వేలు ఎలా జరుగుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు, హాస్పిటల్ కి వచ్చిన ప్రతి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్యాధికారిని డాక్టర్ ప్రజ్ఞ, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ యం లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు గ్రామాలలో పొలం పిలుస్తుంది




**సీతానగరం, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** మండలంలో కొత్తవలస . బగ్గందొరవలస గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎస్. అవినాష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరి గట్లపై కంది విత్తనాలు వేయడం వల్ల మంచి ఆదాయం పొందవచ్చని, ఇది వరి పంటకు ఎలాంటి హాని కలిగించకుండ, గట్ల స్థలాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకునే ఒక మంచి పద్ధతని ,ఈ విధానం ద్వారా, రైతులు అదనపు ఆదాయాన్ని సంపాదించడంతోపాటు, నేల కోతను కూడా తగ్గించవచ్చని రైతులకు తెలియచేసి వరి గట్లపై కంది విత్తనాలు వేయించారు. అదే విధంగా వరిలో ఎరువుల యాజమాన్యం వరి పంట దిగుబడిని బాగా ప్రభావితం చేస్తుందని,సరైన మోతాదులో ఎరువులు వేయడం వలన పంట ఆరోగ్యంగా పెరుగుతుందని మరియు మంచి దిగుబడి వస్తుందని,రసాయన ఎరువులతో పాటుగా సేంద్రియ లేదా జీవన ఎరువులను ఉపయోగించడం సమగ్ర పోషక యాజమాన్యంలో ముఖ్యమైన అంశమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు: హరి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 5, మేజర్ న్యూస్ :** ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.హరి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలను ప్రారంభించారు. రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) ఆదేశాల మేరకు ఈనెల 4 నుంచి 10వ తేదీ వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ వారోత్సవాలను చేపడుతున్నామని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించకుండా వాహనాలు నడపాలని అన్నారు. అలాగే ఈనెల 11 నుండి 17 వరకు రోడ్లపై ఓవర్ స్పీడింగ్ వారోత్సవాలను చేపడుతున్నామని అన్నారు. అలాగే ఈనెల 18 నుండి 24వ తేదీ వరకు హెల్మెట్లు లేకుండా డ్రైవింగ్ చేసే వారి పైన వారోత్సవాలను చేపడుతున్నామని అన్నారు. హెల్మెట్లు లేకుండా డ్రైవింగ్ చేస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకునేందుకు వెనుకాలబోమని ఆయన అన్నారు. అంతే అంతే కాకుండా ఈనెల 25 నుంచి 31వ తేదీ వరకు ద్విచక్ర వాహనదారులపై బ్లాక్ స్పాట్స్ ఎన్ఫోర్స్మెంట్ పై చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. ఈ మేరకు ద్విచక్ర వాహనదారులు డ్రైవర్లు తగిన మేరకు రోడ్లపై తమ వాహనాలను జాగ్రత్తగా నడపగలరని ఆయన అన్నారు. లేనిపక్షంలో చట్టం తన పని తాను చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ బి.శివప్రసాద్, తదితరులు ఉన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి: రఘు




**పార్వతీపురం, ఆగస్టు 5, మేజర్ న్యూస్ :** బందలుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి ఆరోగ్య కార్యక్రమంపై వైద్య సిబ్బంది దృష్టి పెట్టాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా కృషి చేయాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఘు సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం బందలుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన ప్రతి ఆరోగ్య యాప్ లపై వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. తద్వారా ప్రజలకు పూర్తి స్థాయిలో వైద్య సేవలు అందించి, అవగాహన కల్పించాలన్నారు. ఎప్పటికప్పుడు గర్భిణీలు, శిశువులలో అనారోగ్య లక్షణాలను వెంటనే గుర్తించాలని, ఫలితంగా ప్రమాదకర స్థితికి చేరకుండా జాగ్రత పడవచ్చన్నారు. తల్లిపాలు ప్రాముఖ్యత గురించి వివరిస్తూ అవసరమైన పోషకాలు విటమిన్లు ఉంటాయని గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ఈనెల 12న జరుగు డీ వార్మింగ్ డే ను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. సాధారణ ప్రసవాలపై గర్భిణీలకు అవగాహన కల్పించాలన్నారు. ఇ-ఆశా యాప్ లో ఆరోగ్య వివరాలు నమోదు చేయాలన్నారు. 104 మెడికల్ క్యాంపుల వివరాలను ప్రజలకు ముందస్తు సమాచారాన్ని తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, సూపర్ వైజర్లు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతంపేట పట్టణంలో తిరంగా ర్యాలీ



**సీతంపేట, ఆగస్టు 5, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం సీతంపేట పట్ట ణంలో తిరంగా ర్యాలీ మంగళ వారం నిర్వహించారు. సదరు ర్యాలీ ద్వారా విద్యార్థులలో ప్రజలలో దేశభక్తిని పెంపొం దించాలి అనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం వారు ఆగస్టు 2 నుండి ఆగస్టు 15 వరకు అన్ని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు జరిపించాలని ర్యాలీలు ఏర్పాటు చేయాలని ఆదేశించినదున సోదరి కార్యక్రమాన్ని నిర్వహించడమైనది సదరు కార్యక్రమంలో ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ చినబాబు గారు జి టి డబ్ల్యూ స్కూల్ ఆశ్రం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రరావు ఎంఈఓ ఆనంద రావు, పంచాయతీ కార్యదర్శి బి రామకృష్ణ అందరూ సీతంపేట వన్ టూ సచివాలయాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ



**పార్వతీపురం, ఆగస్టు 5, మేజర్ న్యూస్ :** జిల్లా ఆసుపత్రి పి పి యూనిట్ లో జరిగిన ఆశా సమావేశానికి జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ, జిల్లా కన్సల్టెంట్ రామచంద్ర సందర్శించారు. పార్వతీపురం పట్టణంలో మలేరియా కంటే డెంగ్యూ, ఫైలేరియా వ్యాధులు ఎక్కువగా ఉన్నాయని వాటిని సత్వరమే గుర్తించి సకాలంలో వైద్య పరీక్షలు చేసి మందులు వాడితే వ్యాధి తీవ్రం కాకుండా కాపాడవచ్చని చెప్పారు. దోమల్ని లార్వా దశలోనే నిర్మూలించడం చాలా తేలిక అని అన్నారు. కాబట్టి ప్రతీ ఏ ఎన్ ఎమ్ ఆశాలు క్షేత్ర స్థాయిలో చురుగ్గా పనిచేసి తగిన చికిత్స అందజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు డాక్టర్ రవిచంద్ర, డాక్టర్ గణేష్, పర్యవేక్షకులు పుష్ప, టీ, బి సూపర్వైజర్ దీనమణి, ఏ ఎన్ ఎమ్ లు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులు అవలంబించాలి

### ప్రకృతి వ్యవసాయ అసోసియేట్ రాజారావు



**కురుపాం, ఆగస్టు 5, మేజర్ న్యూస్ :** కురుపాం మండలం సూర్యనగర్ మరియు దురిబిలి గ్రామంలో రాష్ట్ర రైతు సాధికార సంస్థ నుంచి రాజారావు రైతులు నీలకంఠం,బాలెమ్మ,దుర్గ క్షేత్రాలలోని నవధాన్యాలు సాగు విధానం, వరి లైన్ పద్ధతిలో నాట్లు వేసుకోవటం, వరి గింజలు లైన్ పద్ధతిలో వేయటం, డ్రమ్ సీడ్ పద్ధతిలో వరి విత్తనాలు వేయడం,డిబ్బిలింగ్ మెదడ్ లో చేయడం, ఏ టి యం నమూనా మరియు జీవామృతాలు తయారీ, పరిశీలన చేయడం మరియు వాటివలన లాభాలు తెలుసుకోవటం జరిగినది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ నూతన వ్యవసాయ పద్ధతులు మరియు మారుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ%శీ% లో జోడించినచో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించడానికి అవకాశం వుందన్నారు. ప్రభుత్యం కూడా ప్రకృతి వ్యవసాయ నకు అదిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ,రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక సుస్థిరత సాధించాలన్నారు. ప్రతీ రైతు కిచెన్ గార్డెన్ వేసుకోవడం వలన కుటంబం ఆహార భద్రత సాధించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ జి .అన్న పూర్ణ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలను సందర్శించిన ఎటోడబ్ల్యూవో రజిని



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 5,(మేజర్ న్యూస్):** విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎటి డబ్ల్యూఒ ఎల్. రజిని సూచించారు. మంగళవారం మండలంలోని కొత్తగూడ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు పెడుతున్న మెనూ పరిశీలించారు. విద్యార్థుల విద్యా బోధన, పాఠ్యాంశాలపై పట్టు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో విద్యార్థుల మౌలిక వసతులు పై ఆరా తీశారు. ఈమె వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాసరావు ఉన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణకు హాజరైన వైద్య బృందం



**పార్వతీపురం, ఆగస్టు 5, మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి క్యాన్సర్ స్క్రీనింగ్ శిక్షణా కార్యక్రమానికి జిల్లా నుండి ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు వైద్య బృందంతో హాజరయ్యారు. పార్వతీపురం జిల్లా కు చెందిన గైనకాలజిస్ట్ లు,డెంటల్ వైద్యులు,ఎన్సీడి వైద్య బృందం కు విజయనగరం జిల్లా ఆసుపత్రిలో మంగళవారం క్యాన్సర్ స్క్రీనింగ్ పై శిక్షణ నిర్వహించారు. మెడికల్ ఆంకాలజీ విభాగానికి(పిఓయు) చెందిన వైద్యులు,సంబంధిత విభాగాల వైద్యులు పవర్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా నోటి క్యాన్సర్, రొమ్ము,గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్స్ గుర్తించే విధానం,పరీక్షించడం, రిఫరల్,చికిత్స తదితర అంశాలపై వివరించారన్నారు. డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో ఎన్సీడి3.0 సర్వే,క్యాన్సర్ స్క్రీనింగ్,రిఫరల్ విధానంపై వివరించారు. క్షేత్ర స్థాయిలో క్యాన్సర్ మరియు ఇతర దీర్ఘకాలిక రోగ లక్షణాలను వైద్య సిబ్బంది గుర్తించి సర్వే,స్క్రీనింగ్ మరింత పటిష్టం చేసి ఎన్.ఎఫ్.హెచ్.ఎస్ ప్రమాణాలను అధిగమించేందుకు వైద్యారోగ్యశాఖ త్వరలో ప్రవేశపెట్టనున్న ఎన్సీడి4.0 సర్వే కు ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు.గత నెలలో జిల్లా ఎన్సీడి వైద్య బృందాలకు రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వహించారన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా నుండి ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ కె.కౌశిక్, జిల్లా,ప్రాంతీయ,సామాజిక ఆసుపత్రుల గైనకాలజిస్ట్ లు,డెంటల్ వైద్యులు, ఎఫ్ఎల్.సి రమణి,డిఇఓ తాజ్ తదితరులు హాజరయ్యారు.

## వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్ ఎన్ ఎం.కె తిరుమల ప్రసాద్



**గరుగుబిల్లి, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** కాలానుగుణ వ్యాదులు ప్రబలకుండా క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం ఎం కె తిరుమలప్రసాద్ అన్నారు.మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం ఆశాడే కార్యక్ర మమును నిర్వహించారు.ఈసంద ర్భంగా ప్రస్తుత సీజన్ లో ప్రబలే వ్యాధులపై వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ వైద్య సిబ్బందికి తగు సూచనలు సలహాలను అంద జేశారు.అనంతరం డాక్టర్ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన ప్రతి ఆరోగ్య యాప్ లపై గ్రామస్థాయి వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు పరిజ్ఞానాన్ని పెంపొం దించుకోవాలని కోరారు.తద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించి, సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేలా మరింత అవగాహన కల్పించాలన్నారు.ముఖ్యంగా గ్రామా ల్లోని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఎప్పటికప్పుడు గర్భిణీలు,శిశువు లలో అనారోగ్య లక్షణాలను వెంటనే గుర్తించాలని ఫలితముగా ప్రమాద కర స్థితికి చేరకుండా జాగ్రత్త పడ వచ్చన్నారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా తల్లిపాలు ప్రాముఖ్యత గురించి వివరిస్తూ అవసరమైన పోషకాలు విటమిన్లు ఉంటాయని గర్భిణీలకు మరియు బాలింతలకు అవగాహన కల్పించాలని డాక్టర్ తిరుమలప్రసా ద్ పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది జగదీశ్వరి,రమణ మ్మ, చింతాడ ఉదయకుమారి, బురిడి ఫకీరునాయుడు,ఏ ఎన్ ఎం లు,ఆశ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వరిలో చీడ పీడల నివారణకు నారు కొసలు తుంచి నాటు కోవాలి




**మక్కువ , ఆగస్టు 5 ,(మేజర్ న్యూస్) :** ఖరీఫ్ వరి నాట్లు జోరుగా జరుగుతున్న నేపథ్యంలో వరిలో చీడ పీడలు నివారించి , అధిక దిగుబడులు సాధించేందుకు నారు చివర్లు తుంచి నాట్లు వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని చింతల భారతి సూచించారు. మంగళవారం నాడు మండలంలో పనసభద్ర , దుగ్గేరు గ్రామాలలో పొలం పిలుస్తోంది , పొలంబడి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతుల పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు. వరిలో అధికంగా ఆశించే పీక పురుగు గుడ్లను నారు కొసల్లో గుంపులుగా పెడుతుంది. ఈ నేపథ్యంలో నారు కట్టలు కట్టే సమయంలో కొనలను తుంచి నాట్లు వేసుకోవాలని సూచించారు. ఈ విధంగా కొసలు తుంచడం వల్ల తర్వాత తరాల పురుగులను నాశనం చేయవచ్చునన్నారు. నారును కట్టలను సుడోమోనాస్ లేదా క్లోరిఫైరిపాస్ ద్రావణంలో పది , పదిహేను నిమిషాలు పాటు ముంచి నాటుకోవాలని తెలిపారు. ఈ విధంగా చేయడం వలన ప్రధాన పొలంలో 15 రోజుల వరకు పీక పురుగు , ఆకు ముడత పురుగు ఆశించకుండా నివారించవచ్చున్నారు. వరి నాట్లు నాటుకు నేనిప్పుడు ఒకటి నుండి మూడు మొనలు తొమ్మిది అంగుళాల దూరంలో నాటుకోవాలని రైతులకు సూచించారు. విధంగా నాట్లు వేయడం వలన శాఖీయ ఉత్పత్తి బాగా జరిగి పిలకలు బాగా వేయటమే కాకుండా , గాలి వెలుతురు బాగా తగిలి చీడపీడలు ఉదృతి కూడా తగ్గుతుంది ఆమె తెలిపారు. వరి నాట్లు వేసుకునే పొలంలో ప్రతి రెండు మీటర్లకు 25 సెంటీమీటర్ల కాలిబాటలు కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు . కాలిబాటలు వేసుకోవడం వల్ల అంతర కృషి తో పాటు సస్యరక్షణ చర్యలు చేపట్టడం సులభం ఉండటమే గాక పైరుకు గాలి వెలుతురు తగులుతుందన్నారు. దమ్ములో లేదా నాట్లు వేసిన ఐదు రోజుల లోపు ఎకరాకు ఒక బస్తా డి ఏ పి లేదా ఒక బస్తా 28-28-0 వేసుకోవాలని సూచించారు. నాట్లు వేసిన మూడు రోజుల తర్వాత, పల్చగా నీరు ఉంచి ఎకరాకు అరలీటరు చొప్పున ప్రిటీలాక్లోర్ కలుపు మందును ఇసుకలో కలిపి చల్లుకోవడం వలన కలుపు రాకుండా నివారించవచ్చని తెలియజేశారు. ఏ ఈ ఓ వెన్నెల , వి హెచ్ ఎ రమణ తో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో క్లూస్ టీం ఆధారాలు సేకరణ



**గరుగుబిల్లి, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో క్లూస్ టీం అధికారులు ఆధారాలు సేకరించారు. ఈమేరకు రావుపల్లి గ్రామంలోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి దొంగలు చొర బడి కింద ఉన్న అయ్యప్పస్వామి సన్నిధానం తాళాలు విరగగొట్ట డంతో పాటు మొదటి అంతస్తులో ఉన్న శ్రీఅయ్యప్పస్వామి ఆలయం ప్రధాన గేటు తాళాలతో పాటు గెడల ను విరగ్గొట్టి లోపలకి ప్రవేశించారు. ఈనేపథ్యంలో రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నా రు.అదేవిధంగా అయ్యప్ప స్వామి ఆలయంలో దొంగతనం జరగడంతో క్లూస్ టీం అధికారులతో ఆధారాల ను సేకరించడం జరిగిందని ఎస్ ఐ రమేష్ నాయుడు తెలిపారు. త్వర లోనే దొంగతనంకు పాల్పడిన వ్యక్తులను పట్టుకోవడం జరుగు తుందని ఎస్ ఐ తెలిపారు.గడిచిన కొద్ది రోజుల క్రితం గ్రామం సమీపం లోని శ్రీగట్టాలమ్మతల్లి ఆలయంలో దొంగలు చొరబడి చోరీ చేయడం జరిగిందన్నారు.గ్రామంలోని ఆలయా ల్లో వరుస దొంగతనాలు జరుగు తుండడంతో గ్రామస్తులుతోపాటు భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు.

# నేటి నుంచి సామాజిక తనిఖీలపై గ్రామ సభలు

## ఎస్ఆం పి ఈదుబిల్లి పున్నపునాయుడు



**గరుగుబిల్లి, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల తో చేపట్టిన పనులకు సంబంధించి గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం చేపడుతున్న సామాజిక తనిఖీలు పూర్తయిన అనంతరం గ్రామ సభల ను నిర్వహించడం జరుగుతుందని సామాజిక తనిఖీల విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపు నాయుడు వెల్లడించారు.మండల ఉపాధి హామీ పథకం కార్యాలయం లో మంగళవారం స్థానిక విలేకరుల తో మాట్లాడారు.బుధవారం నుంచి ఈనెల 21వ తేదీ వరకు సామాజిక తనిఖీలు పూర్తయిన మేరకు ప్రజా ప్రతినిధుల సమక్షంలో గ్రామ పంచా యతీల్లో గ్రామ సభలను నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు.ఈ మేరకు బుధవారం గిజబ గ్రామ పంచాయతీలో గ్రామసభను నిర్వ హించనున్నామని చెప్పారు.అదే విధముగా 7వ తేదీన పెద్దూరు, రాయిందొరవలస గ్రామాల్లో,8వ తేదీన తోటపల్లి, నాగూరు,గొట్టి వలస,గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించడం జరుగు తుందని ఎస్ ఆర్ పి పున్నపు నాయుడు తెలిపారు.9వ తేదీన దలాయి వలస,13వ తేదీన లఖనా పురం, సంతోషపురం, చినగుడబ గ్రామపంచాయతీల్లో, 14వ తేదీన కొంకడివరం, శివ్వాం, ఉద్దవోలు గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు జరుగుతాయన్నారు.16వ తేదీన గరుగుబిల్లి ,రావుపల్లి, గ్రామ పంచా యతీల్లో,19 తేదీన పెదగుడబ, వల్లరిగుడబ, 20వ తేదీన సుంకి, చిలకాం, మరుపెంట, కొత్తూరు, కొత్తపల్లి, గ్రామ పంచాయతీల్లో , 21వ తేదీన ఉల్లిభద్ర గ్రామ పంచా యతీలో గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గ్రామ సభలో పూర్తయిన అనంతరం మం డల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో ఈనెల 22వ తేదీన ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించనున్నా మని ఎస్ ఆర్ పి ఈదుబిల్లి పున్నపు నాయుడు పేర్కొన్నారు.

# జిల్లాలో లక్షమంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతాం



**నెల్లిమర్ల, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** జిల్లాలో 1, 10915 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి లక్ష్యంగా పెట్టామని అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా నోడల్ ఆఫీసర్ ఎ.వేణుగోపాల్ చెప్పారు. నెల్లిమర్ల వెలుగు కార్యాలయంలో అక్షర ఆంధ్ర ఉల్లాస్ పేస్-2పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో డిఆర్ డిఎ ద్వారా 2000 మంది ఫీమేల్, ఉపాధిహామీ పథకం ద్వారా 1500 మంది మొత్తంగా 3500 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని చెప్పారు. వలంటీర్లు 1.10 చొప్పున నిక్షరాస్యులను మ్యాచింగ్ బ్యాచింగ్ చేసి రెండు రోజుల్లో జిల్లా కార్యాలయానికి అందించాలని కోరారు. ముందుగా వలంటీర్లకు మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎపిఎం సురేష్, సీసీలు పాల్గొన్నారు.రూ 25 వేల డీఏ, ఎస్ఎల్ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. పీఆర్సీ కమిషన్ నియామకం వెంటనే చేపట్టాలని, సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులపై యాప్ ల భారం తగ్గించాలని, రిటైర్డ్ ఉద్యోగుల ఈఈఎల్, గ్రాట్యుటీ చెల్లింపులు చేయాలని కోరారు. సమావేశంలో సహాధ్యక్షులు చక్రవర్తి యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కార్యదర్శి పతివాడ త్రినాథ్, ఎంఈవోలు సూర్యనారాయణ మూర్తి, జ్ఞానశంకర్, ఎస్టీఓ వాసుదేవరావు, సభ్యులు పద్మగౌరి, మురళీ మోహన్, రమణ, చందశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశ కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వాలు చిత్తశుద్ధితో స్పందించడం లేదు.

## సిఐటియు నాయకులు ఆవేదన



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 5,(మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం మండలంలోని తాడికొండ, రేగిడి, దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆశ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమావేశాలలో సిఐటియు నాయకులు పాల్గొని ప్రసంగించారు.తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో నిర్వహించిన పిహెచ్సి మహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ, మండల కన్వీనర్ కే. గౌరీశ్వరరావు మాట్లాడుతూ... గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వైద్య ఆరోగ్య రంగ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు సమస్యల పట్ల మాత్రం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో స్పందించడం లేదని విమర్శించారు. పేద ప్రజలకు ఎంతో శ్రమతో సేవలందిస్తున్న ఆశ,కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల సమస్యలపై దశల వారి ఉద్యమాన్ని నిర్వహించేందుకు యూనియన్ కృషి చేస్తున్నదని,అందులో భాగంగానే ఈనెల 18వ న పార్వతీపురం పట్టణంలో జరుగు ఆశ, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల జిల్లా మొదటి మహాసభలలో ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

**నూతన కార్యవర్గ ఎన్నిక:** తాడికొండ పిహెసి,మరియు 8 సబ్ సెంటర్ ల పరిధిలోని నూతన నాయకత్వాన్ని ఆశ,కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా కె.నిర్మల,ఎస్. కృష్ణవేణి, కోశాధికారిగా పి. భారతి తో పాటు 14మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

## ఉద్యోగులకు డిఎ బకాయిలు

# తక్షణమే చెల్లించాలి

## ఏపిజిఈఏ నెల్లిమర్ల అధ్యక్షుడు వీరన్న దొర



**నెల్లిమర్ల, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ బకాయిలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపిజిఈఏ) నెల్లిమర్ల తాలుకా అధ్యక్షులు పి వీరన్న దొర డిమాండ్ చేశారు. సాయంత్రం రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమం మండల పరిషత్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించారు. వీరన్న దొర మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన రూ 25 వేల డీఏ, ఎస్ఎల్ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. పీఆర్సీ కమిషన్ నియామకం వెంటనే చేపట్టాలని, సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులపై యాప్ ల భారం తగ్గించాలని, రిటైర్డ్ ఉద్యోగుల ఈఈఎల్, గ్రాట్యుటీ చెల్లింపులు చేయాలని కోరారు. సమావేశంలో సహాధ్యక్షులు చక్రవర్తి యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కార్యదర్శి పతివాడ త్రినాథ్, ఎంఈవోలు సూర్యనారాయణ మూర్తి, జ్ఞానశంకర్, ఎస్టీఓ వాసుదేవరావు, సభ్యులు పద్మగౌరి, మురళీ మోహన్, రమణ, చందశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 5,(మేజర్ న్యూస్):** స్మార్ట్ మీటర్లను తక్షణమే రద్దు చేయాలని, పెంచిన విద్యుత్తు చార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. మంగళవారం గుమ్మలక్ష్మీపురం పరిధిలోని పి.లేవిడి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు! అనంతరం విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండంగి రమణ,బి వి రమణలు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు పెంచమని ప్రజలకు హామీ ఇచ్చిన కూటమి పెద్దలు ఇప్పుడు విద్యుత్ చార్జీలను దొడ్డిదారిన పెంచడం ఎంతవరకు సమంజసమని విమర్శించారు. స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని చెప్పి అధికారం చేపట్టిన తర్వాత అవే స్మార్ట్ మీటర్లను ప్రజలకు బలవంతంగా అంటగట్టి వేలాది రూపాయలు భారం ప్రజలపై మోపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు?వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయాలని మీటర్ల పెట్టే ప్రతిపాదన విరమించుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల ప్రజలలో విద్యుత్ ఛార్జీలపై, స్మార్ట్ మీటర్ల పై విస్తృతంగా ప్రచారం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్న హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కె. గౌరీశ్వరరావు,పువ్వుల తిరుపతిరావు,ఎం. సన్యాసిరావు, ఎం. వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# వాట్సప్ గవర్నెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**బాడంగి, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** ప్రభుత్వ సేవలు ఇప్పుడు మీ మొబైల్‌లోనే సిద్ధంగా ఉన్నాయి.9552300009 నెంబర్ గల వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఇంటి వద్దే సుమారుగా 200 ప్రభుత్వ సేవలను ఉచితంగా పొందవచ్చునని, బాడంగి ఎంపీడీవో ఎస్. రామకృష్ణ అన్నారు. మంగళవారం ఆయన భీమవరం, బాడంగి గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు "మనమిత్ర" వాట్సప్ గవర్నెన్స్ సేవల గురించి వివరించారు. ప్రజలు డిజిటల్ సదుపాయాలను వినియోగించుకోవాలని, అధికారులు లేకుండా సేవలు పొందే అవకాశం ఈ వ్యవస్థలో ఉందన్నారు.గ్రామస్తులు, యువత, మహిళలు ఈ కార్యక్రమానికి విశేషంగా స్పందించారు. ప్రజలు ప్రభుత్వానికి దగ్గర కావాలని, సాంకేతికతను ఉపయోగించి సమయాన్ని ఆదా చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులు, బంగారు బాబు, ఎం ధనుంజయ నాయుడు, ఏవో శ్రీలత, వెలుగు ఏపీఎం రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు

# నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే

**బాడంగి, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** బాడంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం (నేడు) ఫ్రెషర్స్ డే కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి విజయ కుమారి తెలియజేశారు.ఓసందర్భంలో ఆమె మంగళవారం సూర్యప్రతినితో మాట్లాడుతూకళాశాల విద్యార్థులచే వివిధ సాంఘిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కొత్తగా చేరిన విద్యార్థులకు స్నేహపూర్వక స్వాగతం తెలిపే ఉద్దేశంతో ఈ వేడుకను ప్రతీ ఏటా ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని ఆమె తెలిపారు.విద్యార్థుల్లో స్నేహ భావం, సృజనాత్మకత, ప్రతిభను వెలికితీయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ప్రిన్సిపాల్ విజయ కుమారి వివరించారు. కార్యక్రమాన్ని విజ్ఞానం, వినోదం కలగలిపిన ఒక మధుర అనుభూతిగా మార్చేందుకు విద్యార్థులు ప్రాథమిక స్థాయిలో ఏర్పాట్లు పూర్తిచేశారని చెప్పారు.

## ప్రకృతి వరప్రసాధితమైన నేలను కాపాడుకోవాలి

### శ్రావణ్ కుమార్ నాయుడు



**గరుగుబిల్లి, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తోటపల్లి జట్టు సంస్థ ప్రాంగణంలో పార్వతీ పురం మన్యం జిల్లా పరిధిలోని 15 మండలాల లలో పని చేస్తున్న వి ఏ ఏలు, వి హెచ్ ఏలు, ఏ ఈ ఓ లకు 3రోజులు ప్రకృతి వ్యవసాయపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మంగళవారం శిక్షణ కార్యక్రమంలో పాల్గొ న్న జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధ కులు (డి పి ఎం)ఎం శ్రావణ్ కుమార్ నాయుడు మాట్లాడుతూ ప్రకృతి వరప్రసాధితమైన నేలను మనందరం కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు.మానవ తప్పిదాల వల్ల, మనిషి అశ్రద్ధ వల్ల నేలలు కలుషితం అవుతున్నాయన్నారు.నేలపై భాగం సన్నటి మట్టిపొరలతో పాటు అనేక పోషక పదార్థాలు కలిగి ఉంటాయని అటువంటి పోషక పదార్థాలున్న హ్యూమస్ పొరలు, పంటల్లో చీడ పీడల నివారణకు అతిగా ఉప యోగించే రసానికి ఎరువులు పురుగులు మందులు వలన కలు షితం అవుతున్నాయన్నారు.అంద రం సమన్వయంతో రైతులకు పెట్టుబడులు తగ్గించి, దిగుబడులు పెరిగే విధంగా ఏవిధమైన రసానిక ఎరువులు, పురుగు మందులు వాడకుండా సహజ సిద్ధంగా లభించే వనరులను ఉపయోగించుకుని నాణ్యమైన ఆహార ఉత్పత్తులు పండించుకోవడం వలన ఇటు ఉత్పత్తిదారులకు,అటు వినియో గదారులకు బహుళ ప్రయోజనం కలుగుతుందన్నారు.అదే విధంగా పర్యావరణాన్ని కాపాడుకోవడం జరుగుతుందని అంటే మనల్ని మనం కాపాడుకోవడం అని గుర్తించుకోవాలన్నారు.అనంతరం పలు పంటల విధానం, 365 రోజుల భూమిని కప్పివుంచే విధానం, ఏటీఎం, ఏ గ్రేడ్ మోడల్ ,అన్నపూర్ణ పంటల నమూనా, వరిలో ఆదిక దిగుబడులు వచ్చే పద్ధతులు , వరుసలో వరి గింజలు వేసుకోవటం, డ్రమ్ సీడర్ పద్ధతిలో వేసుకోవటం, ఎద జల్లటం ,వరి వేసిన తరువాత పప్పుధాన్యాలు, ఆకుకూరలు వేసుకోవటం ఇలా కొత్త పద్ధతులు వరి పంటలో వేసుకోవడం వలన అదనపు ఆదాయం రైతులు సంపా దించడం జరుగుతుందన్నారు. మొక్కలు పెరుగుదలకు ద్రవ,ఘన జీవామృతం క్రమం తప్పకుండా వేసుకోవడం,తెగుళ్ళ,పురుగులు నివారణకు కషాయలు గురించి శిక్షణ ఇవ్వటం జరిగినది ,ఫీల్డ్ లో వేసిన పంటల నమూనాలను చూపిం చటం, ఆదాయాలు, వ్యయాలు గురుంచి రైతులతో మాట్లాడించడ జరిగింది.ఈకార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఎన్ ఎఫ్ ఏ గొల్లు అన్నపూర్ణ, తదితరులు పాల్గొ న్నార.

## ఘనంగా ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు



**బాడంగి, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** మండలంలోని వాడాద కోడూరు గ్రామాల్లో ఘనంగా తల్లి పాలు వారోత్సవాలు నిర్వహించారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపే తల్లిపాలను అందించడం వల్ల శిశువు ఆరోగ్య పరిరక్షణ బలపడుతుందని, ముర్రుపాలు అంటేనే బిడ్డకు తొలి టీకా అని ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్లు వై.వి. నాగమణి, ఏ. శ్రీదేవి తెలిపారు. ప్రతి తల్లి తల్లిపాల ప్రాధాన్యతను గమనించి పిల్లలకు ఆమోదించాల్సిన అవసరం ఉందన్నారు. ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న తల్లిపాలు వారోత్సవాల లో భాగంగా మంగళవారం రామచంద్రపురం సెక్టార్ పరిది లోని కోడూరు గ్రామం లో సూపర్వైజర్ వై.వి. నాగమణి ఆధ్వర్యంలో, వీరసాగరం గ్రామంలో అలాగే రేజేరు సెక్టార్ పరిధిలోని వాడాద గ్రామం లో ఎ.శ్రీదేవి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై మహిళలకు అవగాహన కల్పించారు. గర్భిణులు, తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు ఈ కార్యక్రమంలో వారితో పాటు కోడూరు పంచాయతీ కార్యదర్శి ఎన్. వెంకట రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మాధవమ్మను కలిసిన కోట్ల

### కొవ్వాడ పంచాయతీకి రహదారుల అభివృద్ధికి సహకరించాలంటూ వినతి

### కోట్ల వినతిని సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



**పూసపాటిరేగ, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** జిల్లాలోనే కొవ్వాడ పంచాయతీని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్న జనసేన నాయకుడు, కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు ఇప్పటికే కోట్ల వ్యయంతో ఎమ్మెల్యే మాధవమ్మ నిధుల ఆర్థిక సహకారంతో పంచాయతీని నందనవనంగా తీర్చిదిద్దిన రఘు, తాజాగా లక్షల విలువైన సిసి డ్రైన్లతో పాటు అరహదారులకు నిధులను మంజూరు చేయాలంటూ తెదేపా నాయకులు లంక రామకృష్ణ, కోట్ల సత్యనారాయణ, కోట్ల తడిపి నాయుడులతో కలిసి ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి అంచనా విలువలతో కూడిన రహదారుల ప్రతిపాదనలను మంగళవారం అందజేశారు. కొవ్వాడ గ్రామంలో ప్రధాన రహదారి అయిన సుంకరి ఆదిలక్ష్మి ఇంటి నుంచి భూమి చెరువు వరకు 650 మీటర్ల సీసీ డ్రెయిన్స్, అదేవిధంగా దువ్వు లక్ష్మణరావు ఇంటి నుంచి పిన్నింటి స్వామి నాయుడు కళ్ళం వరకు 500 మీటర్ల సీసీ కాలువలు అంచనా విలువ కాగా వీటి అంచనా విలువ లక్షలు ఉంటుందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి ఇచ్చిన ప్రతిపాదిత ప్రతుల్లో సర్పంచు కోట్ల పేర్కొన్నారు. అదే విధంగా పూసపాటిరేగ జాతీయ రహదారి నుంచి కొవ్వాడ మీదగా గుంప వరకు ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు శిథిలావస్థకు చేరిందని, సింగిల్ రోడ్డు గా ఉన్న ఈ రహదారిని డబల్ రోడ్డు గా మంజూరు చేయాలంటూ ఎమ్మెల్యే లోకం మాధవికి కోట్ల విన్నవించగా, మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటానంటూ ఎమ్మెల్యే మాధవి సానుకూలంగా స్పందించారు.

## పేదల ఊహలు సాకారం

### పీ-4 సర్వేలో బంగారు కుటుంబాల గుర్తింపు



**బాడంగి,ఆగస్టు 5, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదరికాన్ని తొలగించి పేదలేనిది రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 సర్వే లో భాగంగా మండలంలోని 3883 కుటుంబాలను నోట్ పెయిడ్ కుటుంబాలుగా ముందుగా గుర్తించినట్లు వాటిని వెరిఫైడ్ చేయగా 2005 కుటుంబాలు బంగారు కుటుంబాలుగా గుర్తించినట్లు గా మండల అభివృద్ధి అధికారి ఎస్.రామకృష్ణవెల్లడించారు.మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఈ కుటుంబాలను వివరాలను గ్రామ సభల ద్వారా పరిశీలించగా, వాటిలో వాస్తవంగా బంగారు కుటుంబాలుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ సర్వేలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి, ఆర్థికంగా సుసంపన్నులు అయిన వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పేద కుటుంబాలకు సహాయం చేయవచ్చని ఆయన సూచించారు.ఇది పూర్తిగా స్వచ్ఛందతపై ఆధారపడి ఉండే కార్యక్రమం అని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో ఎటువంటి ఒత్తిడికి తావులేదని, ఎవరికీ బలవంతం చేయడం లేదని వివరించారు. రాజకీయ నాయకులు, విద్యావంతులు, ఎన్నారైలు, ప్రభుత్వ ఉద్యోగులు వంటి వారు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై పేద కుటుంబాలను దత్తత తీసుకొని వారికి జీవనోపాధి కల్పించవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా సామాజిక సమానత్వానికి దారితీసే మార్గం సిద్ధమవుతుందని, పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఎంపీడీవో రామకృష్ణ అభిప్రాయపడ్డారు.

## ఘనంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవం




**విజయనగరం టౌన్, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** సమాజ సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమైనదని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. మంగళవారం ప్రైవేట్ హొటల్ లో జరిగిన పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహొత్సవ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరయ్యారు. ముందుగా వాసవి మాత చిత్ర పఠానికి పూల మాలలు వేసి ప్రార్ధనా గీతం ఆలపించారు. ఈ సందర్బంగా శ్రావణి మాట్లాడుతూ సమాజ సేవలో ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘమునకు మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయన్నారు. సుమారు వంద సంవత్సరాల క్రితం ఏర్పాటయిన సంఘం, ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతుందని, ప్రతినెలా పేదలకు బియ్యం పంపిణీ చేయడం, ఆగష్టు 15న విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం, ప్రతి సంక్రాంతి కి నిత్యావసర వస్తువులు ఉచితంగా పంపిణి చేయుట, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి 108 రకాల పిండివంటలతో సారె సమర్పించడం, ఇలా చాలా సేవా కార్యక్రమంలు నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. ఏ పుణ్యక్షేత్రానికి వెళ్లిన అన్నదాన సత్రములు గాని చౌల్ట్రీల నిర్వహణ లో ఆర్యవైశ్యులు అగ్రభాగాన నిలిచి నిర్వహిస్తూ ఉండడం గొప్ప విషయం అన్నారు. పూర్వం నుండి సమాజ సేవతో పాటు వితరణ కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్న ఆర్యవైశ్యులు అభినందనీయులని అన్నారు. ఆర్యవైశ్యుల సహకారం లేనిదే ఏ కార్యక్రమం జరగదన్నది జగద్విదితమన్నారు. పూర్వం నుంచి వస్తున్న గౌరవాన్ని కాపాడుకుంటూ ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ తమ సహాయ సహకారాలు అందించాలని అన్నారు. అందుకు తాము కూడా సహకారం అందిస్తామని చెప్పారు. బియ్యం పంపిణి కార్యక్రమానికి శ్రావణి ఒక లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ లలిత బియ్యం అధినేత మట్టే శ్రీనివాస్ మాట్లాడుతూ విజయనగరంలో ఆర్యవైశ్య సంఘం చాలా బలంగా ఉందని, ఇక్కడ ఎక్కువమంది సభ్యులతో పలు సంఘాలు వున్నాయని అన్నారు. నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా సంఘం బలోపేతం చేయడానికి, సమాజ సేవాకార్యక్రమాలకు శ్రీనివాస్ రెండు లక్షల రూపాయలు విరాళ%శీ% ప్రకటించారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షునిగా రవ్వా శ్రీనివాస్, కార్యదర్శిగా కాపుగంటి రవి, కోశాధికారి గా ఆరిశెట్టి వేణుగోపాల్ చే ప్రముఖ న్యాయవాది బొడ్డు సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ సభ్యులు గురించి ప్రస్తుత అధ్యక్షులు వెత్సా సత్యన్నారాయణ మూర్తి, కార్యదర్శి మాచర్ల చంద్రశేఖర్ గుప్త, కోశాధికారి విజ్జపు వెంకట శ్రీనివాసరావు సభకు తెలియజేసారు. అనంతరం నూతన అధ్యక్షులు రవ్వా శ్రీనివాస్ ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్సులు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్బంగా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘం బలోపేతం చేయుటకు కృషి చేస్తానని, ప్రణాళికలతో అందరి సలహాలు సూచనలతో ముందుకు వెళతానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంకు రీజినల్ మేనేజర్ సురేష్ బాబు, పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వాఖ్యాతగా బొడ్డు చందు వ్యవహరించారు.

## భోగాపురం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

### మండల అధ్యక్షునిగా వై. శ్రీనివాసరావు

**భోగాపురం, ఆగస్టు 5: మేజర్ న్యూస్:** భోగాపురం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గంలో మండల అధ్యక్షునిగా వై. శ్రీనివాసరావు, కార్యదర్శిగా ఏలూరు రమణ, గౌరవ అధ్యక్షులుగా ఎం.కుశరాజు, ఉపాధ్యక్షులుగా రాయి రాజు, జాయింట్ సెక్రటరీగా మహంతి. రవికుమార్, కోశాధికారిగా పుట్టెపు రామకృష్ణ ఎన్నికయ్యారు. ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికకు ఎన్నికల అధికారిగా సవరవిల్లి శంకర్రావు వ్యవహరించారు. బాధ్యతాయుతమైన విధి నిర్వహణ ప్రతి ఒక్కరికి అవసరమని, సమాజాభివృద్ధి కోసం జర్నలిస్టుల పాత్ర ఎంతో ప్రాముఖ్యమని సీనియర్ పాత్రికేయులు వారి వారి మాటల్లో తెలియజేశారు.

## పార్టీ కోసం కష్టపడిన వారికి

# గుర్తింపు ఉంటుంది

### ఎమ్మెల్యే బేబినాయన





**బొబ్బిలి, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** పార్టీ కోసం పనిచేస్తే ఎప్పటికైనా పదవులు వరిస్తాయి అని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఇందుకు నిదర్శనం తెర్లాం మండలం టిడిపి సీనియర్ నాయకులు నర్సుపల్లి వెంకట నాయుడు కు టిడిపి అధిష్ఠానం ఏఎంసీ అధ్యక్షుడు గా నియమించారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ మేరకు బొబ్బిలిలో మంగళవారం ఘనంగా జరిగిన ఏఎంసీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. బొబ్బిలి మార్కెట్ యార్డు ఆవరణలో ఏఎంసీ గౌరవ అధ్యక్షులు, శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన), బుడా చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఎంసీ నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.. ఏఎంసీ ఏడి ఎం. కాళేశ్వరరావు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం అతిథులందరూ నూతన పాలకవర్గాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ తెర్లాం మండలం టీడీపీ అధ్యక్షులుగా ఉన్న శ్రీ నర్సుపల్లి వెంకటనాయుడు గత 40 ఏళ్లుగా పార్టీకి సేవలు అందిస్తున్నారని, ప్రతిఒక్కరినీ కలుపుకుని వెళ్లే వ్యక్తిగా ఎంతో మంచి పేరు కలిగిన వారని కొనియాడారు. ఏఎంసీ ద్వారా బొబ్బిలి నియోజకవర్గ రైతాంగానికి వారు అన్నివిధాల సహాయసహకారాలు అందిస్తారని తనకి పూర్తి నమ్మకం ఉందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పడిన కమిటీ చేసిన పరిపాలనలా కాకుండా, బొబ్బిలి ఏఎంసీ చరిత్రలోనే ఈ పాలకవర్గం ఒక నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందని, వారికి తన పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఏఎంసీ సభ్యులందరికీ శు భాకాంక్షలు తెలియజేశారు.బుడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు మాట్లాడుతూ, తెంటు కుటుంబంతో రెండు తరాలుగా కలిసి పనిచేస్తున్న వెంకటనాయుడు ఏఎంసీ చైర్మన్ గా నియమింపబడటం చాలా సంతోషం కలిగించిందని అన్నారు. ఇతర పార్టీల వారు ఎన్ని ప్రలోభాలు పెట్టినా లొంగకుండా పార్టీని నమ్ముకుని 40 ఏళ్లుగా ప్రజా సేవలో ఉన్నారని అన్నారు. పార్టీ విధివిధానాలకు కట్టుబడి పనిచేసే ప్రతి కార్యకర్తకు టీడీపీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. అలాగే, మిగిలిన ఏఎంసీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకులు అల్లాడ భాస్కరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, రాష్ట్ర గ్రంథాలయం డైరెక్టర్ రౌతు రామమూర్తి నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ పువ్వల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ కుమార్, బిజెపి నాయకులు మెసర్ల రామారావు, ధోనీసేన నియోజకవర్గ సమన్వయకర్త గిరడ అప్పలస్వామి తదితర తెర్లాం, రాంభద్రపురం, బాడంగి, బొబ్బిలి మండల మరియు పట్టణం నుంచి అనేకమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు సభ్యులు పాల్గొన్నారు. , నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆరు గ్యారంటీల అందజేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం: శంభంగి



**బొబ్బిలి, ఆగష్టు 5, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీ లు ఊసే లేదని దీనిపై ప్రజలు ఛీ కొడుతున్నారని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు.ఈ మేరకు బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో మంగళవారం పట్టణం లో పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 16వ వార్డులో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు,వార్డు కౌన్సిలర్ సవాలాపు రామకృష్ణ,వైసీపీ సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు,తూముల భాస్కరరావు,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు గంభూషియ చేపలు పంపిణి



చీపురుపల్లి ఆగస్టు 5 మేజర్ న్యూస్: దోమల నివారణ కొరకు చీపురుపల్లి పట్టణంలో ఉన్న చెరువుల్లో దోమలు గుడ్లు నిర్మూలించడానికి గంభూషియా చేపలను పంపిణీ చేసారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పిటిసి వలిరెడ్డి శిరీష ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. గ్రామాల్లో విష జ్వరాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. మండలంలో ఇటీవల విష జ్వరంతో ఓ చిన్నారి మృతి చెందడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వర్షాకాలం లో గ్రామాల్లో జ్వరాలు ప్రబలు తున్నాయన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామాల వారీగా సంబంధించిన ఏఎన్ఎం , ఆశ వర్కర్ ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే చేయాలని వారు కోరారు. ఇంట్లో ఎవరికైనా జ్వరం కానీ, ఇతర అనారోగ్య కారణాలు కనిపిస్తే జ్వరాల తీవ్రతను బట్టి డాక్టర్ లకు ఎప్పటికి అప్పుడు సమాచారం ఇస్తూ, జ్వరాల బారిన పడిన వారికి మందులు ఇస్తూ, జ్వరం తీవ్రత ఎక్కువగా వున్న వారిని ప్రభుత్వ ఆసుపత్రి కి పంపించి అవసరమైన చికిత్స అందించాలని కోరారు. అలాగే ఎంపీడీవో సురేష్ , ఆర్డబ్ల్యూఎస్ జేఈ రామకృష్ణ లకు సూచిస్తూ మండలం లో ప్రతి గ్రామం పారిశుధ్యానికి సంబందించి కాలవలు క్లీనింగ్ చేయించి, బ్లీచింగ్ చల్లాలని, అవసరం అయిన దగ్గర దోమలు మందు పిచికారీ చేయించాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని సూచించారు. అలాగే గ్రామానికి సంబందించిన మంచి నీటి ట్యాంక్ క్లీన్ చేయించాలని, క్లోరినేషన్ కూడా చేయించాలని అధికారులకు వివరించారు. కుళాయిలు కాలువల దగ్గరలో వెళుతున్న పైప్ లైన్లో లీకులు ఉంటే వెంటనే గుర్తించి వాటిని మరమ్మతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ సురేష్, మెడికల్ %ం%హెల్త్ డాక్టర్స్, సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ జే ఈ రామకృష్ణ, పంచాయతీ సెక్రటరీలు, వైసీపీ జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ఎక్స్ చేంజ్ ఇండియా లిమిటెడ్ ను సందర్శించిన డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ సూర్య ప్రకాష్




**లక్కవరపుకోట, ఆగష్టు 5, మేజర్ న్యూస్:**మండలం లోని శ్రీ రాం పురం గ్రామ పరిధిలో లో గల స్టీల్ ఎక్స్ చేంజ్ ఇండియా లిమిటెడ్ పరిశ్రమను డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్( బాయిలర్స్ సేఫ్టీ ) బి సూర్య ప్రకాష్ మంగళవారం సందర్శించారు ఈ సందర్భంగా ఫ్యాక్టరీ లో గల 60 మెగా వాట్ పవర్ ప్లాంట్ లో గల బాయిలర్ ల పని తీరు వాటికి సంబందించిన సేఫ్టీ మెజర్స్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్వహిస్తున్న వనం మనం కార్యక్రమం లో పాల్గొని మొక్కలు నాటారు ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ బాయిలర్లను వినియోగిస్తూ నిర్వహిస్తున్న పరిశ్రమలను విధిగా తనిఖీ చేస్తున్నామని ఎక్కువ శాతం బాయిలర్ల నిర్వహణ లో రక్షణ చర్యలు సక్రమంగా తీసుకోకపోవడం వల్ల ప్రమాధాలు జరిగిన ఆస్తి ప్రాణ నష్టం సంబవించిన సంఘటనలు అనేకం రాష్ట్రంలో విశాఖ పట్నం ముందస్తు తరిగిలో భాగంగా ఇటు వంటి ప్రమాదాలు సంభవించకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ఏమైనా లోటు పాట్లు కనిపిస్తే ముందుగా సరిచేయించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు ఫ్యాక్టరీల ప్రతి యజమాని బాయిలర్ నిర్వహణలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇండియాఎక్స్ చేంజ్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో తీసుకుంటున్న సేఫ్టీ మెథడ్స్ బాగున్నాయి అని ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యం ని అభినందించారు వనం మనం కార్యక్రమం నిర్వహించడం ద్వారా సామాజిక బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా వాటిని చెట్టు గా చేసే బాధ్యత తీసుకోవడం హర్షించ దగిన విషయం అని దీని వలన వాతావరణంలో కాలుష్యం కొంత అయినా తగ్గుతుంది అని ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి చెట్టుగా చేసే బాధ్యత తీసుకుంటే కొన్నాళ్లకు కాలుష్యం అనేది పూర్తిస్థాయిలో నివారించే ఆరోగ్యకరమైన వాతావరణం మనం పొందే అవకాశం ఏర్పడుతుంది అని అయన ఆశా భావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో ఎచ్ ఆర్ మేనేజర్ బాలకృష్ణ ఇతర ప్రతి నిధులు సిబ్బంది పాల్గొన్నారు

## తల్లిపాలు.. శిశు ఆరోగ్యానికి మూలస్తంభం



**బాడంగి, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బాడంగి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ వరహాలమ్మ మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు ఆరోగ్య రక్షణ కవచంలా పని చేస్తాయని, అవి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం పిండ్రంగివలస గ్రామంలో తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రారంభంలో శిశు పోషణపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్.కె. గౌరమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## భయంతో భ్రమలు సృష్టిస్తున్న వైసీపీ: కిమిడి



**చీపురుపల్లి ఆగస్టు 5 మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 80 శాతం హామీలను ఏడాది లోపే అమలు చేయడంతో ఓర్వలేక భయంతో ప్రజల్లో వైసీపీ భ్రమలు సృష్టిస్తుందని డీసీసీబీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున విమర్శించారు. స్థానిక విలేకరులతో ఆయన మంగళవారం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఏడాదిలోనే సుపరిపాలన అందిస్తుంటే తట్టుకోలేని వైసీపీ నాయకులు ప్రజల్లో లేని పోనీ భ్రమలు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ఏడాదిలోనే 80 శాతం హామీలు అమలు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ రూ.వెయ్యి పెంపుదల చేయడంతో పాటు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు గుర్తు చేశారు. ఖరీఫ్ సీజనుకు సంబంధించి జిల్లాలో రైతు సేవా కేంద్రాలు ద్వారా 5399.96 మెట్రిక్ టన్నులు, ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాలు(పి ఏ సి ఎస్)లు ద్వారా 1620.72 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు సరఫరా చేసినట్లు చెప్పారు. అలాగే జిల్లాలోని రైతు సేవా కేంద్రాలు ద్వారా 1551 మెట్రిక్ టన్నులు, పి ఏ సి ఎస్ లు ద్వారా 927 మెట్రిక్ టన్నుల డి ఏ పి పంపిణీ చేసినట్లు చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రధాన మంత్రి ఫసల్ భీమా కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.200 చెల్లించాల్సి వున్నప్పటికీ ముఖం చాటేసిందని, ఇదే విషయాన్ని పార్లమెంట్ లో సాక్షాత్తు కేంద్ర వ్యవసాయ మంత్రి వెల్లడించారని అన్నారు. రైతులపై అప్పుడు లేని ప్రేమ ఇప్పుడెలా వచ్చిందని ప్రశ్నించారు. ఖరీఫ్ సీజన్ ముందుగానే అధికారులను అప్రమత్తం చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అయితే ఎరువులు వినియోగం తగ్గించాలనే కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో ప్రకృతి వ్యవసాయం సాగుకు తమ ప్రభుత్వం పూర్తి సహాయ, సహకారాలు అందజేస్తోందన్నారు.

## సవర ఆర్ట్స్ అభివృద్ధికి కృషి



**సీతంపేట, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** సవర ఆర్ట్స్ అభివృద్ధికి కృషి చేస్తామని ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. సవర ఆర్ట్స్ పై నిర్వహించిన ఒక రోజు వర్క్ షాపులో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. సీతంపేట పీఎంఆర్సి లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐటీడీఏ పీవో మాట్లాడుతూ సవర ఆర్ట్స్ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. గిరిజన చిత్రకారులకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తామని అన్నారు. ఏ పి ఐ టి సి ఒ వారు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏ పి టి ట్ కో ఆర్డినేటర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి.



**సీతంపేట ఆగస్టు 5, (మేజర్ న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు సీతంపేట ఏజెన్సీ పాత్రికేయులు లోకేశ్వర రావు, వైకుంటరావు, వేంకటేష్, కొండలరావు, ఏసు బాబు అప్పల నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం తాసిల్దార్ శ్రీ కన్య కు వినతిని అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ...ఆగస్టు 5 న జర్నలిస్టుల కోర్కెల దినం కార్యక్రమం నిర్వహించామన్నారు. పాత అక్రెడిటేషన్ల గడువును పొడిగించకుండా, రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ కొత్త అక్రెడిటేషన్లు వెంటనే ఇవ్వాలని, రాష్ట్ర, జిల్లా స్థాయి, అక్రెడిటేషన్ కమిటీలలో జర్నలిస్టుల యూనియన్స్ కు ప్రాతినిధ్యం కల్పించాలని, వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలని, స్కీం అమలులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ఒక త్రైపాక్షిక పర్యవేక్షక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని, విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛను పథకాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పాల్గొన్నారు. సీతంపేట పీఎంఆర్సి లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐటీడీఏ పీవో మాట్లాడుతూ సవర ఆర్ట్స్ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. గిరిజన చిత్రకారులకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తామని అన్నారు. ఏ పి ఐ టి సి ఒ వారు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏ పి టి ట్ కో ఆర్డినేటర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురం స్కూల్‌ని సందర్శించిన సీఐ



**లక్కవరపుకోట, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** మండలం లోని రంగా పురం గ్రామ కేంద్రం గా పని చేస్తున్న మహాత్మా జ్యోతి బా పూలే బాలికల పాఠశాలను మంగళవారం ఎస్ కోట రూరల్ సీఐ ఎల్ అప్పలనాయుడు సందరించి అక్కడ స్కూల్ విద్యార్థిని లతో పలు విషయాల పై మాట్లాడారు ఈ రోజుల్లో మహిళలు పిల్ల ల పై జరుగుతున్న దాడుల నుంచి ఏ విదంగా రక్షణ పొందాలో తెలిపారు పాఠశాల వాతావరణం అలాగే అక్కడ విద్య నేర్పించే విధానం విద్యార్థినిలు 10 వ తరగతి ఇతర పోటీలలో సాధించిన విజయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ పాత్రో సిబ్బంది ని అభినందించారు అమ్మాయిలు ఏళ్ల వేళలా అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తం గా ఉండాలి అని బాడ్ టచ్ గుడ్ టచ్ అంటే ఏమిటో తెలుసుకుని ఎవరైనా మీకు ఇబ్బంది కలిగించే ప్రయత్నం చేస్తే తెలివిగా వ్యవహరించి వారి నుంచి తప్పించు కోని తల్లి దండ్రుల లకు లేదా పోలీస్ లకు తెలపాలని సూచించారు ఈ కార్యక్రమం లో ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ సిబ్బంది స్కూల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## తల్లిపాలతోనే బిడ్డకు లాభాలు



**రామభద్రపురం, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** తల్లిపాలతోనే బిడ్డకు శ్రేష్టమైనవని ఐసీడీఎస్ సూపర్వైజర్ కృష్ణకుమారి అన్నారు. మండలంలోని బుస్యవలస గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలతో ఎన్నో లాభాలు ఉన్నాయని, కావున ప్రతీ ఒక్కరూ తల్లిపాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తల్లిపాల ఆవశ్యకతపై విస ృత ప్రచారం చేయాలన్నారు. తల్లిపాలు ఇవ్వడంవల్ల భవిష్యత్తులో బ్రస్ట్ క్యాన్సర్ రాదని, డెలివరీ తరువాత తల్లుల్లో ఒబిసిటీ రాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మంగమ్మ రామలక్ష్మి ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పట్టణంలో ప్రపంచ తల్లి పాలు వారోత్సవాలు



**బొబ్బిలి, ఆగస్టు 05: మేజర్ న్యూస్:** బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల ఆరవ వార్డు దేవాంగుల వీధిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను మంగళవారం ఘణంగా నిర్వహించారు. ఈ మేరకు మాతా శిశు సంక్షేమ శాఖ కార్యాలయానికి చెందిన పర్యవేక్షకురాలు ప్రభావతి ఆధ్వర్యంలో 5, 6 వార్డులకు చెందిన 7 అంగన్వాడీ సెంటర్లకు చెందిన కార్యకర్తలు దేవాంగుల వీధి చేరుకున్నారు . తల్లిపాల వారోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి ముర్రిపాలుబిబిడ్డకు మొదట టీకా , పుట్టిన గంటలోనే బిడ్డకు తల్లిపాలు తాగించాలని గర్భిణీలు, బాలింతలు చిన్న పిల్లలకు తల్లి పాలు విశిష్టత ,పౌష్టికాహారం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి పర్యవేక్షకురాలు ప్రభావతితో పాటు అంగన్వాడీ కార్యకర్తలు నాగిరెడ్డి కామేశ్వరి,రెడ్డి శ్రీలక్ష్మి, పట్నాల వాసవి, రొంపల్లి చంద్ర లీల, కడమటి కృష్ణవేణి, గంబలి సులోచనా రాణి, లాడి శ్రీదేవి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సత్కారం



**రామభద్రపురం, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సుదీర్ఘ కాలం పనిచేసి బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్లిన 7గురు ఉపాధ్యాయులను సత్కరించే కార్యక్రమాన్ని హెచ్ ఎమ్ వేణు,ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఇంగ్లీష్ పాఠశాల సహాయకులు జె సి రాజు మాట్లాడుతూ బదిలీపై వెళుతున్న నాభుషణం, రాజ శేఖర్, సివ్వన్నాయుడు, బొప్పే రవికుమార్, ఎమ్ టి యెస్ ఉపాధ్యాయులు టి కృష్ణ, రమణ మూర్తి, సత్యం లు నాయుడువలస పాఠశాలకు ,విద్యార్థుల విద్యా భోదనకు చేసిన సేవలు చిరస్మరనియం అని అన్నారు. ఈ సందర్భంగా 7గురు ఉపాధ్యాయులనువదుశ్శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీశ్వరి, రాజమ్మ, కృష్ణం నాయుడు, రమణ విద్యార్థులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతి



**భోగాపురం, ఆగస్టు 5, మేజర్ న్యూస్:** జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భోగాపురం ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఎం కుశరాజు, మండల అధ్యక్షులు వై శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంగళవారం నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగమాధవిని కలసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. పాత అక్రిడిటేషన్ కార్డులను పొడిగించకుండా కొత్తకార్డులు మంజూరు చేయాలన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలలో జర్నలిస్టు యూనియన్‌లకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. సీనియర్ పాత్రికేయులు సవరవిల్లి శంకర్రావు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు హెల్త్‌స్కీమ్ మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రమాధభీమా పథకం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఏలూరు రమణ మాట్లాడుతూ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని అమలు చేయాలని, విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పాత్రికేయుల పించన్లను మనరాష్ట్రంలో ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాయి రాజు, సంయుక్త కార్యదర్శి మహంతి రవికుమార్, కోశాధికారి పుట్టేపు రామకృష్ణ, రవితేజ, ఆళ్ళ వెంకటేష్, వెంకన్న, గోపి తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

## కలవరాయి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**బొబ్బిలి, ఆగస్టు 05: మేజర్ న్యూస్:** మండలం లోని కలవరాయి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ఖరీఫ్ పంట కాలములో వివిధ పంటలపై ఎరువుల యజమాన్యం మరియు ఎంత మోతాదులో ఎరువులు వాడాలి అనే విషయంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. ఎక్కడ వరికి మొదటి దఫా దమ్ములో బస్తా డి ఏ పి 25 కేజీలు నుండి 30 కేజీల వరకు యూరియా వాడాలి. రెండవ దఫాలో యూరియా గుళిక రూపంలో బదులుగా నానో యూరియా ని విధిగా వాడుకోవాలి. అలాగే కౌలుదారులకు గుర్తింపు కార్డులు జారీ వర్తికతన చేస్తూ అన్నదాత సుఖీభవ కోసం గానీ పంటలను మోది కోసం గానీ బ్యాంకులో పంట రుణాల కోసం గానీ వాటిని సంబంధిత రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించవలసినదిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు మరియు గ్రామ వ్యవసాయ సహాయకురాలు రమాదేవి పాల్గొనడం జరిగినది.

# చిన్నారుల ఎదుగుదల తల్లి పాల తోనే సాధ్యం..

## మహిళ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కేవీ రామలక్ష్మి..



**విశాఖపట్నం, ఆగష్టు 5, మేజర్‌న్యూస్:** చిన్నారుల శారీరక ఎదుగుదల తల్లి పాల తోనే సాధ్యమని మహిళ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కేవీ రామలక్ష్మి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా నగరంలోని లుంబిని పార్క్ ధోబి కాలనీ వద్ద ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన ప్రాజెక్ట్ స్థాయి సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యంగా శిశువు పెరుగుదలలో తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ, బాలింత మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని అందిపుచుకోవాలన్నారు. చిన్నారుల ఎదుగుదల పర్యవేక్షణ పరికరాలు,క్యాలిబరేషన్ వంటి అంశాలపై సభలో ఆమె ప్రసంగించారు. అంగన్వాడీ కార్యకర్తలు పిల్లల గ్రోత్ విషయంలో పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు.. అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల శాత శాతం పెంచడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గర్భిణి గా ఉండేటప్పుడు, ప్రసవం అయిన తర్వాత తల్లి బిడ్డ ఆరోగ్యంవంతంగా ఉండేలా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు తెలియజేశారు. మెడికోవర్ గైనకాలజిస్ట్ కిరణ్మయి మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. కాగా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గర్భిణీ స్త్రీలు సెల్ఫీ స్టాండ్ మహిళలకు ఎంతగానో ఆకర్షించింది. సెల్ఫీ స్టాండ్ వద్ద మహిళలు ఉత్సాహంగా ఉల్లాసంగా ఫోటోలు తీసుకున్నారు. అనంతరం తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణీ , అర్బన్ సీడీపీఓ కె. నీలిమ, సహాయక సీడీపీఓ శ్రీ లత, సెక్టార్ సూపర్ వైజర్ లు సిల్వియా, వెనిసా, కుమారి, జ్యోతి, యూపీ హెచ్ సి వైద్యులు రమ్య, చరణ్ సాయి, పెద్ద సంఖ్యలో అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీ బాలింత మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# క్యాబినెట్ సబ్ కమిటీ ద్వారా జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం

## ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులతో మంత్రి నాదెండ్ల మనోహర్



**విశాఖపట్నం, ఆగష్టు 5, మేజర్‌న్యూస్:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి క్యాబినెట్ సబ్ కమిటీ కృషి చేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు మంగళవారం జర్నలిస్టుల కోర్కెల దినాన్ని విశాఖ జిల్లా జర్నలిస్టులు పాటించారు. అందులో భాగంగా జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ ను కలిసి సమస్యలను వివరించారు.అనంతరం విశాఖ జిల్లాకు విచ్చేసిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిసి వినతి పత్రం అందజేసి రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.ప్రధానంగా కొత్త అక్రిడిడేషన్లు ఇవ్వకపోవడం వల్ల చాలామంది జర్నలిస్టులు నష్టపోతున్నారని వివరించారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులను కొన్ని రకాల ఆరోగ్య సమస్యలకు గుర్తించడం ద్వారా పూర్తిస్థాయి న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు.కూటమి ఎన్నికల మేనిఫెస్టో ఆమీ మేరకు జర్నలిస్టులకు ఉచితంగా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా రిటైర్డ్ జర్నలిస్టులకు రూ. 10వేలకు తగ్గకుండా పెన్షన్ సదుపాయం కల్పించాలని, గతంలో మాదిరిగానే ప్రెస్ అక్రిడేషన్ల కమిటీలలో జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని,ప్రమాద బీమా సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఏపీయూడబ్ల్యూజే విశాఖ జిల్లా నగర అధ్యక్షులు కె.రాము, జిల్లా ప్రధాన కార్యదర్శి రావులవలస రామచంద్ర రావు తదితరులు జర్నలిస్టుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల ప్రెస్ అక్రీడేషన్ల సమస్య పరిష్కారానికి సబ్ కమిటీని నియమించింది అని అందులో మంత్రి కందుల దుర్గేష్ ఉన్నారని గుర్తు చేశారు. ఇతర సమస్యల పరిష్కారానికి కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.చంద్రమోహన్, డి. హరినాథ్, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు చందు యాదవ్, గోగుల శ్రీనివాస రావు,సుధ,భరత్,మనభూమిసత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే గాజువాక అధ్యక్షులు పరశురాం, జిల్లా కార్యవర్గ సభ్యులు రామనాయుడు తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# మునగపాక పోలీస్ స్టేషన్‌ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**మునగపాక, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారంమునగపాక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్‌కు చేరుకున్న ఆయనకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ధనుంజయ రావు, ఎస్సై పి.ప్రసాద రావు మొక్కలు అందిస్తూ ఆత్మీయంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.పెండింగ్ కేసుల దర్యాప్తు స్థితిని సమీక్షించి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రేవ్ మరియు నాన్-గ్రేవ్ కేసుల ఫైళ్లను సవివరంగా పరిశీలించి, కోర్టు డిస్పోజల్ వేగవంతం చేయాలని, చార్జ్‌షీట్ దాఖలు చేసిన కేసుల్లో ట్రయల్ త్వరగా పూర్తి చేసి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి, మత్తుపదార్థాల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా నిఘాను పెంచాలని, ప్రజల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం అవగాహన కల్పించాలని సూచించారు.రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ తదితర అంశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మహిళల భద్రత కోసం మహిళా చట్టాలపై అవగాహన, శక్తి యాప్ వినియోగంపై విద్యార్థులకు, మహిళలకు మేల్కొలిపే కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.గ్రామస్థాయిలో సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలపై ప్రజల్లో అవగాహన పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం స్టేషన్ సిబ్బందితో మమేకమై, ప్రతి పోలీసు నిబద్ధతతో, క్రమశిక్షణతో విధులను నిర్వహించాలని ప్రోత్సహించారు. గ్రామాల్లో అనుమానితుల కదలికలపై సమాచార సేకరణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు విని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పరవాడ ఇన్చార్జి డిఎస్పీ బి.మోహన రావు, ఎలమంచిలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.ధనుంజయ రావు, మునగపాక ఎస్సై పి.ప్రసాద రావు ఏఎస్ఐలు లాల రామకృష్ణ, త్రినాధ రావు, కేఎస్ దొర, సహా స్టేషన్ సిబ్బంది రమణ, శివ, మూర్తి తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణపులోవ రిజర్వాయర్ నీటిని కాలువలోకి విడుదల



**రావికమతం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** మండలంలో కళ్యాణపులోవ రిజర్వాయర్ నీటిని సాగునీటి కాలువలోకి ఎమ్మెల్యే కేఎస్ ఎన్ రాజు మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ ఆయకట్టు భూములు ఖరీఫ్ సీజన్లో సాగుకు నీరు విడుదల చేయాలన్న ఆయకట్టుదారుల కోరిక మేరకు నీటిని విడుదల చేశామన్నారు. రోజుకు రెండు క్యూసెక్కులు చొప్పున 30 రోజులపాటు నిరంతరంగా నీరు విడుదల చేస్తామని వివరించారు. ఖరీఫ్ సాగుకు అవసరమైన నీరు పూర్తి స్థాయిలో లేనందున రైతులు నీటిని పొదుపుగా ఉపయోగించుకోవాలని కోరారు. రిజర్వాయర్ ఆధునీకరణకు 20 కోట్ల రూపాయల తో ప్రతిపాదనలు తయారు చేశామన్నారు. ఆమోదానికి ప్రభుత్వానికి పంపుతున్నామని చెప్పారు. ఈ నిదురతో రిజర్వాయర్, సాగినటి కాలువల పూడిక తీస్తామన్నారు. ధ్వంసమైన సిమెంట్ కాలువలు కు మరమత్తు చేస్తామన్నారు. సాధ్యమైనంత వరకు ఖరీఫ్ సీజన్ లోనే రిజర్వాయర్ ఆధునికరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మాడుగుల బుచ్చయ్యపేట రావికమతం మండలాల కు సాగునీరు అందించే కుడి కాలువ గుర్రపు డెక్క తో నిండిపోయిన విషయం తెలిసిందే. ఇటీవల రిజర్వాయర్ ఆధునికరణకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది వీటితో చేపట్టబోయే పనులకు రావికమతం మండలం కానాడ వద్ద ఉన్న కాలువ పూడిక తీత పనులు ఎమ్మెల్యే రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు, మాజీ పార్టీ అధ్యక్షుడు రాజానకొండ నాయుడు, మాజీ ఎంపీటీసీ బంటు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ జెర్రిపోతుల రాంబాబు, మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు సాలాపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక పునరుజ్జీవనం కోసమే సివి రచనలు

## ప్రొఫెసర్ కె.ఎస్. చలం



**విశాఖపట్నం, ఆగష్టు 5, మేజర్‌న్యూస్:** సమతా సాహితి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నగరంలోని ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో ప్రముఖ రచయిత సీవీ సాహిత్య పరామర్శ సభ జరిగింది. డాక్టర్ మాటూరి సభకు అధ్యక్షత వహించారు. యూపీఎస్సీ పూర్వ సభ్యుడుఆచార్య కె. ఎస్. చలం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం సీవీ తన రచనలు సాగించారన్నారు. డా. ఎం. సుబ్బారావు సీవీ రచనల్లోని సామాజిక విషయాల మీద మాట్లాడారు. డా. క్షేత్రపాల్ రెడ్డి సీవీ రచనల ప్రాసంగిత నేటికీ అవసరమని చెప్పారు. డాక్టర్ బండి సత్యనారాయణ సీవీ సాహిత్య మీద ఇంకా విస్తృతంగా ప్రచారం, పరిశీలన అవసరమన్నారు. రచయితలు ఉప్పల అప్పల రాజు, డీవీ సూర్య రావు , వేమన , మహేష్ చిన్నారావు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



**ఆమదాలవలస, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆమదాలవల శాఖ కోరారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ముందుగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అడ్డగోలు నిబంధనలతో అక్రిడేషన్ల సంఖ్యను సగానికి సగం కుదించిందని తెలిపారు. పాత అక్రిడేషన్లు గడువును పదే పదే పొడిగిస్తూ కొత్త అక్రిడేషన్లు ఇవ్వకుండా గత ప్రభుత్వం జర్నలిస్టులను తీవ్రంగా వేధించింది. దీంతో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ ఆగిపోవడమే కాకుండా హెల్త్ కార్డు పొందే అవకాశాన్ని కూడా కోల్పోయారు. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ కార్డు పథకంలోని లోటుపాట్లను సవరించి మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలు నియామకాలను సవరించి పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు అందిస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని వివరించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడేషన్లు గడుగు ఆగస్టు 31వ తేదీ నుండి పూర్తి కానున్నది. మరోసారి గడువు పొడిగించకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డు అందించాలని కోరారు. విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛన్ పథకాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రారంభించాలని, రాష్ట్ర జిల్లా స్థాయి అక్రిడేషన్ కమిటీలో జర్నలిస్టు యూనియన్లకు ప్రాధాన్యత కల్పించాలి. పాత అక్రిడేషన్ కార్డులు గడువు పొడిగించకుండా పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడేషన్ కార్డులు వెంటనే అందించాలి. వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ మరింత ప్రయోజనకరంగా అందించాలి. వర్కింగ్ జర్నలిస్ట్ ప్రమాద బీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలి అని కోరుతూ తహసిల్దార్ రాంబాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గురుగుబెల్లి ప్రసాదరావు, తమ్మినేని వాసుదేవరావు, జి. చిరంజీవి, తాండ్ర అప్పలనాయుడు, కె.వి రమణ, ఎస్పీ రాహుల్, డిల్లేశ్వరరావు, అన్నెపు రమేష్ ఉన్నారు.

# గడ్డి విత్తనాలు సబ్సిడీపై పంపిణీ



**సారవకోట, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం రైతులకు గడ్డి విత్తనాలు పశుగ్రాసం పెంపకం కోసం 240 కేజీలు వచ్చాయని ఐదు కేజీలు ప్యాకెట్టు 460 రూపాయలు ఖరీదు కాగా 75 శాతం సబ్సిడీపై జొన్నరకు గడ్డి విత్తనాలు కేవలం 110 రూపాయలకు మాత్రమే పంపిణీ చేయబడుతున్నామని కావలసిన రైతులు సార్వకోట వెటర్నరీ కార్యాలయముకు వచ్చి తీసుకు వెళ్ళ వచ్చునని వెటర్నరీ ఇన్చార్జి ఏ డి ఎం కరుణాకర్ మంగళవారంతెలియజేశారు.

# మన మిత్ర అవగాహన కార్యక్రమం



**నందిగాం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు ఈరోజు ఉదయం నందిగాం మండలం కొత్తగ్రహారం గ్రామం లో మన మిత్ర (వాట్సాప్ గవర్నన్స్ ) కార్యక్రమం అవగాహన ర్యాలీ జరిగింది. ప్రభుత్వం అందించే డిజిటల్ సేవలు కోసం ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బర్ల చంద్రకళ కిష్టమ్మ,పంచాయతీ సెక్రటరి కుమారి, లతీష్ కుమార్, హరీష్, సర్వేయర్, వెటర్నరీ డాక్టర్, టీడీపీ సీనియర్ కార్యకర్తలు , ప్రజలు పాల్గొన్నారు.

# లూపిన్ కంపెనీ ప్రమాదం గురించి పోలీస్ శాఖ నుండి వివరణ

**పరవాడ, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** సోమవారం తెల్లవారుజామున లుపిన్ పరిశ్రమలో విష వాయువుల లీకు విషయంలో జరిగిన వాస్తవ పరిస్థితులపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరవాసి మల్లికార్జునరావు మంగళవారం రాత్రి ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో సోమవారం తెల్లవారుజాము న సుమారు 03:15 గంటల సమయంలో, షిఫ్ట్ ఇంచార్జ్ మాత సాయి కుమార్ లూపిన్ మానుఫాక్చరింగ్ సొల్యూషన్స్ లిమిటెడ్, పరవాడలోని ప్రొడక్షన్ బ్లాక్-2లోని ఏ ఎన్ ఎఫ్ డి ప్రాంతాన్ని పర్యవేక్షణ నిమిత్తం సందర్శించారని ఆ సమయంలో అక్కడ విధుల్లో ఉన్న కెమిస్ట్ కె గణేష్ మాస్క్ ధరించి పని చేస్తుండగా, సాయికుమార్ మాస్క్ మరియు లేకుండా ఉన్న కారణంగా పని ప్రదేశంలో స్వల్ప అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. వెంటనే స్పందించిన కంపెనీ సిబ్బంది ఆయన్ని కిమ్స్ హాస్పిటల్, గాజువాకకు తరలించారనీ అన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు, ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు అన్నారు. అయితే ఆ ప్రదేశానికి దగ్గరలో పనిచేస్తున్న కెమిస్ట్ గణేష్ తోపాటు అదే ప్రొడక్షన్ బ్లాక్‌లో విధులు నిర్వహిస్తున్న కెమిస్టులు, రామునాయుడు, సూరీనాయుడు, నరేశ్ మరియు సేఫ్టీ అబ్జర్వర్ పి.రాఘవేంద్ర అనే మొత్తం ఐదుగురిని కూడా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ఆసుపత్రికి తరలించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారని అన్నారు. కంపెనీ మరియు హాస్పిటల్ వర్గాల ప్రకారం, వారందరికీ ఎటువంటి లక్షణాలు గానీ, ఆరోగ్యపరమైన ప్రభావం గానీ లేవు అని నిర్ధారించడంతో వారు పూర్తి ఆరోగ్యం తో ఉన్నందున వారందరినీ మంగళవారం ఉదయం డిశ్చార్జ్ చేశారని తెలిపారు.

# బ్లాంకెట్ సర్వేపై సమావేశం



**సారవకోట, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** సారవకోట మండల సమావేశ భవనంలో మంగళవారం పశు శాఖ సిబ్బందితో సారవకోట హిరమండలం రెండు మండలాలకు సంబంధించిన సిబ్బంది తో ఏడి ఇంచార్జి ఎం కరుణాకర్ బ్లాక్ సర్వే పై సమావేశం నిర్వహించారు ముఖ్య ఉద్దేశం ఏమనగా రైతులకు అవసరమయ్యే పశుగ్రాసం పెంపకం దాన పశువులు పెంపకం లోన్లు కొన్ని రకాల పరికరాలు రైతుల కోరిక మేరకు వారితో మాట్లాడి ఈ పథకాలు అమలుపై సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ వైద్యులు సారవకోట సిహెచ్ కిషోర్ కుమార్ హిరమండలం వెటర్నరీ వైద్యులు రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఎన్నికల హామీలు..

## గాలిలో కలిపేస్తున్న ప్రభుత్వాలు...



**నరసన్నపేట, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో వచ్చిన జర్నలిస్టులకు మాత్రం నిరాశే ఎదురవుతుంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చిన తర్వాత గాలిలో కలిసిపోతున్నాయి. జర్నలిస్టులు కూడా ఓటర్లే. వారికి కూడా కుటుంబాలు ఉన్నాయి. ప్రతి ఎన్నికల్లో జర్నలిస్టుల కుటుంబాలు ఓట్లు వేయడమే కాకుండా, మరి కొంతమందికి మోటివేట్ చేసి, ఓట్లు వేయిస్తున్న వారే! రాష్ట్రంలో లక్షల్లో ఉన్న మహిళల కోసం "ఉచిత బస్సు ప్రయాణం" ఏర్పాటుచేసిన కూటమి ప్రభుత్వం, రాష్ట్రంలో వేలల్లో ఉన్న జర్నలిస్టులకు ఉచిత ప్రయాణం ఏర్పాటు చేయలేదు. అలాగే కల్లు గీత కార్మికులకు, చేనేత కార్మికులకు, కళాకారులకు పింఛన్ సదుపాయం ఏర్పాటుచేసిన కూటమి ప్రభుత్వం, 50 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు పింఛన్ సదుపాయం ఏర్పాటు చేయకపోవడం విచారకరం. జీతాలు తీసుకొని ఉద్యోగులు చేసే ప్రతి ఉద్యోగస్తులకు బ్యాంకుల ద్వారా రుణాలు, ప్రయాణం చేస్తే డి.ఏ, టీ.ఏ లు అందించే ప్రభుత్వాలు, జర్నలిస్టులకు ఉచిత రుణాలు అందజేయకపోవడం బాధాకరం. పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసే ప్రభుత్వాలు, జర్నలిస్టులకు ఉచితంగా కంప్యూటర్లు అందించకపోవడం హాస్యాస్పదం. జర్నలిస్టులకు అండగా ఉంటామని చెప్పే, ప్రతీ ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల, జర్నలిస్టుల కుటుంబ సభ్యుల పట్ల పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకపోవడం విచారకరం. జీతాలు లేకుండా కేవలం లైన్ అకౌంట్ లపై ఆధారపడి కుటుంబ పోషణ చేసుకుంటున్న జర్నలిస్ట్ లకు ఈ కూటమి ప్రభుత్వమైన న్యాయం చేస్తుందా? అని సందేహం కలుగుతుందని నరసన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు టీవీ చంద్రమోహన్ దేవ్ ఆవేదన వ్యక్తం చేశారు.

### జర్నలిస్ట్ సమస్యలను పరిష్కరించాలి

ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో తాహాసిల్దార్ వినతి పత్రం..నరసన్నపేట ప్రెస్ క్లబ్( ఏపీయూడబ్ల్యూజే), ఆధ్వర్యంలో మంగళవారం నరసన్నపేట తహసిల్దార్ కార్యాలయం ముందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ధర్నా నిర్వహించారు. గత సంవత్సరం నుండి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇస్తానని చెప్పి కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుంది.

## చీమలపల్లిలో త్రాగునీటి కష్టాలపై స్పందించిన సర్పంచ్ బుజ్జి

### వాటర్ ట్యాంక్ మరమ్మత్తులు ప్రారంభం



**అచ్యుతాపురం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** చీమలపల్లి గ్రామంలో త్రాగునీటి సమస్యపై ప్రజలు వాపోతుండటంతో గ్రామ సర్పంచ్ సియాద్రి బుజ్జి తక్షణమే స్పందించారు. సుమారు 15 రోజులుగా తాగునీటి కొరతను ఎదుర్కొంటున్న గ్రామస్తుల కోసం మంగళవారం ఉదయం వాటర్ ట్యాంకు మరమ్మత్తు పనులను ప్రారంభించారు. గ్రామంలోకి నీరు సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో, పైప్ లైన్లను పరిశీలించి, ట్యాంకు లీకేజీలను నివారించే చర్యలు చేపట్టారు. "ఒకరికి కూడా నీటి కోసం కష్టాలు రాకూడదనేదే నా లక్ష్యం," అని సర్పంచ్ బుజ్జి తెలిపారు. గ్రామస్తులు ఈ చర్యలను ప్రశంసిస్తూ, సర్పంచ్ స్పందన పట్ల హర్షం వ్యక్తం చేశారు. త్వరితగతిన సమస్య పరిష్కారానికి ఈ చర్యలు ఉపయుక్తం కావాలని స్థానికులు ఆశిస్తున్నారు.


## ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ డిమాండ్స్ నెరవేర్చాలి

### డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం



**దేవరాపల్లి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక డిప్యూటీ తహసీల్దార్ కె. అప్పారావుకు దేవరాపల్లి మండల విలేకరులు వినతి పత్రం అందజేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు వెంటనే జారీ చేయడం సహా జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల విలేకర్లు బి. రామరాజు, డి. సన్యాసిరావు, పి. గణేష్, పి. నానాజీ, కె. అప్పారావు, బి వి ఎస్ ప్రసాద్, జి. నగేష్, ఎం. ఆరి నాయుడు, ఆర్. రాజు, కె. అప్పలరాజు, వి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## టిడిఆర్ బాండ్స్‌కు అంగీకారం



**మునగపాక, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మెయిన్ రోడ్డుకు సమీపంలో మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, వారి బంధువులు స్థలాలు రోడ్డు విస్తరణలో కోల్పోవడంతో టిడిఆర్ బాండ్లు తీసుకునేందుకు అంగీకారం తెలుపుతూ మండల తహసిల్దార్ పి సత్యనారాయణకు పత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో పెంటకోట అజయ్, పెంటకోట స్వాతి, పెంటకోట ఆదినారాయణ, పెంటకోట ఆదినారాయణ నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## క్యాన్సర్ బాధితుడుని పరామర్శించిన పంచకర్ల వెంకటేశ్వరరావు



**సబ్బవరం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం ఇరువాడ పంచాయతీ శివారుగణపతి నగర్ గ్రామానికి చెందిన జన సైనికుడు నలమర్ల యుగేందర్ క్యాన్సర్ తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల వెంకటేశ్వరరావు ఈరోజు ఒమేగా క్యాన్సర్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గం సీనియర్ నాయకులు బి .ఏ .రావు (అడ్వకేట్), మండల అధ్యక్షుడు కర్రి కనకరాజు, బంతి కోళ్ల పద్మ, రెండవ వార్డ్ మెంబర్ శేఖర్, పల్లి మంగరాజు, జెట్టి ప్రసాద్, ఆ గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు



**దేవరాపల్లి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** మండలంలోని కాశీపురం జనసేన పార్టీ కార్యాలయంలో మాడుగుల నియోజకవర్గం పరిధిలోని దేవరాపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పార్టీ కార్యకర్తలు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . మరి కొంతమంది ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు అభిమానుల మధ్య జన్మదిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు . చీడికాడ మండలంలోని అప్పలరాజు పురం ఓల్డ్ ఏజ్ హోమ్ లో వృద్ధులకు అల్పాహారం పాలు పండ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో మాడుగుల మార్కెట్ కమిటీ డైరెక్టర్ పైడా మధుసూదన్ రావు, మండల ఉపాధ్యక్షుడు ఇంటి సురేష్, ప్రధాన కార్యదర్శి హేమంత్, మండల శాఖ అధ్యక్షులు పవన్, మండల కార్యదర్శి ముచ్చు దుర్గారావు, మండల ఉపాధ్యక్షులు సూరిబాబు, జనసేన నాయకులు జగదీష్, ప్రసాద్, ఉగ్గిన సన్యాసిరావు, తెనుగుపూడి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నందారపు శివశంకర్, మండల ప్రధాన కార్యదర్శి మలిపిరెడ్డి రామచరణ్, తెనుగుపూడి గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం వెంకి నాయుడు అధిక సంఖ్యలో కార్యకర్తలు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

### - ఏపీయూడబ్ల్యూజే పాయకరావుపేట ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస కుమార్



**పాయకరావుపేట, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పిలుపు మేరకు పాయకరావుపేట ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస కుమార్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోర్కెల దినం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ మహేశ్వరరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కొమ్మర్తి గోవింద్ మాట్లాడుతూ పాత అక్రిడిటేషన్ల గడువును పొడిగించకుండా, రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడిటేషన్లు వెంటనే ఇవ్వాలని, రాష్ట్ర, జిల్లా స్థాయి, అక్రిడిటేషన్ కమిటీలలో జర్నలిస్టుల యూనియన్స్ కు ప్రాతినిధ్యం కల్పించాలని, వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలని, స్కీం అమలులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ఒక త్రైపాక్షిక పర్యవేక్షక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని, విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛను పథకాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం ఏపీయూడబ్ల్యూజే మాజీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ జీవీడి ప్రసాద్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు వెలగా లోవరాజు, మాజీ అధ్యక్షులు కుందూరు రానా, జీవి రమణ, గణేష్, కిల్లాడ జ్యోతి రాజు, వెలగా సత్యనారాయణ, జి.శివప్రసాద్, పల్లా ప్రసాద్, సఖిలేటి రాము, కే. నాగార్జున, నాని, శామ్యూల్, శ్రీను, నానాజీ, కృష్ణ, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజు బాబు సూరికి మోసం గ్యారంటీ గ్రామ రచ్చబండ కార్యక్రమం




**అచ్యుతాపురం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** బాబు షురూటీ మోసం గ్యారంటీ – గ్రామ రచ్చబండ కార్యక్రమం యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మ శ్రీ బాబు షురూటీ మోసం గ్యారంటీ గ్రామ రచ్చబండ కార్యక్రమంలో భాగంగా 4వ రోజు రాంబిల్లి మండలంలోని లిమ్మాపాలెం, ధిమిలి గ్రామాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిచయం అవుతూ, గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని చంద్రబాబు మోసాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలని ప్రతి కార్యకర్తను ధర్మశ్రీ ఆకాంక్షించారు. వైసీపీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాంబిల్లి ఎంపీపీ శిరీష శ్రీనుబాబు రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ కోవిరి రామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు నెట్టెం సత్యనారాయణ గోకివాడ నీరుకుండ వెంకట సూర్యనారాయణ మాస్టర్ , బోద్దపు అప్పన్నదొర , నగిరెడ్డి కృష్ణ , కేజీ పాలెం సర్పంచ్ హరి ఎలమంచిలి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ధూధి నరసింహమూర్తి మండల యువజన అధ్యక్షుడు దూలి వెంకీ ఆయా గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీ లు స్థానిక వైసీపీ నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు, విద్యుత్ భారం ప్రజలపై వద్దు..

## - సిపిఐ డిమాండ్...




**నరసన్నపేట, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** స్మార్ట్ మీటర్లు రద్దు చేయకుంటే పోరాటం తప్పదు,విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై భారం తగదుఅని సిపిఐ డిమాండ్ చేసింది. ప్రజల పైన ఎటువంటి భారాలు వేయమని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజల పైన ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారాన్ని మోపిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నరసన్నపేట మండల కేంద్రంలో తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలపై విద్యుత్ భారాలను మోపడం సరికాదని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని అని చెప్పిన తెలుగుదేశం పార్టీ ఈ రోజున స్మార్ట్ మీటర్లను రంగంలోకి తీసుకువచ్చి స్మార్ట్ మీటర్లను బిగిస్తున్న పరిస్థితి అందరికీ తెలిసిందేనని, సెకి ఒప్పందాన్ని రద్దు చేయమని డిమాండ్ చేసిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయిందని అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక మాట గా ప్రభుత్వం కొనసాగుతుందని,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను మోసగించవద్దని,రాష్ట్రంలోడబల్ఇంజన్ సర్కార్ ప్రభుత్వం కరెంట్ చార్జీల భారాన్ని తొలగించాలని స్మార్ట్ మీటర్లు సాగుతున్న దోపిడీని అరికట్టలని,స్మార్ట్ మీటర్ రద్దు చేయాలననీ అదా నీతో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని రద్దుచేసి ముఖ్యమంత్రి పారదర్శకత్వం నిరూపించుకోవాలని అన్నారు. ఒక ప్రక్క పేద ప్రజలు పొట్టకూటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇలా కరెంటు చార్జీలు పెంచడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలో ఇప్పటికే నాలుగు సార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై పెను బారాన్ని మోపిందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్మార్ట్ మీటర్ లను రద్దుచేసి, కరెంట్ చార్జీలు తగ్గించాలని లేని యెడల భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఆర్. అరవింద్ సిపిఐ నాయకులు ఎన్. మధుసూదన రావు,భాస్కరరావు, కర్ణ,లవుడు, విజయ్, చిన్నబాబు, కుమార్,వాసు, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

## యానిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం కరుణాకర్ బాధ్యతలు స్వీకరణ



**సారవకోట, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం హిరమండలం రెండు మండలాలకు ఏడిగా విధులు నిర్వహిస్తారు ప్రస్తుతం పాతపట్నంమండలం కు ప్రత్యేక అధికారిగా వెటర్నరీ ఏడి గా విధులు నిర్వహిస్తున్నారు రైతులకు అవసరమైన లోన్లు శాఖా పరంగా ఇతర అవసరాలు కావలసినవి ఉంటే తనకు సంప్రదించాలని కోరారు.

## సెప్టెంబర్లో శ్రీముఖ లింగేశ్వర చరిత్ర సినిమా ట్రైలర్



**జలుమూరు, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర క్షేత్ర విశిష్టతపై శ్రీదేవి పిక్చర్స్ సారధ్యంలో శత చిత్రాల దర్శకుడు సాయి ప్రకాష్ దర్శకత్వం వహిస్తున్న సందర్భంగా ఇటీవల విశాఖపట్నం లో మర్యాదపూర్వక భేటీ జరిగింది. ఈ సందర్భంగా సెప్టెంబర్ లో శ్రీముఖలింగేశ్వర క్షేత్ర మహత్యం ట్రైలర్ విడుదల చేస్తున్న తరుణంలో పలువురు పాత్రల స్క్రీన్ టెస్ట్ చేయటం జరిగింది.. వచ్చేయాడాది నవంబర్ కల్లా చలనచిత్ర నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.. అలాగే ఆలయ ప్రాంగణంలో షూటింగ్ అనుమతులు కొరకు చర్చించడం జరిగింద,, ని శ్రీముఖలింగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు నాయుడు గారి రాజశేఖర్ తెలియజేశారు.

## ప్రజలపై భారాలు వేయవద్దు




**మెలియాపుట్టి, ఆగస్టు 6, మేజర్‌న్యూస్:** విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలపై భారాలు వేయొ ద్దని, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే సూరయ్య, జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి పోలాకి ప్రసాదరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల వద్దు, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని, విద్యుత్ భారా లకు వ్యతిరేకంగా ఆధ్వర్యంలో మంగళవారం మెలియాపుట్టి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్లుకు వ్యతిరేకంగా మాట్లాడిన కూటమి నాయ కులు అధికారంలోకి వచ్చిన తరువాత అదానీ స్మార్ట్ మీటర్లు బిగించడం ప్రజలను మోసగించడమేనని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలను తీవ్రంగా దోపిడీ చేయడా నికి పూనుకుంటున్నారని విమర్శించారు. అదానీ స్మార్ట్ మీటర్లు ఖర్చులు నిమిత్తం 93 నెలల్లో అదనపుచార్జీలు వసూలు చేస్తారన్నారు. ఇళ్ళకు బిగించకుండా ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. స్మార్ట్మీటర్స్కి వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమాలలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ మేరకు సమస్యను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ శాఖ ఏఈ బోద్దు శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమములో దామోదర్ ,ఉమా ,నిరంజన్, తాతారావు ,తదితరులు ఉన్నారు.

## 16 కిలోల గంజాయితో ఇద్దరు నిందితులు అరెస్ట్



**పలాస, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** పలాస రైల్వే స్టేషన్ నుంచి తమిళనాడు రాష్ట్రానికి అక్రమంగా 16 కిలోల గంజాయి తరలించేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు నిందితులను మంగళవారం అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని కాశీబుగ్గ డిఎస్పీ వి.వెంకట అపారావు తెలిపారు.పోలీసులు కథనం ప్రకారం తమిళనాడు రాష్ట్రం టెన్ కాశీ గ్రామానికి చెందిన ముత్తు రామన్, మారీ ముత్తు అనే వ్యక్తులకు అదే ప్రాంతానికి చెందిన మణికంఠ అనే వ్యక్తి ఒరిస్సా రాష్ట్రం రాయఘడకు చెందిన పిత్తావానకు పరిచయం చేశారు.ఒరిసాకు చెందిన పిత్తావాన్ గ్రామంలో గంజాయిని పండించి,విక్రయిస్తూ ఉంటాడు. పిత్తావాన్ నుంచి గంజాయిని తీసుకువస్తే కిలోకు 1500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, ముత్తు రామన్,మారీ ముత్తు అనే వ్యక్తులతో మెలపాపూర్ ఒప్పందం కుదుర్చుకోవడంతో వీరు ఇరువురు పలాస రాగా వారికి మైలపాపూర్ 16 కిలోల కు పైబడిన గంజాయి బస్తాను అందించగా దానిని అందుకున్న ముత్తు రామన్, మారీ ముత్తు అనే వ్యక్తులకు గంజాయిని తమిళనాడుకు తరలించేందుకు పలాస రైల్వే స్టేషన్ లో సిద్ధంగా ఉండగా తమకు అందిన సమాచారం మేరకు వారిని అరెస్టు చేసి గంజాయిని స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు.గంజాయిని ఎవరైనా పండించిన, విక్రయించినా పదేళ్ల పాటు శిక్ష ఉంటుందని,అంతే కాకుండా వారి ఆస్తులు కూడా జప్తు చేయడం జరుగుతుందని,దీనిని గుర్తించి ఎవరూ ఇటువంటి తప్పుడు పనులు చేయవద్దని డిఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో కాశీబుగ్గ సి.ఐ పి.సూర్యనారాయణ, ఎస్ఐ ఆర్.సర్సింహమూర్తి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శక్తి యాప్‌తో ఆపద సమయంలో ఆసరా...



**జలుమూరు, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం శ్రీముఖలింగం ఉన్నత పాఠశాలలో మంగళవారం శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టెక్కలి డివిజన్ శక్తి టీం ఇంచార్జ్ గిరిధర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు యాప్ ఉపయోగాలు, పని చేయు విధానాన్ని వివరించారు. టోల్ ఫ్రీ నెంబర్లు ద్వారా ఆపద సమయంలో శక్తి యాప్ తో ఆసరా లభిస్తుందని తెలియజేశారు. మహిళా రక్షణకు ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శక్తి యాప్ రూపొందించిందని అన్నారు. విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యాశాఖ రూపొందించిన టోల్ ఫ్రీ నెంబర్ లపై కూడా శక్తి టీం సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, శక్తి టీం సభ్యులు పాల్గొన్నారు..

## వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



**చింతపల్లి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** వర్కింగ్ జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలను, జర్న లిస్టుల పెండింగ్ సమస్య లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్యనారా యణ (సతీష్) అన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూ డబ్ల్యూజే) రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మంగళవారం చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ (సతీష్) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ వద్ద వర్కింగ్ జర్నలిస్టులు "రాష్ట్ర వ్యాప్త కోర్కెల దినం"ను పాటిం చారు. ఇందులో భాగంగా స్థానిక వర్కింగ్ జర్నలిస్టు లంతా కలిసి తమ (జర్నలిస్టు ల) న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరిం చాలని కోరుతూ స్థానిక తహ సీల్దార్ ఆనందరావు కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం జరిగిన సమావేశం లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సత్యనారా యణ (సతీష్), గౌరవ అధ్యక్షు లు దయానంద్, కార్యవర్గ సభ్యులు కాసింవల్లీ లు జర్న లిస్టుల సమస్యల పై మాట్లా డారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు లకు నూత న అక్రిడిటేషన్లు జారీ చేయడం లో అనవసర మైన జాప్యం చేస్తోందన్నారు. అక్రిడిటేషన్ లేకపోవడంతో జర్నలిస్టులు అనేక సౌకర్యా లను పొందలేక పోతున్నారనీ, 2019 నాటికి రాష్ట్రంలో 23 వేల మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఉండగా, 2019- 2024 మధ్య గత ప్రభుత్వం అడ్డగోలు నిబంధనలు, అసందర్భ నియమాలతో అక్రిడిటేషన్ల సంఖ్యను 9 వేలకు తగ్గించిం దని ఆరోపించారు. పాత అక్రి డిటేషన్ల గడువును మాటి మాటికి పొడిగిస్తూ, కొత్త అక్రిడిటేషన్లు ఇవ్వకుండా గత ప్రభుత్వం జర్నలిస్టులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేసిందన్నారు. దీనివల్ల అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు లేకపోవడమే కాకుండా, వారికి హెల్త్ కార్డు పొందే అవకాశం కూడా కోల్పో యారని ఆవేదన వ్యక్తం చేశా రు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఇప్పటివరకు అక్రిడి టేషన్ నియమాల సవరణకు సంబంధించిన కొత్త జీవో విడు దల కాకపోవడం దుర దృష్ట కరమన్నారు. పాత అక్రిడి టేషన్ల గడువును ఇప్పటికే మూడుసార్లు పొడిగించారని గుర్తు చేశారు. మరోసారి గడు వు పొడిగించ కుండా, అర్హులైన జర్నలిస్టు లందరికీ కొత్త అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడి టేషన్ కమిటీలలో జర్నలిస్టుల యూనియన్లకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ పథకంతో జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జర్న లిస్టులు గౌరవప్రదమైన విశ్రాం త జీవితాన్ని గడపడానికి వీలుగా అనేక రాష్ట్రాలలో అమలు చేస్తున్న పాత్రికేయ పెన్షన్ విధానాన్ని మన రాష్ట్రం లోనూ ప్రారంభించాలని కోరా రు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమ యంలో 2016 లో ప్రవేశపెట్టి, గత ప్రభుత్వం నిలిపివేసిన ప్రమాద బీమా పథకాన్ని వెంటనే పునః ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. అదే క్రమంలో జర్నలిస్టుల చిరకాల స్వప్న మైన ఇళ్ల స్థలాలు ఇస్తామన్న గత ప్రభుత్వ హామీ నెరవేర లేదన్నారు. కూటమి ప్రభుత్వం లో నైనా ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొని తమ న్యాయమైన కోరికల సాధన కోసం నినాదాలు చేశారు.

## తిమ్మరాజుపేట ఆర్.బి.కెలో యూరియా పంపిణీ



**మునగపాక, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట రైతు భరోసా కేంద్రంలో రైతులకు యూరియా పంపిణీ చేస్తున్న రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ కూటమి ప్రభుత్వం రైతులకు అందుబాటులో విత్తనాలు యూరియా, సరఫరా చేస్తున్నారని అన్నారు, మండల వ్యవసాయ అధికారిని జోష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం ఈ వారంలో మండలానికి 93 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో భీమిశెట్టి కృష్ణారావు, దొడ్డి భాస్కరరావు, ఏవో సరిత, రైతులు పాల్గొన్నారుద.

## రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా ఆశా కార్యకర్తల పోస్టులు భర్తీ చేయాలి



**చింతపల్లి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకం గా ఆశా కార్యకర్తల పోస్టులు భర్తీ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు.నోటిఫికేషన్ లో 700 మంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్(సి హెచ్ డబ్ల్యు ) లను ఆశా కార్యకర్తలు గా మార్పు మరచి 124 పోస్టులు భర్తీ చేయడంపై ఆయన మండిపడ్డారు. మంగళవారం చింతపల్లి మండలం బలపం- కోరుకొండ గ్రామంలో ఆశా కార్యకర్తలు,సి హెచ్ డబ్ల్యు లతో సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ అల్లూరి జిల్లా లో ఇటీవల కాలంలో ఆశా కార్యకర్తల నియమాలకు నోటిఫికేషన్ విడుదల చేశారని అన్నారు. ఈ క్రమంలో బుధ వారం ఇంటర్వ్యూలు నిర్వ హిస్తున్నారని ఆయన తెలిపారు. అయితే అల్లూరి జిల్లా లోని పాడేరు డివిజన్ లో ఉన్న 36 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 63. ఖాళీలు,,రంప చోడవరం డివిజన్ లో 61 ఖాళీలు తో కలిపి 124 ఖాళీలు భర్తీ చేయాలని ప్రకటన విడుదల చేశారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా నియా మకాలన్నీ పారదర్శకముగా చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రకటన లో కొన్ని మండలంలో కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ గా పని చేస్తున్న గ్రామాలలో ఆశా కార్యకర్తగా భర్తీ చేయాలని నోటిఫికేషన్ లో ప్రకటన విడుదల చేశా రన్నారు. ఆశా కార్యకర్తలుగా గుర్తించపోతే కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ గా ఉన్న ఉపాధి పోయే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ మేరకు కీలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో, కీలగాడ పెద్దవీది, పెదబయలు లో పెదబయలు, డుంబ్రిగూడ లో కే. జమిగూడా,ఆర్వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆర్ వి నగర్,డౌనూరు పి హెచ్ సి లో చిట్టెంపాడు లాంటి తదితర గ్రామా ల్లో కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ గా గ్రామాలలో క్షేత్ర స్థాయి గా ఉండి ప్రాథమిక వైద్యసేవలు అందిస్తు న్నారని, ఆయన గుర్తు చేశారు. 2017 నుండి కొనసాగుతూ కేవలం 4000 రూపాయిలు గౌరవ వేతనం మాత్రమే తీసు కొని,ఎటువంటి రాయితీలు లేకుండా ఆశా కార్య కర్తల తో సమానంగా పని చేస్తున్నా రన్నారు., ఎపిడమిక్ సీజన్లోను, అలాగే కోవిడ్ సమయంలో గ్రామాల్లో పర్యటించి, ప్రజలకు వైద్యసేవలు అందించారన్నా రు. గతం లో అనేక మార్లు అధికారులను కలసి సి హెచ్ డబ్ల్యు లను ఆశా కార్యకర్తలు గా మార్పు చేయాలని వివిధ స్థాయిలో ఆందోళనలు (పోరాటం) చేశామని అన్నా రు.ఏళ్ల తరబడి పని చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ లను మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఆశా కార్యకర్తలు గా గుర్తించాలని ఆయన కోరారు. సి హెచ్ డబ్ల్యు లను ఆశా కార్యకర్తలు గా మార్పు చేసేంత వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు. గొల్లూరి రాంబా బు. పి హెచ్ సి కమిటీ నాయ కులు. పుష్ప. సంధ్య. మత్య కొండమ్మ. రాధమ్మ. బుజ్జి. పార్వతి మరియు ఆశ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏ. కొత్తపల్లిలో రైతులకు యూరియా పంపిణీ



**దేవరాపల్లి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** మండలంలోని ఏ. కొత్తపల్లి గ్రామంలో ఖరీఫ్ రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖరీఫ్ పంటలుకు సకాలంలో రైతులుకు యూరియా అందించాలని ఆదేశాలు మేరకు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ సూచనలుతో గ్రామ సర్పంచ్ చింతల సత్య వెంకట రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉదయ్ భాస్కర్, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రణయ్ సచివాలయం సిబ్బంది పర్య వేక్షణలో పంపిణి జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి , ఉప సర్పంచ్ పండూరి సరువు నాయుడు, వార్డ్ సభ్యులు, రైతులు పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు కోసం ఉపాధ్యాయులు నిరసన



**దేవరాపల్లి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు మంగళవారం నిరసన చేపట్టారు. సెప్టెంబర్1న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించనున్న సిపిఎస్ ఉద్యోగుల మహాసభను విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు కార్యక్రమం గోడపత్రికను మంగళవారం దేవరాపల్లిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గందరగోళంతో ఉన్న జిపిఎస్, సిపిఎస్ లను రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని నినాదాలు చేశారు. ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి చిరికి సింహాచలం నాయుడు, గౌరవ అధ్యక్షులు అవుగడ్డ కృష్ణ స్వామి నాయుడు, చొప్ప లక్ష్మణరావు, నౌడు అప్పారావు, కొటాన రాంబాబు, తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూముల వివరాలు రైతులు పరిశీలించుకోవాలి

### తహసిల్దార్ మహేశ్వరరావు



**పాయకరావుపేట, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** రైతులు వారికి చెందిన భూములు వివరాలు రెవిన్యూ అధికారులు పొందుపరిచిన జాబితాలో సక్రమంగా ఉన్నది లేనిది పరిశీలించుకోవాలని తహసిల్దార్ మహేశ్వరరావు తెలిపారు.మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో భూముల రీ సర్వే ఫైనల్ పబ్లికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహేశ్వరరావు మాట్లాడుతూ రీ సర్వేలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. లేదంటే భూములు క్రయవిక్రయాలకు రైతులు ఇబ్బందులు పడతారని అన్నారు. ప్రభుత్వ భూములు, దేవాలయాల భూములు జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. గ్రామంలో ఉన్న ఈనాం భూములు, సీలింగ్ భూములు, జిరాయితీ భూములు వివరాలు తెలపాలని సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ కోరారు. రీ సర్వేలో రెవెన్యూ అధికారులు అందజేసిన జాబితాను రైతులు పూర్తిస్థాయిలో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని, సమస్యలు పరిష్కరించుకోవాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ త్రినాథ్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం.



**పాయకరావుపేట, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:**తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారమని జడ్పిటిసి లంక సూర్యనారాయణ అన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండల స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు వ్యాక్సిన్ లా పనిచేస్తాయని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. అనంతరం వెల్ బేబీ షో నిర్వహించి, బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈహెచ్ఓ దడాల నెహ్రూ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు కే. లలిత, రంజాన్ బీబీ, జిల్లా బాలల పరిరక్షణ ప్రతినిధి లోవరాజు, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రండి.. టీ.. తాగుతూ మాట్లాడుకుందాం..విజయవంతం..

## ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని ఏపీజీఈఏ డిమాండ్..

శ్రీకాకుళం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో (ఏపీజీఈఏ) ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నిరంతరం పోరాట పటిమతో ఉద్యోగుల డిమాండ్స్ కొరకు రాజీలేని పోరాటం చేస్తూ ఉద్యోగుల హక్కులే లక్ష్యంగా పనిచేస్తుందని అధ్యక్షులు కె. ఆర్. సూర్యనారాయణ అన్నారు. ఉద్యోగులకు ప్రభుత్వం బకాయి పడ్డ 30 వేల కోట్ల రూపాయలు, పిఆర్సి , ఐ ఆర్, డి. ఎ, సరెండర్ లీవ్స్ మొదలైన ప్రధానమైన డిమాండ్స్ కొరకు ఏపీజీఈఏ శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని, ఉద్యోగుల కోసం ప్రభుత్వంతో సమస్యల పై పోరాటం చేస్తూ ఒక విన్నూతన కార్యక్రమాన్ని ప్రభుత్వ ఉద్యోగుల కొరకు చేపట్టిన కార్యక్రమం. "రండి – టీ…తాగుతూ మాట్లాడుకుందాం మంగళవారం నిర్వహించడం జరిగిందని అన్నారు. శ్రీకాకుళం కలెక్టరేట్ జిల్లా ట్రెజరీ ఆఫీస్ వద్ద ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వం నుండి ఉద్యోగులకు రావాల్సిన 31000 కోట్ల బకాయిలు ప్రభుత్వం ప్రతి ఉద్యోగికి ఎంత చెల్లించాలి ఆ ఎంత అనేది సర్వీస్ రిజిస్టర్ లో డి డి ఓ ల ద్వారా పొందుపరచి ఆ ఉద్యోగికి బాండ్స్ రూపంలో ఇచ్చి ఎప్పుడు చెల్లిస్తారో తెలియజేయాలన్నారు. లేదా ప్రభుత్వ భూమిని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ రేటుకు చెల్లించమని డిమాండ్ చేస్తూ ఒక వీడియో రూపంలో ఉద్యోగుల ముందుకు వుంచటం జరిగింది ఈ విషయం ప్రతి ఉద్యోగికి చేరే విధంగా రేపటి నుండి రాష్ట్రంలో పనిచేస్తున్న అందరి ఉద్యోగులకు చేరవేయడం జరుగుతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శిమ్మ సోమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మాసపు సంతోష్ కుమార్, టౌన్ బోడి అధ్యక్షులు పి.నాగేశ్వరరావు, టౌన్ కార్యదర్శి సూర్యచంద్ర జిల్లా కార్యవర్గ, టౌన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





## స్మార్ట్ మీటర్లు నిర్ణయం రద్దు చేయాలి

### విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి

### వామపక్ష నాయకులు డిమాండ్



పలాస, ఆగస్టు 5, మేజర్‌న్యూస్: స్మార్ట్ మీటర్ల నిర్ణయం రద్దు చేయాలని, పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలని వామపక్షాల నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు చాపర సుందర్ లాల్,సిపిఎం నాయకులు ఎన్ గణపతి,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు తదితరులు మాట్లాడుతూ బడా పారిశ్రామిక వేత్త ఆదాని ఆదేశాలను కూటమి ప్రభుత్వ నాయకులు అమలు చేస్తున్నారని…ప్రజల పైన ఎటువంటి భారాలు వేయమని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజల పైన ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారాన్ని మోపి, స్మార్ట్ మీటర్లను అంట కడుతున్నారని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మంగళవారం పలాస విద్యుత్ సబ్ స్టేషన్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టి విద్యుత్ ఇ.ఈ యజ్ఞేశ్వరరావు కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పేదలపై విద్యుత్ భారాలను మోపడం సరికాదని అన్నారు.వైసిపి పాలనలో స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ గగ్గోలు పెట్టిందని తీరా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయిందని అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక మాటగా ప్రభుత్వం కొనసాగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను మోసగిస్తుందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ చార్జీల భారాన్ని తగ్గించాలని స్మార్ట్ మీటర్లు పేరుతో సాగుతున్న దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు.అదానీతో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని రద్దుచేసి ముఖ్యమంత్రి పారదర్శకత నిరూపించుకోవాలని అన్నారు.ఒక ప్రక్క పేద ప్రజలు పొట్టకూటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇలా కరెంటు చార్జీలు పెంచడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో ఇప్పటికే నాలుగు సార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపిందని అన్నారు.తక్షణమే ప్రభుత్వం స్మార్ట్ మీటర్ లను రద్దుచేసి,కరెంట్ చార్జీలు తగ్గించాలని లేకుంటే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెప్పల అజయ్ కుమార్,ఏఐఎస్ఎఫ్ నాయకులు సిహెచ్ రవి,తెప్పల రాజు,కె లింగమూర్తి, గేదెల నీలకంఠం,జుత్తు వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



సంతబొమ్మాళి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్: మండలంలోని ఎమ్.మరువాడ ఎమ్ పి యు పి పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులకు సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు సోమేశ్వర రావు, లక్ష్మణరావు, రాజీవ్, శ్రీనివాస్ రావు ఇటీవలే అయ్యారు. హెచ్ ఎం. విద్యా సాగర్ మాట్లాడుతూ పాఠశాలలో వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ సూరాడ. దాసురాజు, ఉపాధ్యాయులు, మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్ గంట లోకేశ్వరరావు, విద్యార్థులు తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదకొండేళ్లలో మోడీ సంక్షేమం వివరిస్తున్న బీజేపీ



కొత్తూరు, ఆగస్టు 5, మేజర్‌న్యూస్: దేశంలో పదకొండేళ్ల మోడీ పాలన లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గూర్చి పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో మండల బీజేపీ ఆధ్వర్యం న పలు గ్రామాల్లోవిస్తృతం గా పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కు లక్షల కోట్ల రూపాయలు కేంద్రం సాయం చేస్తుందని అన్నారు. రాష్ట్రం లో పలు జిల్లాల్లో రోడ్లు విస్తరణ చేపట్టిందని అన్నారు. పౌరసరఫరా శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న ఉచిత రేషన్ బియ్యం కేంద్రప్రభుత్వమే భరిస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి అన్నివిధాలా కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేస్తున్న కేంద్ర పథకాలు వివరిస్తూ ఇంటింటికి కర పత్రాలు పంపిణీ చేశారు. విద్య, వైద్యం, రహదారులు, జల్ జీవన్ మిషన్ ద్వారా త్రాగునీరు, తదితర కార్యక్రమాలు గూర్చి గ్రామాల్లో బీజేపీ నేతలు వివరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె దమయంతి, మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, జాన్ కటారీ, కటారీ నవీన్ ,గొంటి మధు భాస్కరరావు ,యోగి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఎగ్జిబిషన్ - కం -సేల్

### జిల్లా చేనేత వస్త్రాలయ అధికారి జనార్ధన రావు

శ్రీకాకుళం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్: ఈ నెల ఏడవ తేదీన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక బాపూజీ కళామందిర్ లో ఒక రోజు చేనేత ఉత్పత్తులు ప్రదర్శన మరియు అమ్మకాలు నిర్వహించనున్నట్లు జిల్లా చేనేత వస్త్రాలయ అధికారి టి. జనార్ధన రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు, హ్యాండ్లూమ్ వాక్, చేనేత కార్మికులతో ముఖాముఖి, ప్రఖ్యాత చేనేత కార్మికులకు సన్మానాలు నిర్వహిస్తామన్నారు. వారి ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా చేనేత కార్మికులను ప్రోత్సాహించాలని జనార్ధన రావు కోరారు.

## హామీలు అమలు చేయలేని కూటమి ప్రభుత్వం

### -కొత్తవలసలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీరామ్మూర్తి



ఆముదాలవలస, ఆగస్టు 5, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని కూటమి ప్రభుత్వం తిరిగి ప్రతిపక్షాలపై ఎదురు దాడి చేయడమే చంద్ర బాబు ఏకైక లక్ష్యమని ఎంపీపీ ప్రతినిధి, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు తమ్మినేని శ్రీరామ్మూర్తి అన్నారు. ఆమదాలవలస మండలం కొత్తవలసలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదలకు అందించిన పథకాలను ఏడాది కాలం పాటు కూటమి ప్రభుత్వం నిలిపి వేసిందని ఆరోపించారు. వైసిపి హయాంలో నిర్మించిన భవనాలను నిర్వీర్యం చేయడంలో ప్రభుత్వం తలమునకలైందన్నారు. అన్ని హంగులతో నిర్మించిన పాఠశాల భవనాలను నియోజకవర్గంలో 27 పాఠశాలను మూసివేసి విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలకు ప్రోత్సహించిన వైనం చంద్రబాబుది అన్నారు. పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మంత్రుల ద్వారా లీకు లిచ్చి ఆంధ్రాని అమ్మేయాలంటూ, ఒకరు పేద వారికి పథకాలు ఇస్తే వారు బలోపేతం అవుతారని ఉద్దేశంతో వారిని నిలువరించే చర్యలు చేపడుతురన్నారు. ప్రభుత్వం ఈ 14 నెలల్లో పేద ప్రజలకు వివిధ పథకాల ద్వారా 85 వేల కోట్లు బకాయి పడ్డారని గుర్తు చేశారు. అర్హతను బట్టి పథకాన్ని అందించే ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డిది అయితే ఆ పథకాలను ఎలా కత్తిరించాలన్న నైజం చంద్రబాబుది అన్నారు. పింఛన్లు లో కోత విధించెందుకు దివ్యాంగులను ఆసుపత్రులకు పరిగెత్తించిన నిరంకుశ పాలకుడు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. ప్రతి చోట పాలకుల నిర్వాహకాన్ని ఎండగట్టాలని తెలిపారు. బాబు ఇచ్చిన హామీలను ఎందుకు చేయలేదు అని వివరించి నిలదీయండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. పొత్తులతో ప్రజలను మోసగించి గెలిచి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను మరచి ప్రజలను మోసం చేయడంలో సిద్ధహస్తుడు చంద్రబాబు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ గురుగుబెల్లి అప్పలనాయుడు, ఎంపీటీసీ ప్రతినిధి కూటికుప్పల సన్యాసిరావు, పార్టీ నాయకులు సైలాడ దాసునాయుడు, ఎన్ని రామచంద్రరావు, గురుగుబెల్లి చలపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## పి ఎం సూర్య ఘర్ పథకం వ్యాప్తికి కార్యదర్శులు కృషి చేయాలి



**రావికమతం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** పి ఎం సూర్యగర్ పథకంలో భాగంగా ప్రతి ఇంటిపైన సోలార్ రూఫ్ టాప్ అమర్చుకునే విధంగా ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఎండిఓ ఎన్. సీతారామస్వామి ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సౌర విద్యుత్ ఉత్పత్తిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పంచాయితీ స్థాయిలో ఈ పథకాన్ని విస్తృత స్థాయి ప్రచారం కల్పించలని కోరారు. పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు నిరంతరంగా చేపట్టాలని సూచించారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు పనితీరు మెరుగు పరచాలని చెప్పారు. త్రాగునీటి పథకాలు క్లోరినేషన్ నిర్దేశించిన సమయంలో చేయాలని తెలిపారు. బహిరంగ మలవిసర్జన అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

**రావికమతం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** ఈనెల 10వ తేదీన కొత్తకోటలో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని తానుబిల్లి ఫౌండేషన్ ప్రతినిధులు కోరారు. . కొత్తకోట పంచాయతీ కార్యాలయం ఆవరణలో తాసుపల్లి ఫౌండేషన్, రోటరీ క్లబ్ సంయుక్తంగా ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నామని తెలిపారు. ఈ శిబిరానికి వివిధ వర్గాలకు చెందిన ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తాన్ని దానంగా ఇవ్వాలని కోరారు.

## మండల కేంద్రంలో జీపు జాత



**దుంబ్రిగుడ, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఆదివాసీ యువగళం జీపు జాత ర్యాలీను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, ఆదివాసీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కన్వీనర్ సాగిన ధర్మన్న పడాల్ ఆదివాసీ నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో 50 శాతం రిజర్వేషన్ వద్దు ఆదివాసులకు వంద శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. 5వ షెడ్యూల్ ఆర్టికల్ 14,15,16 ప్రకారం 100 శాతం రిజర్వేషన్ కల్పించి 9 వ షెడ్యూల్ లో చేర్చాలని,ఇటీవల జరిగిన మెగా డీఎస్సీలో గిరిజన ప్రాంత ఉపాధ్యాయ పోస్టులు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటీడీఏ పరిధిలో 400 పోస్టులకు గాను 24 పోస్టులు మాత్రమే స్థానిక అభ్యర్థులకు కేటాయించారని షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న 19 శాఖల్లో 35 రకాల ఉద్యోగాలు స్థానిక ఆదివాసులకు చెందకుండా గిరిజనేతరులకు కేటాయించారని ,ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ,ఉపాధ్యాయ పోస్టులన్నీ ఆదివాసులకే%ం% ఇస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని 2025 మెగా డీఎస్సీ నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్ ప్రాంతంలో 96 శాతం పైగా ఆదివాసులున్నారని,ఆదివాసలకు ఆరు శాతం రిజర్వేషన్ కల్పించడం చాలా దారుణమని చెప్పారు. ఆదివాసీలకు ఆగస్టు 9వ తేదీనే వంద శాతం ఉద్యోగాలు గిరిజనులకే కేటాయిస్తామని ప్రకటించకపోతే భవిష్యత్తులో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో %శ్రీ% జీపు జాత రథసారథులు. ఆదివాసి నిరుద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ ఎస్ సత్యనారాయణ, ఆదివాసి స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ జిల్లా కోకన్వీనర్ భాను, సిహెచ్ రావు , కళాశాల విద్యార్థులు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదాని స్మార్ట్ మీటర్లలు బిగించవద్దు, కరెంట్ చార్జీలు తగ్గించాలి




**అచ్యుతాపురం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** స్మార్టు మీటర్లు బిగించవద్దని, విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం అచ్యుతాపురం సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎలక్ట్రికల్ ఏఈ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అచ్యుతాపురం సిపిఎం కన్వీనర్ ఆర్ రాము మాట్లాడుతూ అదానీ విద్యుత్ స్మార్ట్‌మీటర్లను బిగించి ప్రజలపై భారం మోపుతున్నారని, ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని చెప్పి అధికారంలోకివచ్చి అదే స్మార్ట్ మీటర్లు బిగింపు చర్యలు తీసుకోవడం దుర్మార్గం అన్నారు.

మోడీ ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్‌మీటర్లకు ఒప్పందాలు చేసుకుని, అదాని సంస్థకు టెండర్లను కట్టబెట్టి, భారీ కుంభకోణానికి పాల్పడిందని ఆరోపించిన కూటమి ప్రభుత్వం పదివేల కోట్ల కుంభకోణానికి పాల్పడుతుందన్నారు.అందుకే గత ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారని గుర్తు చేశారు.

నాడు స్మార్ట్‌మీటర్లను పగలగొట్టాలని పిలుపునిచ్చిన మీరు, నాడు మీటర్లను బిగించాలని ఆదేశాలు ఇవ్వటంతోపాటు, స్మార్ట్‌మీటర్ల ఒప్పందాలను రద్దు చేయకుండా వాటిని కొనసాగించడం రాష్ట్ర ప్రజలను నమ్మకద్రోహం చేయడమే అవుతుంది అన్నారు.

విద్యుత్ భారాలను తగ్గిస్తామని ఎన్నికల్లో మీరు హామీ ఇచ్చారు. కానీ, సంవత్సరంలో 15,485 కోట్ల రూపాయలు సర్దుబాటు ఛార్జీలను అదనంగా మోపారు. మొత్తం 4రకాల సర్దుబాటు ఛార్జీలు (ఎఫ్.పి.పి.సి.ఏ) వసూలు చేస్తున్నారు. దీనితో బిల్లులు అధికంగా వస్తున్నాయి. స్మార్ట్ మీటర్లు బిగించిన అనంతరం షాపులు, చిన్న పరిశ్రమలు రెండు, మూడు రెట్లు, కొందరికి 10రెట్లు ఛార్జీలు పెరిగాయి.

మీటర్లకు అయ్యే ఖర్చు రూ. 10వేల%-%17వేల వరకు దశలవారీగా వినియోగదారులపై మోపడం మరింత దారుణం. అధిక విద్యుత్ వినియోగించే సమయాలలో అధికరేట్లు నిర్ణయించి వసూలు చేయడం అన్యాయం. ప్రీపెయిడ్ మీటర్ల వల్ల అందరిపై అధిక భారం పడుతుంది. కరెంట్ బిల్లులు ఆన్‌లైన్‌లో పంపడం వల్ల బిల్లులకు జవాబుదారీతనం ఉండదని మనవి చేస్తున్నాము. అందుకే అదానీ స్మార్ట్‌మీటర్లు, సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతున్నాము. స్మార్ట్‌మీటర్ బిగించడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాము. పాత మీటర్లనే కొనసాగిస్తూ, పాత రీడింగ్ పద్ధతినే అమలు చేయాలని, గృహాలకు స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని, షాపులు, సంస్థలకు పెట్టిన మీటర్లు తొలగించాలని, సర్దుబాటు ఛార్జీలు పూర్తిగా రద్దు చేసి బిల్లులు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే సోమినాయుడు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు జిల్లా కార్యదర్శి కే రాము సదాశివరావు ముఠా సంఘం నాయకులు ఆర్ సత్తిబాబు ఆటో యూనియన్ నాయకులు నాయుడు యువజన సంఘం నాయకులు గంగరాజు మహిళా సంఘం నాయకులు ఆర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై తాసిల్దార్‌కు వినతి పత్రం



**దుంబ్రిగుడ, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీడబ్ల్యూజే) పిలుపుమేరకు జర్నలిస్ట్ డిమాండ్స్ డే ను పురస్కరించుకొని మంగళవారం మండల పాత్రికేయులు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తాసిల్దార్ త్రివేణికు అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు, కొత్త అక్రిడేషన్లు మంజూరు, పాత్రికేయులకు పెన్షన్లు వంటి తదితర సమస్యలపై తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మండల పాత్రికేయులు డిమాండ్ చేశారు. ఈ విషయంపై తాసిల్దార్ త్రివేణి స్పందిస్తూ పై అధికారులకు తెలియపరచి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే డివిజన్ ఉపాధ్యక్షుడువిలియం కేరి, కార్యదర్శి కృష్ణ బాబు, ఏపీడబ్ల్యూజే మండల అధ్యక్షులు శెట్టి. మల్లేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం. ఈసుబాబు, ఏపీడబ్ల్యూజే మండల కార్యదర్శి ఎం. అర్జున్, గోపాల్, రమేష్, అప్పలరాజు, నవ సూర్య, గెన్ను, కృష్ణ, సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## జాంకరగుడ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలి



**దుంబ్రిగుడ, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** గోరాపూర్ పెద్ద బ్రిడ్జి నుంచి ఖంద్రుం పంచాయతీ జాంకరగుడ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ కోరారు. ప్రపంచ ఆదివాసీ వారోత్సవాలలో భాగంగా ఆ గ్రామంలో జెండా ఆవిష్కరణ మంగళవారం చేసారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ 2023లో ప్రారంభించిన రోడ్డు బ్రిడ్జి నిర్మాణం పూర్తై మూడేళ్లు గడిచిన బ్రిడ్జి నుంచి జాంకర వరకు రోడ్డు పనులు చేయకపోవడంతో వర్ష కాలంలో వర్షాలు కురవడంతో జాంకరగూడ నుంచి నూతనంగా నిర్మించిన బ్రిడ్జి వరకు బురదగా మారి ప్రమాదకర స్థితిలో ఉండడంతో వాహన దారులు ప్రయాణికులు అరచేతిలో ంప్రాణాలు పెట్టు కొంటు ప్రయాణం చేయవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం జోక్యం చేసుకొని పెద్ద బ్రిడ్జి నుంచి జాంకరగుడ వరకు 800 మీటర్లు నిరుపయోగంగా దర్శనం ఈస్తున్న మట్టి రోడ్డును బీటీ రోడ్డు పనులు నిర్మాణం చేపట్టి ప్రయాణికులు కష్టాలు తీర్చాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రాస్తులు రాంచదార్ ,టి పరన్న,కె సద్దు,కె పరశురాం,కె గేను .కె జిను తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు సమస్యలను పరిష్కరించాలి



**మెలియాపుట్టి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** జర్నలిస్టులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మెలియాపుట్టి మండల జర్నలిస్టులు తాసిల్దార్ బి .పాపారావు కు వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ.... జర్నలిస్టులందరికీ కొత్త అక్రిడేషన్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు . జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమీ ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలన్నారు. 2019 వరకు రాష్ట్రంలో 20వేల మంది అక్రిటిడేషన్ జర్నలిస్టులు ఉండగా, తరువాత పలు నిబంధనల పేరుతో 9 వేలు మందికి మాత్రమే అక్రిడేషన్ గత ప్రభుత్వం జారీ చేసిందన్నారు. ఈ ప్రభుత్వంలో ఇంతవరకు శాశ్వత అక్రిడేషన్ జారీ చేయకుండా మూడు నెలలకు ఒకసారి జర్నలిస్టులకు అక్రిడేషన్లు రెన్యువల్ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయాలని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గేదెల మాధవరావు, డోల క్రాంతి కుమార్ ,తామాడ భాస్కరరావు, జగదీష్ ,రామారావు , లిట్టు పాల్గొన్నారు.

## పీ4 కార్యక్రమం 19న ప్రారంభం

**- ఉన్నత స్థాయి లోని 10% మంది దిగువస్థాయిలోని 20% మంది అభివృద్ధికి చర్యలు- పి 4 కార్యక్రమంపై సచివాలయం నుండి ముఖ్యమంత్రి సమీక్ష**




**శ్రీకాకుళం, ఆగష్టు 5, మేజర్‌న్యూస్:** రాష్ట్రం లో అత్యున్నత స్థాయిలో ఉన్న 10 % మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అట్టడుగున ఉన్న 20% మందిని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో సి ఎం మాట్లాడుతూ, పి 4 కార్యక్రమానికి మార్గదర్శకాలను సిద్ధం చేశామన్నారు. జిల్లా, నియోజకవర్గం స్థాయి లో పి 4 కార్యక్రమం ఈ నెల 15 లోగా పూర్తి చేసి 19న ప్రారంభనికి సిద్ధం కావాలాన్నారు. ఈ సందర్భంగా సి ఎం తన వంతుగా 250 బంగారు కుటుంబాలను దత్తత తీసుంటున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా వివిధ స్థాయిలలో బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న వారిని అభినందించారు. 2029 లోగా బంగారు కుటుంబాలను అభివృద్ధి చేసి 2047 నాటికి ఆర్థిక సమానత్వం సాధించాలని సూచించారు. ఈ సమీక్షకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు,సీఎస్ విజయానంద్ తదితరులు సచివాలయం నుండి హాజరు కాగా, జిల్లా నుండి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నరసన్నపేట ఎం ఎల్ ఎ బగ్గు రమణ మూర్తి, శిక్షణ కలెక్టర్ పృథ్వీ రాజ్, సిపిఒ వివిఎస్ లక్ష్మి ప్రసన్న, డ్వామా పిడి సుధాకర్, ఉధ్యాన శాఖాధికారి వర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలపై ఆర్డీవోకి వినతి పత్రం అందజేత




**టెక్కలి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జర్నలిస్టు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆర్డిఓ ఎం కృష్ణమూర్తికి మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఏపీయూడబ్ల్యూజే టెక్కలి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మరియు ఏపీయూడబ్జే ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు బెండి నర్సింగరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణమూర్తికి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు మరియు అక్రిడేషన్లు పొడిగింపు కార్యక్రమాన్ని రద్దు చేయాలని కొత్త ఎక్విడేషన్ ఇవ్వాలని జర్నలిస్టు హెల్త్ కార్డులు ఇవ్వాలని భీమా పథకం అమలు చేయాలని జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ వినతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎం కృష్ణమూర్తి స్పందిస్తూ టెక్కలి ల ఉన్న అక్రిడేటెడ్ నాన్ అక్రిడేటెడ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు తాలూకా జాబితాను తనకు వారం రోజుల్లోగా అందజేయాలని వీరికి వీరేనంత త్వరగా బిపిఎల్ కోటాలో స్థలాలు మంజూరు చేసే అవకాశాన్ని పరిశీలిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీజీహెచ్, వన్ స్టాప్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు

**న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు పర్యటన**



**శ్రీకాకుళం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్), బలగను సందర్శించి మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగుల పరిస్థితిని సమీక్షించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య స్థితి, అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న పరిసరాలను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. పౌష్టికాహార సరఫరా, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. సైకియాట్రిస్ట్ డి.వి. పద్మతో కలిసి రోగుల చికిత్సా విధానాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం వన్ స్టాప్ సెంటర్‌ను సందర్శించి నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందుతున్న సేవలు, న్యాయ పరిరక్షణ అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జి. ఇందిరా ప్రసాద్, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ అచ్యుతరావు, సైకియాట్రిస్ట్ డి.వి. పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలి

**- విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి.కాంతారావు**



**శ్రీకాకుళం, ఆగష్టు 5, మేజర్‌న్యూస్:** నాణ్యమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి.కాంతారావు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా రణస్థలం మండలంలో పలుచోట్ల ఆకస్మిక పర్యటన చేశారు. రణస్థలం మండలంలో చౌక ధర దుకాణాలు, అంగన్వాడీ కేంద్రాన్ని, జిల్లా ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రణస్థలం మండలం పతివాడపాలేం, పైడిపేట, జె ఆర్ పురంలో చౌక ధర దుకాణాలను పరిశీలించారు. నిత్యావసర సరుకుల పంపిణీని విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. సరుకుల పంపిణీలో కొలతలు ఏమైనా తేడా ఉన్నది లేనిది తనిఖీ చేశారు. సరుకులు ఎంత నిల్వ ఉన్నవి, తదితర అంశాలపై పరిశీలించారు. స్టాక్ పాయింట్ నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించి వివరాలపై ఆరా తీశారు. రిజిస్టర్‌లోని సరుకుల వివరాలు, గోదాంలోని సరుకులు తూనిక ప్రకారం సరిపడా ఉన్నాయా లేదా పరిశీలించారు. అనంతరం జె ఆర్ పురం -1 గల అంగన్వాడీ కేంద్రం సందర్శించారు. సరుకుల నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణ, కోడిగుడ్ల నిల్వ సక్రమంగా ఉన్నవీ లేనిదీ తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పోషక ఆహారాన్ని, వంటకాలను రుచి చూసి, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పోషక ఆహారాన్ని, వంటకాలను ఆహార భద్రతాధికారి శ్రీరాములతో తనిఖీలు నిర్వహించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జె ఆర్ పురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాల స్టాక్ పాయింట్ లో ఉన్న సరుకుల నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా ఉన్నవీ లేనిదీ తనిఖీ చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన వంటకాలను ఆయన రుచి చూశారు. స్వయంగా విద్యార్థులకు వడ్డించి ప్రతిరోజూ మెనూ ప్రకారం సక్రమంగా నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థులు విద్య పట్ల ఆశక్తి చూపాలన్నారు. శ్రమ మన ఆయుధం అయితే విజయం మనదే అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకుని, ఉద్యోగం సంపాదించి తల్లిదండ్రులను సంతోష పెట్టాలన్నారు. భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిగమించలన్నారు. ఉత్తరాంధ్రలో ఏ పాఠశాలైన, అంగన్వాడీ కేంద్రాలైనా, హాస్టల్స్ లో ఎటువంటి సమస్యలైనా ఉంటే నా మొబైల్ నెంబర్ కు ( 9966242414 ) ఫోన్ చేయవచ్చు నని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఇంచార్జ్ పీడీ పి. మణిమ్మ, ఆహార భద్రతాధికారి శ్రీరాముల, తూనికలు, కొలతల అధికారి, తహసీల్దార్ ఎస్. కిరణ్ కుమార్, పౌరసరఫరాల సూపరింటెండెంట్ బెండి గిరి బాబు, పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్స్ పి.అనిల్ కుమార్, జాఫర్ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## “బాబు షూరిటీ మోసం గ్యారంటీ” కార్యక్రమం

### ఘన స్వాగతం పలికిన తర్లవాడ గ్రామ ప్రజలు



**ఆనందపురం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** అనంద పురం మండలం తర్లవాడ గ్రామంలో మంగళవారం సాయంత్రం వైఎస్సార్సీపీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి మజ్జి శ్రీనివాసరావు నేతృత్వంలో “బాబు షూరిటీ మోసం గ్యారంటీ” కార్యక్రమం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు గ్రామీణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. గత 14 నెలలుగా కుటమీ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని, సూపర్ సిక్స్ పేరుతో ప్రకటించిన పథకాలు అమలు కాలేదన్నారు. కొత్త పింఛన్లను మంజూరు చేయలేదని, బస్సు సౌకర్యం కల్పించలేదని ఇవ్వాల్సిన హామీలన్నీ నెరవేరకపోవడం వల్ల వారిలో అసంతృప్తి పెరిగిందన్నారు. ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశ్యంతో కరపత్రాలు పంపిణీ చేస్తూ, వైఎస్సార్సీపీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి నిజాలను తెలియజేస్తున్నారని అన్నారు. సంపద సృష్టి పేరుతో రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ వైఎస్సార్సీపీ ప్రజల పక్షాన నిలుస్తుందని, అధికారంతో సంబంధం లేకుండానే ప్రజల పక్షాన పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కోరాడ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ రెడ్డి శ్రీనివాసరావు, వైసిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక వైస్ ఎంపీపీ పాంద్రంగి శ్రీను,.లెంక రాంబాబు. మండల బీసీ సెల్ అధ్యక్షులు కోరాడ ఆదినారాయణ. బంక శ్రీను చందకసూరిబాబు. కరిమజి శ్రీను. పి రమణ మరిపెల్లి చిన్నారావు పిల్ల అప్పలనాయుడు పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేర్ హాస్పిటల్‌లో రోబోటిక్ శస్త్ర చికిత్సలు విజయవంతం



**ఆరిలోవ, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** రోబోటిక్ టోటల్ మోకాల మార్పిడి కేర్ ఆస్పత్రిలో కేవలం 12 గంటల లోనే పది శాస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేశారు. వీటి నన్నిటిని అత్యాధునిక వెలిస్ రోబోటిక్ సిస్టం సహాయంతో, సర్జికల్ మారథాన్ కు చీఫ్ రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జన్ డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి నాయకత్వంలో ఇన్ని మోకాల మార్పిడి శస్త్ర చికిత్సలు జరగడం రాష్ట్రంలో ఇదే తొలిసారి. ఈ సందర్భంగా డాక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ... రోబోటిక్ టెక్నాలజీ వల్ల శస్త్ర చికిత్స ఇంకా కచ్చితంగా రోగులకు అనుకూలంగా మారిందని, మా వైద్య బృందం నైపుణ్యం ఈ ఆధునిక సాంకేతికత మేళవింపు వల్ల పదిమంది రోగులు తక్కువ నొప్పితో త్వరగా కోలుకొని వారు తిరిగి విధుల్లోకి హాజరు కాగలిగారు. డాక్టర్ రఘు యలవర్తి, డాక్టర్ రాజు నాయుడు, డాక్టర్ అజయ్ శస్త్ర చికిత్స ప్రమేయంతో పాటు రోగి ట్రాకింగ్ మరియు శస్త్ర చికిత్స అనంతరం సంరక్షణలో కీలకపాత్ర పోషించారన్నారు. ఇది రోబోటిక్ మోకాలి శస్త్ర చికిత్సలో కొత్త దిశగా ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు.

## విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలి



**అరకులోయ, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు.స్థానిక గిరిజన సంఘం భవనంలో సిఐటియు నాయకులు చలో విజయవాడ గోడపత్రికలను మంగళవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా కార్మికులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి వి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులను నేటికీ రెగ్యులర్ చేయకపోవడం బాధాకరమన్నారు.విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ఆయన వాపోయారు.విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. కార్మిక లోకం సంఘటితమై న్యాయపరమైన సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ చలో విజయవాడకు పిలుపునిచ్చినట్టు ఆయన తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికులకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,బేసిక్ 46 వేల రూపాయల వేతనం చెల్లించాలని,2022 పిఆర్సి బకాయిలు విడుదల చేయాలని వి.ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు అభి, దాసు,మంగరాజు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## 11న రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు ధర్నా

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

**ఆరిలోవ, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** ఈనెల 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తానని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసింది దీని మూలంగా ఆటో కార్మికులకు ఆదాయం తగ్గుతూ ఆర్థికంగా ఇబ్బంది పడతారని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల నాయకులతో చర్చించి వారికి ఆర్థికంగా ఏ విధంగా సహాయపడతారో తెలియజేయాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటికే ఆటో కార్మికులు జీవో నెంబర్ 21 వచ్చిన దగ్గరనుంచి అనేక ఇబ్బందులు పడుతున్నారని పోలీస్ ఆర్టీవో అధికారులు దాడులు చేస్తూ వేలాది రూపాయలు జరిమానాలు చేస్తున్నారు దీని మూలంగా ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్నారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో కార్మికులకు వాహన మిత్ర రూపంగా సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇస్తానని ప్రకటన చేసిందని కేరళ మాదిరిగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తానని ప్రకటన చేసిందని యువ గళం లోకేష్ మాటిచ్చారని దానిని ఈరోజు వరకు అమలుపరచలేదని తక్షణమే ఆటో కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉచిత బస్సు సౌకర్యం వల్ల కలిగే నష్టాన్ని ఏరేకంగా పూరిస్తారు. తెలియపరచాలని, పెట్రోల్ డీజిల్ ఆటో కార్మికులకు సబ్సిడీ ధరలకు ఇవ్వాలని ఓలా ఉబర్ రాపిడో తరహా యాప్ ను ప్రభుత్వం తీసుకువచ్చి ఓలా ఉబర్ రాపిడో వారి నుంచి మమ్మల్ని కాపాడాలని అన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 11న పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని ఆటో కార్మికుల తరఫున తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆటో స్టాండ్ ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు అధ్యక్షులు కే గణేష్ కోసాధికారి కే రాము ఆలీ కెవి రమణ గాజువాక ఆటో కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

## శత శాతం రిజర్వేషన్లపై సీఎం ప్రకటించకుంటే ఉద్యమం



**అరకులోయ, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** ఆదివాసీల శత శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన ప్రకటన చేయకపోతే ఉద్యమిస్తామని ఆదివాసీ గిరిజన సంఘం,ఆదివాసీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ, ఆదివాసీ నిరుద్యోగుల సంఘం హెచ్చరించాయి.తమ కోర్కెలు తీర్చాలంటూ ఆదివాసీ యువగళం జీపుజాతా పేరిట ఇక్కడ ఆదివాసులంతా ఐకమత్యంతో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అరకులోయ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టి స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద మానవహారంగా ఏర్పడిన ఆదివాసులు నినాదాలు చేశారు.50శాతం రిజర్వేషన్లు వద్దు,100శాతం రిజర్వేషన్లు ముద్దు అంటూ నినాదించారు.ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం,ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ, ఆదివాసీ నిరుద్యోగ సంఘం నాయకులు పొద్దు.బాలదేవ్, సాగిన.ధర్మన్న పడాల్,జి.బుజ్జి బాబు,సత్యనారాయణ మాట్లాడుతూ ఆదివాసీల ఉద్యోగ,ఉపాధ్యాయ రిజర్వేషన్లపై,ప్రత్యేక డిఎస్సి పై ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజు సీఎం ప్రకటించని పక్షంలో పోరుబాట తప్పదన్నారు. ఈనెల 9వ తేదీ నాటికి ముఖ్యమంత్రి నుంచి ప్రకటన విడుదల కాకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తమకు జరిగిన అన్యాయంపై లోతుగా అధ్యయనం చేసిన ముఖ్యమంత్రి న్యాయం చేస్తారని,ఆదివాసులకు అనుకూలమైన ప్రకటన చేస్తారని భావిస్తున్నట్లు సంఘాల నేతలు ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు భానుసి హెచ్. రావు,వంతల.రాజాం నాయుడు,గాసి, అప్పలస్వామి,ఐసుబాబు, కొండబాబు,చందుపడాల్ తదితరులు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించాలనే సంకల్పం గురించి స్పీకర్ కు వివరించారు.

## గచ్చపు వీధిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

### అంగన్వాడీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

### ముఖ్య అతిథిగా పాల్గొన్న స్పీకర్ సతీమణి పద్మావతి



**నర్సీపట్నం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మున్సిపాలిటీ 26వ వార్డు గచ్చపు వీధి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ సతీమణి, వార్డు కౌన్సిలర్ పద్మావతి తల్లి పాల ప్రాముఖ్యతపై మాట్లాడుతూ, తల్లి పాలు శిశువుల ఆరోగ్యం, ఎదుగుదలపై అమోఘమైన ప్రభావం చూపుతాయన్నారు. కార్యక్రమంలో పాడి కుమారి, బాలాజీ దంపతుల కుమార్తె పాడి పాపకు ‘అన్నప్రాశన’ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి పద్మావతి స్వయంగా నిర్వహించడం విశేషం. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఆమె అక్కడి వంటసాధనాలు, నూతన ఇండక్షన్ స్టవ్ ను, నిత్యావసర నిల్వలపై సమీక్ష నిర్వహించారు. నిర్వహణ, శుభ్రత విషయాల్లో సంతృప్తి వ్యక్తం చేశారు. గచ్చపు వీధిలోని అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణం కోసం ఐదు సెంట్ల భూమిని మంజూరు కోసం నర్సీపట్నం తహసిల్దార్ ఎల్ రామారావు తో కలిసి ఆమె భూమి పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రశాంతి. డాక్టర్ నందిని. డాక్టర్ చాందిని అంగన్‌వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, మాతృమూర్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దళితులను వేదించటం తగదు



**కోటబొమ్మాళి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** దళితుల భూములకు రక్షణ కల్పించవలసిన రెవిన్యూ యంత్రాంగమే దళితులను వేధించడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగ రా పు సింహాచలం, సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు లు మంగళవారం మండలంలో దళితుల సాగులో ఉన్న భూములను పరిశీలించారు, సర్వే నెంబర్ 124 లో 6-58 సెంట్లు 30 ఏళ్ల క్రితం 20 మంది దళితులకు ప్రభుత్వం డి పట్టా లను మంజూరు చేసి ఉన్నారు అని తెలిపారు. నాటి నుండి నేటి వరకు దళితులు ఆ భూమిని వరకట్టి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు వారు తెలిపారు, కానీ రెవెన్యూ అధికారులు అడంగుల్లో మాత్రం ప్రభుత్వ భూమి గానే చూపిస్తున్నట్లు వారు తెలిపారు. అంతేకాదు ఆ భూమిని ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు సమాచారం తెలుస్తున్నది. అంతేకాదు ఆ భూములు పైన పెద్ద పెద్ద వ్యాపారస్తులు రియల్ ఎస్టేట్ కూడా ఏసి ఉన్నారని వాళ్లనే తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి రెవిన్యూ అధికారులపై ఒత్తిడి తెచ్చి నిరంతరం దళితులను వేధిస్తున్నట్లు వారి పరిశీలనలో తేలిందని అన్నారు. దళితుల భూములకు చెరువు నీరు రాకుండా ప్రభుత్వ కల్వర్టును రియల్ ఎస్టేట్ వ్యాపారులు బలవంతంగా కప్పేసారని వారు ఆరోపించారు అధికారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు మంత్రి కింజరాపు అచ్చం నాయుడు అండ దండలతో వేధింపులు చేస్తున్నారని బాధితులు మా దృష్టికి తీసుకువచ్చారని వారు తెలిపారు. కాబట్టి రెవిన్యూ యంత్రాంగం దళితుల సాగులో ఉన్న డి పట్టా భూములకు పాసుబుక్కులు మంజూరు చేసి రైతు భరోసా పడేవిధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. రాజకీయ ఒత్తిడివలన వేధించడం ఆపాలని లేనిపక్షంలో దళితులకు అండగా భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం చేయవలసి ఉంటుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కాల నరసింహులు బండి మోహన్ రావు దేవాది ఉమామహేశ్వరరావు కుప్పిలి మురళి మల్లేశ్వరరావు నాగభూషణరావు కుప్పిలి రాంబాబు కూన రాజు దావత్ సుభద్రమ్మ వరాలమ్మ ముత్యాలమ్మ పాల్గొన్నారు.

# రోడ్డు.. అద్దెకు ఇవ్వబడును..!

## - పేటలో దుస్థితి..



**నరసన్నపేట, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ప్రధాన రహదారి మారుతి నగర్ జంక్షన్ వద్ద ప్రధాన రహదారి పక్కన రోడ్డు కాలువ పైన వ్యాపారాలు నిర్వహించేందుకు కొంత మొత్తాన్ని తీసుకొని గ్రామపంచాయతీ తాత్కాలిక అనుమతులు మంజూరు చేసినట్లు స్థానికుల గుసగుసలాడుతున్నారు. ఇటీవల గ్రామ పంచాయతీ రోడ్లపై వ్యాపారాలు నిర్వహించరాదని రోడ్లకి ఇరువైపులా కాలువల వరకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సుమారు నాలుగు లక్షల ఖర్చు పెట్టి కాంప్లెక్స్ నుండి పల్లిపేట జంక్షన్ వరకు జెసిబి సహకారంతో పనులు నిర్వహించారు. కానీ మళ్లీ యథాస్థితికి ఆక్రమణలు చేరుకున్నాయని స్థానికులు అంటున్నారు. ఇందుకు గ్రామపంచాయతీ అధికారులు సహకరిస్తున్నారని వినికిడి, స్థానిక కోవెలవీధి వద్ద కాలవపై జరుగుతున్న ఆక్రమణ విషయం స్థానిక వార్డు మెంబర్, ఉప సర్పంచ్ కృష్ణ బాబు వద్ద ప్రస్తావించగా తన దృష్టికి ఎటువంటి విషయము రాలేదని, అంతా అధికారుల కనుసన్నలలోనే జరుగుతుందని, అధికారుల ఉపేక్ష వలన ఇలా జరుగుతుందన్నారు. ఆక్రమణలకు సహకరించేది లేదని, నరసన్నపేట పట్టణంలో జరుగుతున్న ఆక్రమణలు అక్రమ కట్టడాలను పరిశీలించి, చర్యలు చేపడతామని అన్నారు..

# అదాని లాభాల కోసం స్మార్ట్ విద్యుత్ మీటర్లు



**కోటబొమ్మాళి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నాలో భాగంగా స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ కోటబొమ్మాళిలో సబ్ స్టేషన్ వద్ద సిఐటియు , వ్యవసాయ కార్మిక సంఘం తో పాటు మిగతా ప్రజాసంఘాలు ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా స్మార్ట్ మీటర్లు అదాని లాభాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద మధ్యతరగతి కుటుంబాలపై భారాల మోపే విధంగా చేస్తున్నాయని సిఐటి నాయకులు హనుమంతు ఈశ్వరరావు అన్నారు ఇప్పటికే ప్రజలు విద్యుత్తు భారాలు భరించలేకపోతున్నారు సర్ చార్జీలు మిగతా అనేక రకాల పేర్లతో ప్రియతమైన దోపిడీ చేస్తున్నారని అన్నారు వాట్ మీటర్లు వేయించడం వల్ల రాత్రి ట్కెం బోర్డు పెట్టి రేట్లు ఉదయానికంటే ఎక్కువగా పెంచుతున్నారని అన్నారు ఈ మీటర్లు మొత్తం ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారని తెలిపారు ప్రజలు అందరూ కూడా ఈ విధానాల్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు కోటబొమ్మాళి మండల నాయకుడు రెండు నెలల తో పాటు మిగతా వాళ్ళు పాల్గొన్నారు.

# డోకి మోహన్ రావు అస్తమయం

**కోటబొమ్మాళి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** ప్రముఖ పారిశ్రామికవేత్త, రైస్ మిల్లర్స్ జిల్లా శాశ్వత గౌరవ ఉపాధ్యక్షులు స్థానిక కొత్తపేటకు చెందిన డోకి మోహనరావు (85) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. మోహన్ రావు రాజకీయవేత్తగా, మండల ఉపాధ్యక్షునిగా, హరిచంద్రపురం సర్పంచ్ గానే కాకుండా, హరిచంద్రపురంలో గల శ్రీ రాజరాజేశ్వరి సహిత వెంకటేశ్వర దేవాలయ ట్రస్టీగా, ఆ గ్రామ పెద్ద చెరువు మెట్లు నిర్మాణ దాతగా, ఉన్నత పాఠశాల రూపకల్పిగా, శ్రీ కోదండ రామాలయం స్లదాతగా, కొత్తపేట గ్రామాల్లో శివ కేశవ దేవస్థానం ధర్మకర్తగా, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి కార్యక్రమాలకు మూలమయ్యారు. హరిచంద్ర పురం గ్రామానికి చెందిన మోహనరావు వ్యాపార విద్య కొన్నేళ్ల క్రితం కోటబొమ్మాళి మండలం కొత్తపేట గ్రామానికి వచ్చి స్థిరపడ్డారు. ఇక్కడ ఒక రైస్ మిల్ తో ప్రారంభమైన ఆయన వ్యాపార శ్కెలి ఇంతింత్కె ఓటుడంత్కె అన్న సందన ఎదగ సాగింది. ఆయన జీవితం రాజకీయ రంగంలో కూడా ఒక వెలుగు వెలిగింది. ఇన్ని రంగాల్లో ఎదిగిన మోహన్ రావు వివాద రహితుడిగా, శత్రువుగా పేరు గాయించారు. ఈయనకు ఒక కుమారుడు రమణమూర్తి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మోహన్ రావు ఇటీవలే కొంతకాలంగా అనారోగ్యానికి గురై రంగంలో కూడా ఒక వెలుగు వెలిగింది. ఇన్ని రంగాల్లో ఎదిగిన మోహన్ రావు వివాద రహితుడిగా, శత్రువుగా పేరు గాయించారు. ఈయనకు ఒక కుమారుడు రమణమూర్తి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మోహన్ రావు ఇటీవలే కొంతకాలంగా అనారోగ్యానికి గురై విశాఖపట్నంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం తీసుకున్నారు. అయినప్పటికీ ఫలితం లేకపోయింది. మంగళవారం తెల్లవారుజామున కొత్తపేటలో తన స్వగృహంలో ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణ వార్త విన్న ఇక్కడ కొత్తపేట గ్రామస్తులను అక్కడ హరిచంద్రపురం గ్రామంలోనూ ఒక్కసారిగా విషాదఛాయలు అలముకున్నాయి. హరిచంద్రపురంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మోహన్ రావు మృతికి నివాళు లర్పిస్తూ పాఠశాలకు ఒక పూట సెలవు దినంగా ప్రకటించారు. మోహన్ రావు మృతి పట్ల స్థానిక దేశం నేతలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, స్థానిక దేశం మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరి వరప్రసాద్, తదితరులు అంత్యక్రియలకు పాల్గొని నివాళులర్పించారు.



# పారిశుధ్యానికి పైసలు లేవు !

- జీతాలు లేక సగం మంది గ్రీన్ గార్డులు విధులకు దుమ్మా!
- నిధులు లేక గ్రామ పంచాయతీలు నీరసం.!
- సిబ్బందికి అగిన జీతాలు.!
- గ్రామాల్లో పడకేసిన పారిసుధ్యం.
- భారంగా మంచినీటి సరఫరా !
- వీధి దీపాల నిర్వహణ అభివృద్ధి పనులకు రాం ! రాం!



**మెరకముడిదాం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** గ్రామాల అభివృద్ధిలో 15వ ఆర్థిక సంఘం నిధులే కీలకంగా మారాయి. అలాంటి ఆర్థిక సంఘం నిధులు గత పది నెలలగా గ్రామ పంచాయతీలుకు విడుదల కాక పోవడంతో పారిశుద్ధ్యము పడకేసింది. గ్రీన్ అంబాసిడర్లు జీతాలు, వీధిలైట్లు నిర్వహణ, కాలువలు, వీధి రోడ్లు తదితర పంచాయతీ అభివృద్ధి పనులుకు ఆటంకం కలుగుతోంది. అభివృద్ధి పనులు నిర్వహణకు నిధులు లేక గ్రామ పంచాయతీలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పంచాయతీల్లో పారిశుధ్యం కు పైసలు లేవు. వీటి గురించి పట్టించుకొనే అధికారి కరువయ్యాడు." పారిశుధ్యానికి పైసలు లేకపోయినా, అధికారులకు అవసరం లేదు. " అదేదో సినిమాలో " కోట శ్రీనివాసరావు బతికున్న కోడిని ఉట్టికి వేలాడ దీసుకొని ఒత్తన్నం తిన మన్నట్టు" ఉంది అధికారులు తీరు. పైసలు ఇవ్వరు కానీ ,పారిశుధ్యం, అభివృద్ధి పనులు చేసేయాలంటూ, సచివాలయ ఉద్యోగుల మెడపై కత్తి పెడతారు. దీంతో అధికారుల టార్చరుకు విసిగి వేసారిన కొన్ని సచివాలయాల సిబ్బంది ఫోటోలకే పరిమితం అవుతున్నట్లు తెలియ వచ్చింది. మండలంలో 29 గ్రామ పంచాయతీలలో ప్రతీ పంచాయితీ కి సుమారు 3 లక్షలు నుండి 15 లక్షలు వరకు ఆర్థిక సంఘం నిధులు విడుదల రావాల్సి ఉంది. గతంలో జనరల్ ఫండ్స్ టాక్ను రూపంలో నిధులు వచ్చేవి ఇప్పుడు ఆ నిధులు పంచాయతీలకు పూర్తిగా ఆపేశారు. దీంతో ఆర్థిక సంఘ నిధులతోనే గ్రీన్ అంబాసిడర్లు జీతాలు, పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు నిర్వహణ, వీధి రోడ్లు, కాలువలు నిర్మాణం చేపట్టాలి. 10 నెలలుగా నిధులు విడుదల కాకపోవడంతో పంచాయితీల పాలన స్తంభించి పోయింది. మార్చి నెలలో విడుదల కావాల్సిన నిధులకు బ్రేక్ పడింది.



రెండో విడత ఆర్థిక సంఘం నిధులు కు కూడా టైమ్ వచ్చేసినా ఇంతవరకూ మొదట విడత నిధులకే మోక్షం లేదు. మొదట విడత నిధులకే నేడో, రేపో అంటూ కాలయాపన జరుగుతుంటే, రెండో విడత ఇంకెప్పుడో! గత ప్రభుత్వం లాగానే "యథా రాజా! తదా ప్రజా! అన్నట్లు" పాలకులు వ్యవహారం ఉందని చెప్పడం లో అతిశయోక్తి లేనే లేదు. ఫలితంగా పారిశు ధ్యంతో పాటు ఆరు నెలలుగా గ్రీన్ అంబాసిడర్లు కు జీతాలు లేవు. దీంతో మండలం లో 29 గ్రామ పంచాయతీ లలో ఉన్న 72 మంది పారిశుధ్య కార్మికులు రోడ్డున పడ్డారు. "మేజర్ న్యూస్ కు" అందిన సమాచారం మేరకు జీతాలు సకాలంలో చెల్లించకపోవడంతో సగం మంది గ్రీన్ అంబాసిడరులు ఇంటిదగ్గర సేద తీర్చుకుంటున్నట్లు సమాచారం. మిగిలినవారు డ్యూటీలో ఉన్న వారికి జీతాలు లేక అన్నమో! రామచంద్ర అంటూ ఆకలి కేకులు వినిపిస్తున్నారు. పంచాయతీ ల అభివృద్ధి పనులు అటుంచితే గ్రీన్ అంబాసిడర్లు గా కష్టపడి పని చేస్తున్న "శ్రమ జీవులకు చెమటే అధికారుల అలసత్వంతో చెమటే " మిగిలింది. అధికారుల్లో ఇప్పటికైనా మార్పు వచ్చి , పైసలు ఇవ్వకుండా పారిశుధ్యం పనులు చేయమంటే అది" రాజు గారి కుండలో పాలకు బదులు నీళ్ళే పోసిన సామెతలా ! మారి అసలుకే మోసం వచ్చే పరిస్థితే తప్ప ఆచరణలో పని జరగదని అధికారులు ఇప్పటికైనా గ్రహించాలి. తెలిసి కూడా అధికారులు గ్రీన్ అంబాసిడర్లుతో పనిచేయిద్దామనుకుంటే వృదా ప్రయాసే తప్ప ఫలితాలు కనిపించవు. ఇప్పటికైనా విజ్ఞత గల అధికారులు ఆర్థిక సంఘం నిధులు సకాలంలో విడుదలయ్యేందుకు సత్వర మార్గాలను అన్వేషించాలని పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని సర్పంచులు ముక్తకంఠంతో కోరుచున్నారు.

## పిఏసిఎస్‌లలో అక్రమార్కులకు అండగా ఉన్నది ఎవరు ?

- కోట్ల రూపాయలు రైతుల సొమ్ము స్వాహా చేస్తున్న పట్టించుకోని అధికారులు
- నర్సీపట్నంలో సహకార శాఖకు సంబంధించిన అద్దెలలో భారీ దోపిడి.
- అసిస్టెంట్ శ్రీనివాస రావుపై రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ కు ఫిర్యాదు
- క్రమశిక్షణ చర్యలు చేపట్టాలి .ప్రజాసంకల్ప వేదిక (ఆర్టిఐ) అధ్యక్షుడు డిమాండ్





**నర్సీపట్నం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం డిసిసిబి పరిధిలో గల పిఏసిఎస్ లలో సీఈవోలు కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసి రైతులకు డిసిసిబికు భారీ నష్టం చేకూర్చిన వారికి అధికారులు వత్తాసు పలుకుతూ చర్యలు తీసుకోవడంలో ఎందుకు మౌనం వహిస్తున్నారు అర్థం కావడం లేదని ప్రజాసంకల్ప వేదిక ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు జక్కు నరసింహమూర్తి అన్నారు. అనకాపల్లి జిల్లా సహకార శాఖ ఎలమంచిలి డిఆర్ కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్టర్ గా పనిచేస్తున్న శ్రీనివాసరావు నిబంధనలు అతిక్రమించి పలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని తక్షణమే క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని ప్రజా సంకల్ప వేదిక ఆర్టిఐ రాష్ట్ర అధ్యక్షులు జక్కుని నర్సింహమూర్తి తెలిపారు. ప్రభుత్వాన్ని మోసం చేస్తూ అక్రమ సంపాదనలకు అలవాటుపడ్డ అవినీతిపరులపై తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విలేకరులతో మాట్లాడుతూ ఎలమంచిలి డిఆర్ కార్యాలయం అవినీతి అక్రమాలకు అండగా మారిందని పారదర్శకత జవాబుదారితనం లేదని అసిస్టెంట్ రిజిస్టర్ పనిచేస్తున్న శ్రీనివాసరావు దేవరపల్లి పిఏసిఎస్ లో నిబంధనలు అతిక్రమించి ఒక ఉద్యోగకి ఎస్సార్ ఇచ్చారని ఇన్చార్జ్ డిహారిక ఐదు రోజులు పనిచేసి డి ఆర్ హోదాలో ఎస్సార్ ఇవ్వడం చాలా దారుణమని అన్నారు దీనిపై అందిన ఫిర్యాదు పై విచారణ జరిపి నిబంధనలు అతిక్రమించారని క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ విచారణ అధికారులు నివేదిక ఇచ్చారని పూర్తి ఆధారాలు గుంటూరు రాష్ట్ర సహకార కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై రాష్ట్ర కమిషనర్ స్పందించి పూర్తి వివరాలు అందించాలని కోరుతూ జిల్లా సహకార శాఖ అధికారికి ఆదేశాలు జారీ చేయడంతో ఎలమంచిలి డిఆర్ కార్యాలయం డి సి ఓ నివేదిక కోరడం జరిగిందన్నారు. మాకవర పాలెం పి ఎస్ ఎస్ లో నిబంధనలు అతిక్రమించి రైతుల సొమ్ము జీతాలు పేరుతో డ్రా చేశారని ఆడిటర్ గా శ్రీనివాసరావు అక్రమాలకు పాల్పడ్డారని దీనిపై విచారణ సాగుతుందన్నారు. నర్సీపట్నం సహకార సొసైటీలో ఉద్యోగుల సంఘం ఆధీనంలో 18 వాణిజ్య షాపులు ఉన్నాయని వాటిపై వచ్చే ఆదాయం (అద్దె)లో పలు అక్రమాలు ఉన్నాయని ఇప్పటికీ ఎంత సొమ్ము ఉందో ఎవరి దగ్గర ఉందో వివరాలు లేవన్నారు. దీనిపై కూడా విచారణ కొనసాగుతుందన్నారు. దీనికి అధ్యక్షుడు శ్రీనివాసరావు కావడం విశేషమని పేర్కొన్నారు నర్సీపట్నం పిఏసిఎస్ ఇన్చార్జిగా ఉంటూ టి ఏ డి ఏ పేరుతో రైతుల సొమ్ము తప్పుడు బిల్లులు పెట్టి లక్షలు రూపాయలు డ్రా చేశారని దీనిపై కూడా విచారణ కొనసాగుతుందన్నారు. వీటి అన్నింటిపై రాష్ట్ర సహకార కమిషనర్కు అందిన ఫిర్యాదు పై తక్షణమే స్పందించి శ్రీనివాస్ రావుపై క్రమశిక్షణ చర్యలు చేపట్టి సహకార శాఖలో పారదర్శకత జవాబుదారు తనంతో రైతులు సొమ్ము కాపాడాలని జక్కు నరసింహమూర్తి కోరారు.

## ప్రభుత్వం నిర్లక్ష్యంపై కళ్ళకు గంతలు కట్టుకొని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



**నర్సీపట్నం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం జి. కోడూరులోని రాళ్ల క్వారీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత రైతులు 14 రోజులుగా నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపడుతున్నారు. అధికారులు, రాజకీయ పార్టీ నాయకులు, మంగళవారం రైతులు కళ్ళకు గంతలు కట్టుకొని ఆర్డీవో కార్యాలయం నుండి ఎన్టీఆర్ స్టేడియం వద్ద గాంధీ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి నినాదాలతో నిరసన తెలిపారు. అనంతరం అక్కడ ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు మాట్లాడుతూ, “వైసీపీ, టీడీపీ, జనసేన, బీజేపీలకు దళితులు, బీసీలు, పేదల ఓట్లు కావాలి కానీ వారి సమస్యలు పరిష్కరించే బాధ్యత లేదా? ఈ క్వారీ రద్దు విషయంలో మీ నిర్ణయం స్పష్టంగా చెప్పాలి. రద్దు చేయాలంటే రంగంలోకి వచ్చి మద్దతు పలకండి, లేకపోతే మీరు మైనింగ్ దళారులకు సహకరిస్తున్నారని భావిస్తాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ, టీడీపీలకు గట్టి గుణపాఠం చెబుతాం. వెంటనే క్వారీ రద్దు చేయాలి, లేకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధం. రాజకీయ పార్టీలు మాతో కలిసి నిలబడాలి, లేకపోతే మీరు మైనింగ్ మాఫియాకు అమ్ముడుపోయారని భావిస్తాం,” అని హెచ్చరించారు. క్వారీ బాధిత రైతు అప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు మట్ల చంటి, సీపీఎం నాయకుడు ఈరెల్లి చిరంజీవి, బాధిత రైతులైన అప్పారావు, లోవరాజు, కళ్యాణం, పెంటయ్య, మారిసు, నాగభూషణం, పెద్ద సంఖ్యలో మహిళలు, పిల్లలు, వృద్ధులు పాల్గొన్నారు. అధికారులు ఈ సమస్యను త్వరగా పరిష్కరించకపోతే తీవ్ర నిరసనలు చేపడతామని రైతులు హెచ్చరించారు.

## విద్యుత్ లైన్‌తో ప్రజలు ప్రాణాలకు రక్షణ కరువు

### ప్రజల సహకారంతో స్ఫూర్తిగా నిలిచిన ఎస్ఐ తారకేశ్వర రావు



**గొలుగొండ, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** లింగంపేట గ్రామంలో చేతికంటే విద్యుత్ లైన్ రావణాలకు ప్రమాదంగా మారిన పరిస్థితుల్లో గ్రామ ప్రజలు ఎస్సై తారకేశ్వరరావు సహకారంతో విద్యుత్ పోలును వేసుకోవడం జరిగింది . ప్రజల కష్టాలు చూసిన కృష్ణాదేవిపేట ఎస్ఐ తారకేశ్వరరావు వారికి అండగా నిలిచారు. మండలంలో లింగంపేట గ్రామపంచాయతీ లింగంపేట గ్రామంలో చేతులకు అందే విధంగా విద్యుత్తు తీగలు నుండి రక్షణ కల్పించాలంటూ గత సంవత్సరం అక్టోబర్ నుండి ఫిర్యాదులు చేసి పది నెలలు కావస్తున్న పంచాయితీ నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో ప్రజలే దాతలుగా మారి ప్రాణాపాయం నుండి తమ ప్రాణాలను రక్షించుకునేందుకు చేయి చేయి కలిపారు. ఈ ప్రమాదాన్ని తొలగించేందుకు విద్యుత్ శాఖకు 18 వేల రూపాయలు చెల్లించాలంటూ ఇష్టమేట్ కూడా పంచాయతీకి అందించింది. అప్పటినుంచి ఇప్పటివరకు ఎటువంటి చర్యలు లేకపోగా ప్రమాదం మాత్రం పొంచి ఉందని గ్రామస్తులు గమనించి ఈ ప్రమాదం నుండి మనమే కాపాడుకుందాం అంటూ దాతలుగా మారారు. ప్రమాదంగా ఉన్న విద్యుత్ వైర్లు తొలగించేందుకు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మరొకసారి ఇష్టమేట్ వేయాలని ప్రజలు కోరగా 16000 రూపాయలతో ప్రణాళిక రూపొందించారు. ఈ నిధులను నిజాయితీ నుండి సమకూర్చాల్సి ఉన్న కార్యదర్శి చెల్లించేందుకు ముందుకు వచ్చిన లింగంపేట సర్పంచ్ అందుకు అంగీకరించకపోగా ఈ నిధులు చెల్లిస్తే అరెస్టయిపోతాను, నా చెక్ పవర్ పోతుంది అంటూ స్థానిక ప్రజలకు సమాధానమిచ్చారు. దీంతో ఆవాక్కైనా పంచాయతీలో ప్రజలు ప్రాణాపాయంపై సర్పంచ్ ఈ విధంగా స్పందించడంతో చేసేది ఏమీ లేక ప్రజలే దాతలుగా అవతరించి నిధులు సమకూర్చి 16, 000 రూపాయలు విద్యుత్ శాఖకు చలానా రూపంలో చెల్లించారు. ప్రజల కష్టాలు చూసిన కృష్ణా దేవి పేట ఎస్ఐ తారకేశ్వరరావు తనవంతు సాయం కూడా అందించి ప్రజలను అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసిన పట్టణ పోలీసులు



**నర్సీపట్నం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలియజేసిన సమాచారం మేరకు తెన్నేటి సూర్యచంద్రరావు ఎలియాస్ జాన్సన్ ను అరెస్టు చేశామని తెలిపారు. గత నెల తేదీ 20.07.2025న, రుత్తల పద్మ సాయి లావణ్య అనే మహిళ తన భర్త రుత్తల శ్రీను పై జరిగిన దాడిపై నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె భర్త సీబీఎం కాంపౌండ్ సమీపంలో టైరు పంక్చర్ షాపు నడుపుతున్నారు అని. ఇరువై రోజుల క్రితం, నిందితుడు తెన్నేటి సూర్య చంద్రరావ ఇలియాస్ జాన్ (నివాసం గుర్రాల రోడ్, నర్సీపట్నం) తన జీప్‌ను మరమ్మతుకు తీసుకొచ్చి డబ్బులు ఇవ్వకుండా వెళ్లిపోయాడు అని తెలిపారు. 19.07.2025 ఉదయం బకాయిలు అడిగిన సమయంలో నిందితుడు మరియు అతని కుమారుడు కలిసి దాడి చేసి శ్రీను కంటికి బలమైన గాయాలు కలిగించి బెదిరించారని. కేసు పెట్టగా ఈ ఘటనపై సంబంధిత నేర సెక్షన్ల కింద కేసు నమోదు చేశామని సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు. విచారణలో భాగంగా నిందితుడు తెన్నేటి సూర్య చంద్రరావును ఏలియాస్ జాన్సన్ ను మంగళవారం అరెస్ట్ చేసి, జుడిషియల్ రిమాండ్ నిమిత్తం గౌరవనీయ ఏజెఎఫ్‌సిఎం కోర్టులో హాజరుపరిచగా కోర్ట్ వారు 14 రోజులు జ్యూడిషియల్ రిమాండ్ ఇవ్వగా నర్సీపట్నం సబ్ జైల్ కు తరలించడం జరిగింది అని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై 600 మందితో అవగాహన సదస్సు

- క్షణికావేశంలో విద్యార్థిని విద్యార్థులు తప్పు చేయవద్దు
- డీఎస్పీ శ్రీనివాసరావు



**నర్సీపట్నం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణ నష్టాలు పోలీస్ చట్టాలును తెలియజేస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ సహకారంతో ఏర్పాటుచేసిన సదస్సులో డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలు బానిసలు కావద్దని. గంజాయి వంటి కేసులలో ఇరుక్కోవద్దని కొంతమంది స్వార్థంతో గంజాయి వ్యాపారం నిర్వహిస్తూ విద్యార్థులను బలి పశువులుగా వాడుకుంటున్నారని విద్యార్థిని విద్యార్థులు గమనించి గంజాయి మత్తు పదార్థాల జోలికి పోవద్దని తెలిపారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక చర్యలు, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు, ఈవ్–టీజింగ్ మరియు మహిళలపై నేరాల గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా కేసుల్లో ఇరుక్కుంటే జీవితం నాశనం అవుతుందని తల్లిదండ్రులకు కుటుంబంలో సమాజంలో తలదించుకునే పరిస్థితి వస్తుందని కఠినమైన శిక్షల ద్వారా జైలు శిక్ష పడతాయని అందువలన జీవితాలు సర్వనాశనం అవుతాయని గుర్తుపెట్టుకోవాలని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చి బాగా చదువుకొని ఉద్యోగాలు సాధించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు ఎస్ఎఫ్ఐ నాయకులు కార్యకర్తల మద్దతుతో వివిధ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల నుండి దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవీహెచ్ఎస్ రిసార్ట్స్‌లో కొండకర్ల ఆవ వద్ద యువకుడి విషాదాంతం!



**అచ్చుతాపురం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలంలోని కొండకర్ల గ్రామం పరిధిలో ఉన్న జీవీహెచ్ఎస్ రిసార్ట్స్‌లో మళ్లీ ఓ యువకుడి మరణం చోటుచేసుకుంది. ఇదివరకే ఇలాంటి రెండు మూడు విషాద సంఘటనలు అదే ప్రదేశంలో జరగగా, తాజాగా మరో ప్రాణ నష్టం తీవ్ర కలకలం రేపుతోంది. కాసింకోట గ్రామానికి చెందిన సవరాల భాస్కర్ (18) తన తోటి విద్యార్థులతో కలిసి కొండకర్ల . ఈ సమయంలో జీవీహెచ్ఎస్ రిసార్ట్స్‌లో నీటిలో మునిగిపోవడంతో ప్రాణాలు కోల్పోయాడు. ఈ సంఘటన జీవీహెచ్ఎస్ రిసార్ట్స్ ప్రాంగణంలోనే జరిగింది. ఈ ప్రాంతంలో భద్రతా చర్యలు లేకపోవడమే ఈ దుర్ఘటనలకి కారణమంటూ, స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ రిసార్ట్స్ పరిసరాల్లో ఇప్పటికే గతంలో కూడా అనేక ప్రమాదాలు చోటుచేసుకోవడం గమనార్హం. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు అనకాపల్లి జిల్లాలో జర్నలిస్టుల డిమాండ్స్ డే

### జిల్లావ్యాప్తంగా రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు అందించిన ఏపీయూడబ్ల్యూజే సభ్యులు



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లాలోని అన్ని ప్రెస్ క్లబ్ ల పరిధిలోని మండల కేంద్రాలలో జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా అనకాపల్లి ఆర్డీవో కార్యాలయంలో జర్నలిస్టుల సుదీర్ఘకాలంగా పరిష్కారం కావలసిన సమస్యలపై ఆర్డీవో కార్యాలయం ఏవో శ్రీనివాసరావుకు ఏపీడబ్ల్యూజే జిల్లా నాయకులు అనకాపల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఆయనకు వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల హామీగా కూటమి ప్రభుత్వం జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ ల విషయంలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ప్రభుత్వ అధికారులకు వచ్చి ఏడాది దాటినా ఇంతవరకు ఆ జీవ విడుదల కాలేదు. ఇప్పటికే మూడుసార్లు రెన్యువల్ చేశారు. ఆగస్టుతో ఇది ముగుస్తుంది ఇప్పటికైనా రెన్యువల్ పదాన్ని మర్చిపోయి నూతన కార్డులను జారీ చేస్తారని కోరుతున్నామన్నారు. మా న్యాయమైన కోర్కెలు 1 రాష్ట్ర జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలలో జర్నలిస్టుల యూనియన్స్ కు ప్రాతినిధ్యం కల్పించాలి. 2 వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ మరింత ప్రయోజనాకరంగా తీర్చిదిద్దాలి. 3 వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలి. 4 జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ఎన్నికల హామీ వెంటనే నిలబెట్టుకోవాలి. 5 విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత్రికేయ పెన్షన్ పథకాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రారంభించాలి ఇవే మా న్యాయమైన కోరికలని అధికారికి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు, జిల్లా అధ్యక్షులు పెంటకోట జోగి నాయుడు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి ఆళ్ల వెంకట అప్పారావు, అనకాపల్లి ప్రెస్ క్లబ్ కార్యదర్శి భీమరశెట్టి గణేష్ , ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చాగంటి సర్వారావు (అవ్వ),జర్నలిస్టులు భాను, జిల్లా వైస్ ప్రెసిడెంట్ వై.వి రమణాజీ, శిలపరశెట్టి ప్రసాద్, బొద్ధపు కిరణ్ కుమార్, మణికుమార్, శివాజీ, సిహెచ్ శ్రీనివాసరావు, జి మహేష్, రవి నారాయణమూర్తి, సీతారాం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండెంపూడిలో మరిడిమాంబ ఆలయం ప్రారంభం



**బుచ్చయ్యపేట, ఆగస్ట్ 5, మేజర్‌న్యూస్:** మండలంలోని కొండెంపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన మరిడిమాంబ ఆలయాన్ని మంగళవారం వైభవంగా ప్రారంభించారు. గణపతి పూజ పుణ్యాహవాచనం విశ్వక్సేన ఆరాధన హోమం తదితర కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. ప్రారంభోత్సవ కార్య క్రమంలో ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ ,రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, విశాఖ డైరీ డైరెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు. సర్పంచ్ ఆది సత్తిబాబు,గ్రామ పెద్దలు ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పలు ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## పాత్రికేయులు సమస్యలు పరిష్కరించాలి



**బుచ్చయ్యపేట, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో జర్నలిస్టులకు తక్షణమే అక్రిడేషన్లు మంజూరు చేయాలని ఐజేయూ మెంబర్ శరగడం రామకోటి కోరారు. జర్నలిస్టు డే సందర్భంగా మంగళవారం బుచ్చయ్య పేటలో డిటి వై. శ్రీరామమూర్తికి వినతిపత్రం సమర్పించారు. పాత్రికేయులకు ఇళ్ల స్థలాల మంజూరు చేసి ఇల్లు నిర్మించాలని కోరారు. పాత్రికేయుల కుటుంబాలకు హెల్త్ ఇన్సూరెన్స్ అమలు చేయాలన్నారు. ఏపీయూడబ్ల్యూజే బుచ్చయ్యపేట విలేకరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల తీర్చాలని అంటూ తాసిల్దార్ వినతి పత్రం




**పరవాడ, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిరికి లోకేష్ ఆధ్వర్యంలో దీర్ఘకాలంగా నెలకొని ఉన్న పత్రిక విలేకరుల న్యాయమైన డిమాండ్లు తీర్చాలని అంటూ రాష్ట్ర యూనియన్ నాయకత్వం పిలుపుమేరకు ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి స్థానిక తాసిల్దార్ నాగరాజుకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా తమకు ప్రధానమైన అక్రిడేషన్ల మంజూరు, తమ సంక్షేమం కు ప్రభుత్వ ఇచ్చిన మాట కట్టు పడాలని అంటూ రాష్ట్ర యూనియన్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా డిమాండ్లతో కూడిన వినతి పత్రాల్లో భాగంగా స్థానిక తాసిల్దార్ కూడా అందించమని అన్నారు. ఈ కార్యక్రమంలో పత్రికా విలేకరులు బాబు, ఎండి రాజు, కన్నబాబు ,మోహన్ ,శేఖర్ ,రాధాకృష్ణ, సురేష్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనవ్యర్థాలు నిర్వహణతో సంపద

### -జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్




**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** ఘన వ్యర్థాల నిర్వహణతో పర్యావరణం బాగుపడటంతో పాటు, పునర్వినియోగం ద్వారా సంపద సృష్టించవచ్చని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. మంగళవారం మార్టూరు గ్రామంలో ఏర్పాటుచేసిన ఘనవ్యర్థాలు నిర్వహణపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటిలోని చెత్తను తడి పొడి చెత్తగా విడదీసి అందించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఘన వ్యర్థాలను పునర్వినియోగానికి వినియోగించే విధంగా వేరుచేసి అందజేయాలన్నారు. తద్వారా పరిసరాలు శుభ్రంగా ఉండడంతో పాటు, ఘనవ్యర్థాలు మూలంగా గ్రామపంచాయతీలకు సంపద కూడా చేకూరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి వో నాగలక్ష్మి, డి ఎల్ పి ఓ మూర్తి,ఎంపీడీవోలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కోటిని వీధిలో వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 5 ,మెజర్‌న్యూస్:** జీవీఎంసీ 84 వ వార్డు ఇంచార్జ్ కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో కోట్ని వీధి రామాలయం వద్ద నుండి రాష్ట్ర వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమం అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయ కర్త మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కోట్నివీది ప్రజలు భరత్ కుమార్ కు హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఏర్పడి ఏడాది గడుస్తున్న, పెద్ద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించలేదని ఆయన తెలియజేశారు. గత ప్రభుత్వంలో ప్రకటించిన నవరత్నాలుతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందించామని అని తెలియజేశారు. ఎప్పటికీ మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయలేదని, సంవత్సరానికి మూడు సిలిండర్ ఇస్తానన్న ప్రభుత్వం హామీ ఎప్పటికీ పూర్తిగా అమలు కాలేదని ఆయన తెలియజేశారు. ఒక సంవత్సరంలోనే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని ఊహించలేదని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు , నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు జాజుల రమేష్ , వైయస్సార్సీపి పట్టణ యువజన విభాగ అధ్యక్షులు వేగి త్రినాధ్, కోరుకొండ రమేష్, మాధురి నాయుడు, అప్పికొండ రవి, కొణతాల మురళీకృష్ణ, ఎం శోభ, వెంకటలక్ష్మి, కేతిరెడ్డి ప్రసాద్, మునుస్వామి,కొణతాల సత్య నారాయణ, సూరిశెట్టి వికాస్, మమ్మును పైడిరాజు, సేనాపతి సాయి, పార్టీ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు